1-3Pg1exHMNWJQE.qxd:1-3Pg1exHMNWJQE.qxd 1/1/02 7:20 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

1-3-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 28 పేజీలు: 16 వెల: 6.50

భారత్, ఇయు మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

మూడు రాష్ట్రాల్లో కురుస్తున్న మంచువర్షం 5లో

# స్వర్ణాంధ్ర దిశగా వికసిత పద్దు

## తొలిసారి రూ.3లక్షల కోట్లు దాటిన రాష్ట్ర బడ్జెట్

## మొత్తం పద్దు: రూ.3,22,359 కోట్లు

## రెవెన్యూ వ్యయం: రూ.2,51,162 కోట్లు

## మూలధనవ్యయం: రూ.40,635 కోట్లు

## రెవెన్యూ లోటు: రూ.33,185 కోట్లు

## ద్రవ్యలోటు: రూ.79,926 కోట్లు



శుక్రవారం అసెంబ్లీలో బడ్జెట్ సమర్పిస్తున్న రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్. పక్కన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఫిబ్రవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం ఆరోగ్యవంతమైన, సుసంపన్నమైన,సంతోషకరమైన సమాజ నిర్మాణ దిశగా ఒక నూతన శకానికి నాంది పలికే దిశలో రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించామని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు.మా విజన్ " స్వర్ణాంధ్ర-27గా రాష్ట్రాభివృద్ధి సాగుతుందన్నారు.ఇది కష్టతరమైనప్పటికి,సాధ్యమేనని గత ఏడాది నుంచి సీఎం చంద్రబాబు నేతృత్వంలో సాగుతున్న కార్యచరణే నిదర్శనమన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,22,359 కోట్లతో వ్యయ ప్రతిపాదనలో రూపొందించామన్నారు.ఇంఏపీ అసెంబ్లీలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. నిర్ణయించిన ముహూర్తం ప్రకారం ఉదయం 10.08 గంటలకు బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభిస్తూ 2025 26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,22,359 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. తద్వారా తొలిసారి రాష్ట్ర బడ్జెట్ రూ. 3లక్షలు కోట్లు దాటింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలకు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపాల్సి రావడంతో బడ్జెట్ రూ. 3లక్షల కోట్లు దాటింది. ఎన్నికల హామీల అమలుకు తాము కట్టుబడి ఉన్నామని ఏపీ ప్రభుత్వం తాజా బడ్జెట్ ద్వారా స్పష్టంగా చెప్పింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపడంతో 2025-26 ఏపీ బడ్జెట్ తొలిసారిగా రూ.3 లక్షల మార్కును దాటింది. నేడు సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



బడ్జెట్ పత్రాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

కీలక ప్రకటన చేశారు. తొలిసారిగా తెలుగు భాషాభివృద్ధికి కూడా నిధులు కేటాయించారు. ఏకంగా రూ.10 కోట్ల నిధులు కేటాయించామని వెల్లడించారు. సంక్షేమానికి, వివిధ అభివృద్ధి పథకాలకు ఈసారి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసింది. గతేడాది రూ. 2.94. లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టగా ఈసారి బడ్జెట్ రూ.3 లక్షల 22 వేల 359 కోట్లకు చేరింది. వ్యవసాయ రంగానికి భారీగా కేటాయింపులు పెరిగాయి. అన్నదాతల కోసం కూటమి ప్రభుత్వం ఈసారి రూ.48,340 కోట్లను కేటాయించింది. గతేడాది బడ్జెట్ రూ. 43,402.33 కాగా ఈసారి కేటాయింపులు భారీ స్థాయిల పెరిగాయి. మూలధనం అంచనా వ్యయం రూ.40,635 కోట్లు గతంలో ఇది రూ.32,712 కోట్లుగా ఉంది. ఈసారి ద్రవ్యలోటు రూ.79,926 కోట్లు ఉండొచ్చని అంచాన వేసింది 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల అసెంబ్లీ లో ప్రవేశపెట్టారు. నిర్ణ యించిన ముహూర్తం ప్రకారం 10.08 గంటలకు మంత్రి బడ్జెట్ ప్రసం గంమొదలు పెట్టారు. ప్రభుత్వం ఏర్పడ్డాక కూటమి ప్రభుత్వం తొలిసారి పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 322359 కోట్లతో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టారు. రాష్ట్ర బడ్జెట్ తొలిసారి 3 లక్షలు కోట్లు దాటింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలకు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపాల్సి రావడంతో 3 లక్షల కోట్లు దాటింది. రెవెన్యూ వ్యయం 251162కోట్లు కాగా రెవెన్యూ లోటు 33185కోట్లు ఉంది. ద్రవ్యలోటు 79926 కోట్లు ఉంది. మూల ధన వ్యయం 40635 కోట్లు గా ఉంది. బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంలో ఆర్థిక మంత్రి >>2

## ఏ రంగానికి ఎంతెంత!

**వ్యవసాయ, అనుబంధ రంగాలు: రూ.13,487 కోట్లు**

పౌరసరఫరాల శాఖ: రూ.3,806 కోట్లు

ఎస్సీల సంక్షేమం రూ.20,281 కోట్లు

ఎస్టీల సంక్షేమం రూ.8,159 కోట్లు

బిసిల సంక్షేమం రూ.47,456 కోట్లు

అల్పసంఖ్యాక వర్గాలు రూ.5,434 కోట్లు

మహిళా శిశుసంక్షేమం, వృద్ధుల సంక్షేమం రూ.4,332 కోట్లు

నైపుణ్యాభివృద్ధి శిక్షణ రూ.1,228 కోట్లు

పాఠశాల విద్యాశాఖ రూ.31,805 కోట్లు

ఉన్నత విద్యాశాఖ రూ.2,506 కోట్లు

వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం రూ.19,264 కోట్లు

పంచాయతీరాజ్ శాఖ రూ.18,847 కోట్లు

పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ రూ.13,862 కోట్లు

గృహనిర్మాణ శాఖ రూ.6,318 కోట్లు

జలవనరుల శాఖ రూ.18,019 కోట్లు

పరిశ్రమలు, వాణిజ్యశాఖ రూ.3,156 కోట్లు

ఇంధన శాఖ రూ.13,600 కోట్లు

ఆర్అండ్‌బీ రూ.8,785 కోట్లు

యువజన పర్యాటక, సాంస్కృతిక శాఖ రూ.469 కోట్లు

గృహ మంత్రిత్వశాఖ రూ.8,570 కోట్లు

తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం రూ.10 కోట్లు

మద్యం, మాదకద్రవ్యాల రహిత రాష్ట్ర నవోదయ 2.0 రూ.10 కోట్లు

అన్నదాత సుఖీభవ రూ.6,300 కోట్లు

పోలవరం రూ.6,705 కోట్లు

జల్‌జీవన్ మిషన్ రూ.2800 కోట్లు

## కొత్త పథకం..
## రూ.25 లక్షల ఆరోగ్యబీమా

**విజయవాడ ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యమే ప్రధానంగా ఏపీ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రస్తుత బడ్జెట్ 2025లో ప్రజా సంక్షేమానికే పెద్ద పీట వేసింది. రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి కొండంత అండగా నిలుస్తోంది. ఏపీ ప్రజల కోసం సరికొత్త ఇన్సూరెన్స్ స్కీమ్ తీసుకొస్తోంది. నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ఈ ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వార్షిక బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే.. ఆరోగ్య బీమా పథకం అమలు చేయనున్నట్టు మంత్రి పయ్యావుల స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం అమల్లో ఉండగా అంతకన్నా మెరుగైనా వైద్య సేవలను అందించనుందా? అనేది తెలియాల్సి ఉంది. ఈ కొత్త ఇన్సూరెన్స్ స్కీమ్ అమలుకు సంబంధించి నియమ నిబంధనలపై ఎలాంటి ప్రకటన చేయలేదు. దాంతో >>2

## పట్టణాభివృద్ధికి
## రూ.13,862 కోట్లు కేటాయింపు

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర బడ్జెట్‌లో మున్సిపల్ శాఖకు సంబంధించి కీలక ప్రతిపాదనలును ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చేసారు. వచ్చే ఏప్రిల్ 1 నుంచి మున్సిపాలిటీల బిల్లులు చెల్లింపు అధికారాలు ఆయా మున్సిపాలిటీలకు అప్పగిస్తూ నిర్ణయంగత ప్రభుత్వం తీసుకొచ్చిన కేంద్రీకృత బిల్లుల చెల్లింపు విధానం రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన మంత్రి పయ్యావుల అమరావతి నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండానే పెద్ద యెత్తున పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడి. అమరావతి తనకు తానే ఆర్థిక వనరులు సంపాదించుకునే ప్రాజెక్ట్‌రాష్ట్ర బడ్జెట్ సహాయం లేకుండానే స్వీయ పెట్టుబడి వనరులు కలిగిన రాజధాని నగరంగా అమరావతిఅమరావతి నీ విధ్వంసం చేసేందుకు గత పాలకులు మూడు రాజధానుల ఏర్పాటు అన్నారనే అంశాన్ని ప్రస్తావించిన పయ్యావుమున్సిపాలిటీలు బలోపేతం >>2

## రైతుకు అగ్ర ప్రాధాన్యం



### రూ.48,341.14కోట్లతో వ్యవసాయ బడ్జెట్ సమర్పించిన మంత్రి అచ్చెన్నాయుడు

విత్తన రాయితీ పంపిణీకి రూ.240 కోట్లు

ఎరువుల బఫర్ స్టాక్ నిర్వహణకు రూ.40 కోట్లు

ప్రకృతి వ్యవసాయానికి రూ.61.78 కోట్లు

వ్యవసాయ యాంత్రీకరణకు రూ.219.65 కోట్లు

వడ్డీలేని రుణాల కింద రూ.250 కోట్లు

అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం అమలుకు రూ.9,400 కోట్లు

ఉచిత పంటల బీమా రూ.1,023 కోట్లు

వ్యవసాయ శాఖకు రూ.12,401.58 కోట్లు

ఉద్యాన శాఖకు రూ.930.88 కోట్లు

పట్టుపరిశ్రమకు రూ.96.22 కోట్లు

సహకార శాఖకు రూ.239.85 కోట్లు

పశుసంవర్ధక శాఖకు రూ.1,112.07 కోట్లు

మత్స్య రంగానికి రూ.540.19 కోట్లు

ఎన్జీ రంగా వర్సిటీకి రూ.507.01 కోట్లు

వైఎస్సార్ వర్సిటీకి రూ.98.21 కోట్లు

ఎస్వీ వెటర్నరీ వర్సిటీకి రూ.154.57 కోట్లు

ఫిషరీస్ వర్సిటీకి రూ.38 కోట్లు

ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకానికి రూ.12,773.25 కోట్లు

ఉపాధి హామీకి రూ.6,026.87 కోట్లు

ఎన్టీఆర్ జలసిరికి రూ.50 కోట్లు

నీటివనరుల శాఖ రూ.12,903.41 కోట్లు కేటాయించారు

**విజయవాడ,ఫి బ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యతా రంగంగా వ్యవసాయాన్ని గుర్తించామని ఏపీ వ్యవసాయశాఖా మంత్రి కింజరపు అచ్చెన్ననాయుడు అన్నారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో భాగంగా వ్యవసాయ బడ్జెట్‌ను ఆయన అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రైతులకు అనేక రాయితీలు కల్పిస్తూ వ్యవసాయ బడ్జెట్‌ను సభ ముందుంచారు. వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నా యుడు కీలక ప్రసంగం చేశారు.ప్రధాన వనరైన వ్యవసాయాన్ని ప్రాథమిక రంగంగా గుర్తించామని మంత్రి అచ్చెన్న అన్నారు. రైతులను స్థితిమం తులుగా చూడాలని ఆకాంక్షిస్తూ స్వర్ణాంధ్ర2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ 2047కు అనుసం ధానంగా ఏపీని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రకృతి ఆధారిత సేద్యాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. మొత్తం రూ.రూ. 48,341.14కోట్లుకోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు కేటాయించారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి వ్యవసాయమే ఆధారమని మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు. వికసిత్ భారత్‌కు అను సంధానంగా ఏపీ పురోభివృద్ధి ఉంటుందన్నారు. సాంకేతికతతో సాగు ఖర్చులు తగ్గించాలనేదే లక్ష్యంగా చెప్పారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.120 కోట్ల విత్తన రాయితీ చెల్లించామని >>2

# రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాది

## బిసి వర్గాల సంక్షేమానికి రూ.47,456 కోట్లు

## స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు రోడ్‌మ్యాప్: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా తమ ప్రభుత్వం నిత్యం పనిచేస్తోందని... దానిలో భాగంగా 20252026 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణానికి పునాదిలా నిలుస్తుందని దృఢంగా నమ్ముతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ఆర్థిక ప్రణాళికపై ఆయన మంత్రులు,ఎంపీలు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సీల సమావేశంలో స్పందిస్తూగత పాలకుల విధ్వంస పాలనలో నిర్వీర్యమైన వ్యవస్థలను నిల బెట్టేందుకు ప్రతి క్షణం పనిచేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి ఆర్థిక సవాళ్లు ఉన్నా8 నెలల కాలం లోనే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, దీపం వంటి పథకాలతో సంక్షేమ కార్య క్రమాలు చేపట్టామని వివరించారు. గత ప్రభు త్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిక పథ కాల్లో 74 పథకాలను ఇప్పటికే ప్రారంభించాం అన్నారు.

**రాష్ట్ర గతిని మార్చే బడ్జెట్ :** బడ్జెట్ అంటే కేవలం ఆయా శాఖలకు చేసే కేటాయింపులుగానే చూ డ కుండా, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అవసరమయ్యే విధంగా కేటాయింపులు జరిపాం. రాష్ట్ర గతిని, స్థితిని మార్చే సానుకూల, ప్రగతిశీల బడ్జెట్‌ను ప్రజల ముందు ఉంచాం. కీలక రంగాలకు, సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటా యించాం. రూ.3,22,359 కోట్లతో ప్రతిపా దించిన బడ్జెట్ స్వర్ణాంధ్ర 2047 విజన్‌లోని 10 సూత్రాల లక్ష్యయ సాధనకు వారధిగా నిలుస్తుంది. పేదరిక నిర్మూలనలో భాగంగా పెద్ద ప్రాజెక్టుల మూలధన వ్యయం కోసం వయబులిటీ గ్యాప్ ఫండ్ కింద రూ.2,000 కోట్లు కేటాయించాం. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో కొత్తగా అభివృద్ధి పనులు చేపడతాం. సూపర్ సిక్స్ పథకాలకు ప్రాధాన్యత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేలా సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో సహేతుక కేటాయింపులు జరిపాం. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, తల్లికి వందనం పథకం కోసం రూ.9,407 కోట్లు కేటాయించాం.



**బిసిలకు బాసటగా బడ్జెట్ కేటాయింపులు:** బల హీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడంలో మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది. సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న వెనుకబడిన తరగతులైన బీసీసోదరుల సంక్షేమానికి రూ. 47,456 కోట్లు ఈసారి బడ్జెట్‌లో కేటాయించాం. ఆదరణ3 పథకం అమలుకు రూ. 1,000 కోట్లు ఇవ్వడం ద్వారా మళ్లీ బీసీలకు అండగా నిలిచాం. ఎవరూ ఎప్పుడూ ఇవ్వని విధంగా బీసీ వర్గాల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు అందించి తోడుగా నిలిచేందుకు కూడా నిర్ణయం తీసుకున్నాం. వేట నిషేధ సమయంలో >>2

# మన విద్యా వ్యవస్థకు అగ్రస్థానం

## ఈ రంగానికి అత్యధికంగా రూ.34,311కోట్లు

## నవీన ఆవిష్కరణల ప్రోత్సాహానికి చర్యలు: మంత్రి లోకేష్



**విజయవాడ.ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విద్యా వ్యవస్థను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు జరిపింది. పాఠశాలల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు జరిపారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించనున్నట్లు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ గురించి ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. "ఏపీలో పాంశాల విద్యను దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రణాళికా బద్ధం గా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించడం విప్లవాత్మకమైన నిర్ణయం. ఇది స్థానిక సంస్థలపై ఆర్థిక భారాన్ని తగ్గించడమేగాక ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఒత్తిడి తగ్గిస్తుంది. సూపర్-6హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకాన్ని >>2



పోసాని మురళి కృష్ణను రాజంపేట సబ్ జైలులోకి తీసుకు వెళుతున్న పోలీసులు

## రాజంపేట జైలుకు పోసాని తరలింపు

### 14 రోజుల రిమాండ్

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 28ప్రభాతవార్త:** ఉమ్మడి కడపజిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుకు సంబంధించి సినీ నటుడు పోసాని మురళీకృష్ణకు 14రోజుల రిమాండ్ విధిస్తూ రైల్వేకోడూరు జూనియర్ సివిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. బుధవా >>2

1-3pg2exHMNWJQE.qxd:1-3pg2exHMNWJQE.qxd 1/1/02 8:04 AM Page 1





శుక్రవారం బడ్జెట్ దస్త్రాన్ని సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్‌కు అందజేస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల





శుక్రవారం బడ్జెట్ నప్రతులను పరిశీలిస్తున్న మంత్రులు నాదెండ్ల మనోహర్, ఎన్ఎండి ఫరూక్, అనిత, సంధ్యారాణి

## నూతన ఆర్థిక ప్రణాళికకు మంత్రి మండలి ఆమోదం

### బడ్జెట్ దస్త్రాలను వెంకటాయపాలెంలోని వెంకటేశ్వరస్వామి పాదాల చెంత ఉంచిన పయ్యావుల

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కూటమి ప్రభుత్వం తొలి పూర్తిస్థాయి బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. దాదాపు 3లక్షల 24 వేల కోట్ల అంచనా వ్యయంతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రూపకల్పనకు సీఎం చంద్రబాబు పర్యవేక్షణలో ఆర్థికమంత్రి సుదీర్ఘ కసరత్తు చేసారు. మంత్రులు ఉన్నతాధికారులతో పలు పర్యాయాలు చర్చించి ఆర్థిక ప్రణాళికను పయ్యావుల రూపొందించారు. ఈ 2025-26వార్షిక బడ్జెట్ ఆమోదం కోసం ఉదయం 9 గంటలకే అసెంబ్లీలోని సీఎం ఛాంబర్ లో చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది. ఈ బేటీలో మంత్రులంతా ఏకగ్రీవంగా బడ్జెట్‌ను ఆమోదించారు. ఉదయం 10 గంటల తర్వాత ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. మంత్రి కొల్లు రవీంద్ర శాసనమండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. వ్యవసాయ బడ్జెట్‌ను అసెంబ్లీలో అచ్చెన్నాయుడు, మండలిలో నారాయణ సమర్పించారు. అంతకు ముందు చంద్రబాబు, పవన్‌కు బడ్జెట్ ప్రతులు పయ్యావుల అందించారు. అసెంబ్లీలోని సీఎం కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. చంద్రబాబు, పవన్‌కు బడ్జెట్ ప్రతులు అందించిన పయ్యావుల వారి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 2025-26 వార్షిక బడ్జెట్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన అనంతరం శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్న పాత్రుడు, శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజులకు బడ్జెట్ పత్రాలను పయ్యావుల అందజేసారు.

తన కార్యాలయం నుంచి బడ్జెట్ దస్త్రాలను తీసుకుని బయలు దేరే ముందు పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రతులతో అమరావతిలోని వెంకటాయపాలేనికి వెళ్ళారు, వెంకటాయపాలెంలోని వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న పయ్యావుల.

202526 బడ్జెట్ ప్రతులను శ్రీవారి పాదాల వద్ద ఉంచిన ఆర్థికమంత్రి పయ్యావుల .ఆయన ఆశీస్సులు కోసం ప్రత్యేకపూజలు చేసారు. ఇక ఈ రోజు అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్‌ను రూ. 48వేల కోట్లుపై అంచనాతో ప్రవేశ పెట్టిన మంత్రి అచ్చెన్ననాయుడు అంతకు ముందు ఈ దస్త్రాలను సీఎం చంద్రబాబు,డీసీఎం అచ్చెన్నలకు అంద జేసారు.



శుక్రవారం వ్యవసాయ బడ్జెట్ ప్రతులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుకు అందజేస్తున్న వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు

# స్వర్ణాంధ్ర దిశగా వికసిత పద్దు

>> పయ్యావుల కీలక కామెంట్లు చేసారు. గత ప్రభుత్వ తప్పిదాలను, నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. వైసీపీ ప్రభుత్వ ఆర్థిక అరాచకత్వాన్ని హిరోషిమాపై అణుదాడితో పోల్చారు. తమ పిల్లల భవిష్యత్ కోసం 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని వెల్లడించారు. చంద్రబాబు తొలిసారి సీఎం అయినప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో పరిస్థితులు ఎంత దారుణంగా ఉండేవో ఇప్పుడూ అంతకు మించిన స్థాయిలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. అప్పులు చేయడమే తప్ప అప్పులు తీర్చడాన్ని మరిచిన గత ప్రభుత్వ తప్పుడు విధానాలను సరి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో కాంట్రాక్టర్లే రాష్ట్ర ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టారని తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు జరపకపోవడంతో అభివృద్ధి పనులు చేయడానికి కాంట్రాక్టర్లు గత ప్రభుత్వంలో ముందుకు రాలేదన్నారు. తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు కేటాయించారు. బడ్జెట్‌లో ఒక్క రూపాయి కేటాయించకున్నా రాజధాని అమరావతి పనులు ప్రారంభం కాబోతున్నాయని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. అసంబద్ధ రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన రాష్ట్రానికి అమరావతిని ప్రజా రాజధానిగా ఏర్పాటు చేసుకున్నామని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దీనికి గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమరావతి విధ్వంసానికి పాల్పడిందన్నారు. నాటి ప్రభుత్వ అరాచక విధానాలపై అమరావతి రైతులు పోరుబాటను ఎంచుకోవడంతో పాటు తమను తాము కాపాడుకుంటూ ఈ రాష్ట్ర రాజధానిని కూడా కాపాడుకునేలా అమరావతి రైతుల చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా పయ్యావుల గుర్తు చేసుకున్నారు.

రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజధాని పనులను పెద్ద ఎత్తున చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. రాజధాని అనేది ఓ ప్రాంతం కోసం కాదని, రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేసే గ్రోత్ ఇంజిన్ గా అమరావతిని తీర్చిదిద్దాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో మనకూ అమరావతి అంతే ముఖ్యమని పయ్యావుల తెలిపారు. పీఎం మోదీ సహకారంతో, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా అమరావతిని ముంబయి, హైదరాబాద్‌లతో సరితూగే ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాజధాని పనుల నిర్మాణం కోసం బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. కానీ రాజధాని పనులు ప్రారంభం కాబోతున్నాయని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విధంగా అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్టు అని నిరూపితమైందని, తనకు తానే ఆర్థిక వనరులు సంపాదించుకునే ప్రాజెక్టు అమరావతి అని తెలిపారు. అది నిజమని కళ్లముందు కనపడుతోందని పయ్యావుల అన్నారు. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంక్, హడ్కో వంటి ఆర్థిక సంస్థల సహకారంతో అమరావతికి నిధులు సమకూర్చే ఏర్పాటును తమ ప్రభుత్వం చేసిందని స్పష్టం చేశారు. దీంతో రాష్ట్ర బడ్జెట్ సహాయం లేకుండానే స్వీయ పెట్టుబడి వనరులు కలిగిన రాజధాని నగర ప్రాజెక్టుగా ఖిఅమరావతిఖి మారిందని పయ్యావుల కేశవ్ వెల్లడించారు. తమ ప్రభుత్వం మున్సిపాలిటీల పరిధిలో చెత్త సేకరణకు వేసిన చెత్త పన్నును రద్దు చేసిందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. గత పాలకులు రాష్ట్రానికి అప్పులనే కాదని, చెత్తను కూడా వారసత్వంగా వదిలేసి వెళ్లారని పయ్యావుల అన్నారు. రాష్ట్రంలో 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఎత్తకుండా గత ప్రభుత్వం వదిలి పెట్టి వెళ్లిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం చెత్త పన్నును రద్దు చేయడమే కాకుండా మళ్లీ స్వచ్ఛాంధ్ర దిశగా పని చేస్తోందని స్పష్టం చేశారు. పట్టణ పేదలకు రాయితీపై ఆహారాన్ని అందించే 204 అన్న క్యాంటీన్లను ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని గుర్తుచేశారు. ఈ మేరకు 202526 ఆర్థిక సంవత్సరానికి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు 13,862 కోట్ల రూపాయలను కేటాయించారు. 202526 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి ప్రాధాన్యత ఇచ్చారు. సూపర్ సిక్స్ సహా మేనిఫెస్టోలో హామీల అమలుకు 2025-26 బడ్జెట్ లో పెద్ద పీట వేశారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20 వేలు ఇచ్చేలా కేటాయింపులు చేశారు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో చదువుకునే ప్రతి విద్యార్థికి 15 వేలు కేటాయించారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లల్లో చదివే విద్యార్థులకు తల్లికి వందనం వర్తించనుంది. 12వ తరగతుల విద్యార్థులకు తల్లికి వందనం స్కీం వర్తింపు చేశారు. విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం డబ్బులను జమ చేయనున్నారు. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం పథకం అమలు చేసేలా ప్రణాళికలు చేపట్టారు. ఎటువంటి జాప్యం లేకుండా కార్పొరేట్ వైద్యం అందేలా హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలుపై బడ్జెట్ లో ప్రస్తావించారు. ఈ ఏడాదిలోనే 25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా పథకం అమలు చేయనున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే ఆరోగ్య బీమా పథకం అమలు చేయనున్నట్లు బడ్జెట్ లో వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు. చేనేతలకూ ఉచిత విద్యుత్ అమలు చేయనున్నారు. చేనేత మగ్గాలపై ఆధారపడే వారికి 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ ఇవ్వనున్నారు. మరమగ్గాలపై ఆధారపడే వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందనుంది. నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా లభించనుంది. వృద్ధుల సంరక్షణ కోసం 12 వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 7 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్ లో ప్రతిపాదనలు చేశారు. టిడ్కో ద్వారా 2 లక్షల ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్ లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇళ్ల నిర్మాణం నిమిత్తం ఎస్సీలకు అదనంగా 50 వేలు, ఎస్టీలకు అదనంగా 75 వేలు ఇవ్వనున్నట్టు బడ్జెట్ లో వెల్లడించారు. చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని 10 వేల నుంచి 20 వేలకు ప్రభుత్వం పెంచింది. దీపం 2.0 కింద నిధుల కేటాయించారు. ఆదరణ పథకం పునఃప్రారంభించిన కూటమి ప్రభుత్వం, నిధులు కేటాయింపునకు కట్టుబడి ఉందని తెలిపింది. మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు, జల్‌జీవన్ మిషన్ కోసం రూ.2800 కోట్లు కేటాయించారు.“ నాకు రక్తాన్ని ఇవ్వండి,నేను స్వాతంత్ర్యాన్ని ఇస్తానన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇచ్చిన పిలుపు స్ఫూర్తితో ప్రజలను ఉత్తేజ పరిచి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని వెళ్తామన్నారు. ఈ సందర్భంలోనే మహాకవి శ్రీశ్రీ“ నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను.,నేను సైతం విశ్వసృష్టి అశ్రువొక్కటి ధారపోసాను” అన్న శ్రీశ్రీ మాటలను గుర్తు చేసుకుందామంటూ పయ్యావుల తన ప్రసంగాన్ని ముగించారు.

### వారం - వర్జ్యం

తేది : 01-03-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల విదియ రా.12.10
పూర్వాభాద్ర ఉ.11.22
వర్జ్యం ఉ.8.00-9.27
దు.ఉ.6.35-8.10
శుభసమయం : ఉ.8.15-8.40, సా.4.00-5.00
రాహుకాలం - ఉ.9.00-10.30

### వారాఫలం

**మేషం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**వృషభం:** అనుకోని ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**మిథునం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఇంటా బయట అనుకూలం.

**కర్కాటకం :** పనులలో అవరోధాలు ఏర్పడి చికాకులు పెడతాయి. వాహన సౌఖ్యం, శుభవార్తలు వింటారు.

**సింహం:** ఒక సంఘటన ఆకట్టుకుంటుంది. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కన్య :** ఆదాయం కంటే ఖర్చులు అధికంగా ఉంటాయి. పుణ్యక్షేత్రాల సందర్భం చేసుకొంటారు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి, దూర ప్రాంతాల నుండి శుభవార్తలు.

**వృశ్చికం:** సోదరుల నుండి ధనలాభం పొందుతారు. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు:** సంఘంలో గౌరవం పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మకరం:** ధన, వస్తులాభాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** సోదరులతో ఏర్పడిన వివాదాలు నిదానంగా పరిష్కరించు కొంటారు, ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మీనం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. నూతన పరిచయాలు పెరుగుతాయి.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ, ఫిబ్రవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన ముందస్తు చర్యలను చేపట్టాలని, అందుకు తగ్గట్టుగా వేసవి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. అందు తగ్గట్టుగా జిల్లాల వారీగా పటిష్టమైన చర్యలను చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆయన ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం సి.ఎస్. సమావేశ మందిరం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా, నీటి ద్వారా సంభవించే వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో అనుసరించాల్సిన విధి విధానాలు, సానుకూల ప్రజా అనగాహన మరియు ఎం.ఎస్.ఎం.ఇ. పార్కుల సర్వే తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నుండి జూన్ వరకూ వేసవి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ఆ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎటువంటి త్రాగునీటిన సమస్య తలెత్తకుండా అన్ని జిల్లా కలెక్టర్లు ప్రత్యేక ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సమస్యలు తీవ్రంగా తలెత్తేందుకు అవకాశం ఉండే గ్రామీణ, పట్టణ ప్రాంతాలపై ముందుగానే ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ ఏడాది అన్ని జలాశయాలు నీటితో కళకళలాడు తున్నాయని, భూగర్భ జలాలు కూడా అందుబాటులో ఉన్నాయని, ఎటు వంటి ఆందోళన చెందాల్సిన పనిచేలేదని, అయితే ఆయా నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ఉండాలన్నారు. ఇప్పటికే కొనసాగుచున్న క్రాష్ ఇన్వెష్టన్ ప్రోగ్రామ్ ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి వేసవి ప్రణాళికలను తగిన అంచనాలతో రూపొందించి ప్రభుత్వానికి పంపాలని జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు. మార్చి 1 తేదీ శనివారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకూ ఫించన్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మిగిలిన ఫించన్లను 3వ తేదీన పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్, రాష్ట్ర సమాచార మరియు సంబంధాలు డైరెక్టర్ హిమాన్షు శుక్లా, జన్కో ఎం.డి. చక్రధరబాబు తదితరులు ఈ సమావేశంలో ప్రత్యక్షంగా పాల్గొనగా, వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఐటి ఆర్.టి.జి.ఎస్. సెక్రటరీ కాటంనేని భాస్కర్, పరిశ్రమలశాఖ సెక్రటరీ ఎన్.యువరాజ్, ఎక్స్ అఫిషియో సెక్రటరీ సెర్ప్ సి.ఇ.ఓ. కరుణ మరియు అన్ని జిల్లాల కలెక్టర్లు వర్చ్యువల్ గా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రైతుకు అగ్రప్రాధాన్యం

>>అసెంబ్లీ వేదికగా మంత్రి ప్రకటించారు. 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామన్నారు. వ్యవసాయ రంగంలో తొలిసారి డ్రోన్‌ల వినియోగం చేపట్టామని మంత్రి అచ్చెన్న తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి అచ్చెన్న తెలిపారు. వ్యవసాయ రంగంలో వృద్ధి రేటు 22.86 శాతంగా నమోదైందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం భూసార పరీక్షలను పూర్తిగా విస్మరించిందని కానీ ప్రభుత్వం 202425లో రూ.13.09 కోట్లతో 4.30 లక్షల భూసార పరీక్ష పత్రాలను రైతులకు అందించామని వెల్లడించారు. అలానే 202526లో 6 లక్షల భూసార పరీక్ష పత్రాలు రైతులకు అందించేందుకు లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు.

2025- 26లో 41.38 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల సరఫరాకు చర్యల తీసుకుంటున్నట్లు మంత్రి అచ్చెన్న తెలిపారు.

## కొత్త పథకం.. రూ.25 లక్షల ఆరోగ్యబీమా

>> ఎవరెవరు ఇందుకు అర్హులు అనేది స్పష్టత లేదు. రాష్ట్రంలో ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల బీమా సౌకర్యాన్ని తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాదు.. ఈ ఆరోగ్య బీమా పథకం ఈ ఏడాది నుంచి అమలులోకి రానుందని వెల్లడించారు. ఇందుకోసం ఆరోగ్యశాఖకు రూ.19,264 కోట్లను బడ్జెట్లో కేటాయించారు. మధ్యతరగతి, పేద ప్రజలకు ఎలాంటి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం అందేలా హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయనున్నట్టు బడ్జెట్ ప్రసంగంలో ఆయన పేర్కొన్నారు. రూ. 25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమాను అందించనున్నట్టు తెలిపారు. ప్రస్తుత రోజుల్లో ఆస్పత్రుల ఖర్చులు భారంగా మారిన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ఇన్సూరెన్స్ సామాన్య, మధ్యతరగతి వారిలో వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించనుంది. మెరుగైన ఇన్సూరెన్స్ కవరేజ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని నిలుస్తుందని వైద్య నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించి కొత్త నిబంధనలు విడుదల చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## పట్టణాభివృద్ధికి రూ.13,862 కోట్లు కేటాయింపు

>> అయ్యేలా కీలక ప్రతిపాదనలతో పాటు బడ్జెట్ లో 13,862 కోట్లు కేటాయించారు. అమరావతికి బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించకున్నా ఆ మహానగర నిర్మాణానికి కీలకం నిధులు సమకూర్చుతామని,ఇందుకు కేంద్ర సహకారం తీసుకుంటామన్నారు, ఇందుకుగాను మంత్రి పయ్యావులకు ధన్యవాదాలు తెలిపిన మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు.

## రాజంపేట జైలుకు పోసాని తరలింపు

>> రం రాత్రి హైదరాబాద్ నుంచి ఓబులవారిపల్లెకు గురువారం తెల్లవారుజామున తీసుకువచ్చారు. ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్లో స్వయంగా అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విచారించారు. ఎస్పి విచారణలో మొదట పోసాని మురళీకృష్ణ మౌనవ్రతం పాటించినా ఆ తర్వాత కొద్దిగా మెత్తబడ్డారు. సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లపై పెట్టిన పోస్టులు తప్పేనని అంగీకరించినట్లు తెలుస్తోంది. రాత్రి సుమారు తొమ్మిదిన్నర గంటలకు ఓబులవారిపల్లి నుంచి రైల్వే కోడూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకు తరలించారు. పోసాని మురళీకృష్ణ తరపున వాదించేందుకు మాజీ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వచ్చారు. ప్రభుత్వ న్యాయవాది మోబినా ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. సుమారు 5 గంటల పాటు ఇరువర్గాలు తమ వాదనలు వినిపించారు. శుక్రవారం తెల్లవారుజామున రెండున్నర గంటల వరకు వాదనలు జరిగినట్లు తెలుస్తోంది. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత రైల్వే కోడూరు జూనియర్ సివిల్ జడ్జి పిజే తేజ సాయి తెల్లవారుజామున సుమారు 5.30 గంటలకు సాయి పోసాని మురళీకృష్ణ కు 14 రోజుల రిమాండ్ విధిస్తూ నిర్ణయం ప్రకటించారు. అనంతరం ఉదయం రైల్వే కోడూరు పోలీసులు పోసాని మురళీకృష్ణను రాజంపేట సబ్ జైల్ కు తరలించారు. పోసాని మురళి కృష్ణకు రాజంపేట సబ్ జైలులో 2261 ఖైదీ నెంబర్ ఇచ్చారు. సభ్యుల్లోకి వెళ్లిన తర్వాత కడుపునొప్పి ఉన్నట్టు పోసాని జైలర్కు చెప్పినట్టు దీంతో రాయింపుట ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డాక్టర్ వికాస్ వెళ్లి పోసాని మురళి కృష్ణకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గతంలో వాడే మందులను తీసుకోవాలని పోసానికి సూచించినట్టు, వైద్య పరీక్షలలో ఎలాంటి ఇబ్బంది లేదని డాక్టర్స్ స్పష్టం చేసినట్టు సమాచారం. సుమారు 24 గంటల పాటు సంబేపల్లి, ఓబులవారిపల్లె, రైల్వే కోడూరు ,రాజంపేట పోలీసులు పోసాని మురళీకృష్ణ జైలుకు తరలించిన తర్వాత ఊపిరి పీల్చుకున్నారు.

## మన విద్యా వ్యవస్థకు అగ్రస్థానం

>> 2025-26ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించడానికి బడ్జెట్లో నిధులు కేటాయించాం. రాష్ట్రంలో 1 నుంచి 12వ తరగతివరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకాన్ని వర్తింపజేస్తాం“ అంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. 202526 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు మొత్తంగా.. 34,311 కోట్లు కేటాయించినట్లు నారా లోకేష్ తెలిపారు. గతేడాది కేటాయింపుల కంటే ఇది రూ.2076 కోట్లు అధికమని నారా లోకేష్ పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో ఏపీ మోడల్ విద్యావ్యవస్థను తీసుకురావాలన్న తన సంకల్పానికి బడ్జెట్లో కేటాయించిన నిధులు దన్నుగా నిలుస్తాయని నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో ఏపీ యువత అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అంది పుచ్చుకునేందుకు అవకాశం కలుగుతుందంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. ప్రభుత్వ స్కూళ్లకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా స్థానిక సంస్థలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గించాలని ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.

# రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాది

>> మత్స్యకారులకు అందించే సాయాన్ని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు రూ.20 వేలు ఈ ఏడాది నుంచి ఇవ్వబోతున్నాం. మత్స్యకారులకు ఆర్థిక సాయం కింద రూ. 230 కోట్లు కేటాయించాం. **రైతన్నకు అండగా నిలిచేలా బడ్జెట్:** దేశానికి అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని నిలబెట్టేందుకు రూ. 48,341 కోట్లు కేటాయించాం. అత్యంత కీలకమైన జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు కేటాయించాం. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే కీలకమైన విద్యాశాఖకు రూ. 34,311 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ. 20,218 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి 8,159 కోట్లు, మైనారిటీ సోదరుల కోసం రూ. 5,434 కోట్లు కేటాయించాం. **అభివృద్ధి ఆగదు:** అభివృద్ధి ఉంటేనే ఆదాయం వస్తుంది. ఆదాయం ఉంటేనే సంపూర్ణ సంక్షేమం అందించగలుగుతాం. అందుకే అభివృద్ధి పనులకు కూడా ఎక్కడా తగ్గకుండా కేటాయింపులు జరిపాం. రహదారులకు రూ.8,785 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ. 3156 కోట్లు కేటాయించాం. పోలవరం, జల్ జీవన్ మిషన్, స్వచ్ఛాంధ్ర వంటి కార్యక్రమాలకు సమృద్ధిగా నిధులు కేటాయించాం.

**ప్రతిక్షణం, ప్రతిగంటా ప్రజల కోసం :** ప్రతిక్షణం, ప్రతి గంటా, ప్రతిరోజూ ప్రజల కోసం ఆలోచించే మీ ప్రభుత్వం మీ అవసరాలు, ఆకాంక్షలు తీర్చేందుకు ఈ బడ్జెట్‌ను తీసుకువచ్చింది. మీ అందరి సహకారంతో స్వర్ణాంధ్ర 2047 విజన్ కలను నిజం చేసుకునే క్రమంలో 2025-2026 బడ్జెట్ ఆ లక్ష్యాల దిశగా మార్గాన్ని చూపిస్తుందని నమ్ము తున్నాను. మొత్తంగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ సంతృప్తిని ఇచ్చింది.


## FORM - IV
### (See Rule 8)

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | AGA Publications Ltd., D.No.1-187, Kushalpuram, Srikakulam Dist., Pin -532005 |
| 2. Periodicity of its publication | : | Daily |
| 3. Printer's Name | : | Dr.Gireesh Sanghi |
| Nationality | : | Indian |
| Address | : | 396, Lower Tank Bund Hyderabad - 500 080. |
| 4. Publisher's Name | : | Dr.Gireesh Sanghi |
| Nationality | : | Indian |
| Address | : | 396,Lower Tank Bund Hyderabad - 500 080. |
| 5. Editor's Name | : | Sai Baba Damerla |
| Nationality | : | Indian |
| Address | : | 396,Lower Tank Bund Hyderabad - 500 080. |
| 6. Names & Addresses of individuals, who own the Newspaper & Partners or Shareholders holding more than 1% of the total capital. | : | AGA PUBLICATIONS LIMITED 396,Lower Tank Bund Hyderabad - 500 080. i) Dr. Giresh Kumar Sanghi 1-144, Omar Khan Diara, Sanghinagar, Hayathnagar(M) R.R.Dist - 501 511, Telangana. ii) Smt. Alka Sanghi, 1-143, Sanghinagar, R.R.Dist-501 511, Telangana iii) Gaurav Sanghi, Omar Khan Diara, Sanghinagar, Koheda, R.R.Dist, Hyd-501 511, Telangana iv) Aashish Sanghi, Omer Khan Diara, Sanghinagar, Koheda, R.R.Dist, Hyd-501 511, Telangana |

I, Dr. Gireesh Sanghi, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Dr. GIREESH SANGHI
(Signature of Publisher)

Date: 01.03.2025

01-03Pg3exHMNWJQECP.qxd:01-03Pg3exHMNWJQECP.qxd 1/1/02 6:59 AM Page 1





# రాష్ట్రాన్ని ప్రగతి దిశలో నడిపే బడ్జెట్ : మంత్రి నిమ్మల

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ నూతన బడ్జెట్ రాష్ట్రాన్ని ప్రగతి దిశలో నడిపేదిగా ఉందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. అణుబాంబు విస్ఫోటనం నుండి హిరోషిమా, నాగసాకి తట్టుకుని మళ్లీ ఎలా అభివృద్ధి చెందిందో, అదేవిధంగా జగన్ విధ్వంసం నుండి నిర్మాణం వైపు నడిపించేలా రాష్ట్ర బడ్జెట్ స్ఫూర్తి దాయకంగా ఉంది. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి బడ్జెట్ లో ఇరిగేషన్ కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. 2027 డిసెంబర్ కు పోలవరం పూర్తి చేసి , ఉత్తరాంధ్ర , రాయలసీమ ప్రాంతాలకు గోదావరి జలాలు ప్రవహించేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయు. రాయలసీమ సస్యశ్యామలంకు హంద్రీనీవాకు పెద్ద పీట వేస్తూ నిధులు కేటాయింపు. అత్యంత వెనుకబడిన , ఫ్లోరైడ్ భాదితులున్న ప్రకాశం జిల్లా కు వెలిగొండ పూర్తి చేయడం ద్వారా, ఈప్రాంత వాసుల చిరకాల కోరిక నెరవేరుతుంది. చింతలపూడి ఎత్తిపోతల పథకం లో గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్ది, బడ్జెట్ లో ప్రాధాన్యత ఇస్తున్నాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ప్రాధాన్యత ఇచ్చి పనులు ప్రారంభించేవిధంగా బడ్జెట్ కేటాయుంపులు ఉన్నాయు. నీరు చెట్టు నుండి ఇరిగేషన్ పనులవరకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి ప్రభుత్వంపై విశ్వసనీయత పెంచాం.

## ఎపిలో జాతీయ క్రీడల నిర్వహణకు సహకరించాలి

### ఎంపి పిటి ఉషను కోరిన సిఎం చంద్రబాబు

**విజయవాడ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో 2029 లో జాతీయ క్రీడల నిర్వహణకు సహకరించాలని భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, రాజ్యసభ ఎంపీ పీటీ ఉషను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఉండవల్లి నివాసంలో సీఎంను పీటీ ఉష గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నూతన క్రీడావిధానం గురించి చర్చించారు. ప్రతిభావంతులైన యువ అథ్లెట్లకు ఉత్తమ అవకాశాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నాం. రాష్ట్రానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కేంద్రాన్ని తీసుకురావడానికి సహకరించాలని పీటీ ఉషను కోరాను. అమరావతిలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుతో పాటు స్పోర్ట్స్ సిటీ అభివృద్ధిపైనా ఆమెతో మాట్లాడాను అని చంద్రబాబు ఎక్స్‌లో పేర్కొన్నారు.



టీడీఎల్పీ సమావేశంలో చంద్రబాబు,టీడీపీ పార్టీలో ఇతర బాధ్యులు పంచుమర్తి అనురాధ,పల్లాశ్రీనివాసరావు,నారా లోకేష్

# ఎమ్మెల్యేలు, ఎంపిలకు ప్రవర్తనా నియమావళి

**నోరు అదుపులో ఉంచుకోండి.. జగన్ కుట్రల్లో పడకండి..**

**టిడిఎల్పీ సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులను హెచ్చరించిన సిఎం చంద్రబాబు**

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ అధిష్టానాన్ని గౌరవించే దిశలోనే ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు, ఎంపీల ప్రవర్తనావళి ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయడు వ్యాఖ్యానించారు. పార్టీ ఏదైనా ఒక నిర్ణయం తీసుకుందంటే, అది లోతైన అధ్యయనం తరువాత జరుగుతుందన్నారు. ఈ సందర్భాల్లో ఇగోలు ఇతరత్రాలకు పోవడం, క్యాడర్ మనోభావాలు దెబ్బతీయడం సరికాదన్నారు. గతంలో మాదిరిగా తప్పులు చేయకండి. వాటి వలనే గత అయిదేళ్ళు మనం పాలనకు దూరంగా ఉన్నామనే విషయం మరవకండి, మనం సరిగ్గా ఉండకపోతే ప్రత్యర్దులు తీవ్ర విష ప్రచారం చేస్తారు. ప్రజల్లో మనలను చులకన చేయాలని ఎత్తుగడలు వేస్తారన్నారు. ఆర్థిక కష్టాలు ఉన్నా జాగ్రత్తగా ముందుకు వెళ్తున్నామని పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. మార్చి నెలాఖరులోగానే నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీఎల్పీ సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. సాధికార కమిటీ సభ్యులకే నామినేటెడ్ పదవులు ఉంటాయని చెప్పారు. శుక్రవారం ఏపీ అసెంబ్లీ కమిటీ సమావేశ ప్రాంగణంలో టీడీఎల్పీ సమావేశం జరిగింది. దాదాపు రెండు గంటలసేపు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఈ సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో పార్టీ కేడర్‌కు చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ భేటీకి టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి రావాలనే పట్టుదలతో ఈ రోజు నుంచే కష్టపడి పని చేయాలని కేడర్‌కు సీఎం చంద్రబాబు సూచించారు. గాడి తప్పితే దెబ్బతింటారు, జాగ్రత్తగా ఉండండని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సమా వేశంలో తీవ్రంగా హెచ్చరించారు. నేతల పనితీరు మీద ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానన్న చంద్రబాబు.. పార్టీ నిర్మాణంపై నేతలు దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీని వదిలేస్తే అందరం మునుగుతామంటూ గట్టిగానే చెప్పినట్లు తెలిసింది. పార్టీని నిర్లక్ష్యం చేయవద్దని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. అందరూ మళ్లీ గెలిచేలా పనిచేయాలని సూచించారు. త్వరలోనే కార్య కర్తలు, నేతలతో ప్రత్యేకంగా మాట్లాడు తానన్నారు. పార్టీ నిర్మాణంపై దృష్టిపెట్టాలని సూచించారు. కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతలపై దృష్టి పెట్టాలని నేతలకు చంద్రబాబు సూచించారు. అంటి ముట్టనట్లుగా, మీ పనుల్లో మీరు పడి పార్టీని అలా వదిలేస్తే అందరం మునుగుతామని తీవ్ర అసహనంతో చంద్రబాబు హెచ్చరించినట్లు సమాచారం. ఈ సందర్భంగానే కొందరు ఎమ్మెల్యేలకు చంద్రబాబు గట్టిగానే మందలించినట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని చంద్రబాబు సూచించినట్లు తెలిసింది. అనవసరమైన విషయాలను మాట్లాడి.. ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వొద్దని సూచించినట్లు తెలిసింది. ఎమ్మెల్యేలు పొరపాటు మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా మలుచుకునే అవకాశం ఉంటుందని చంద్రబాబు హెచ్చరించినట్లు తెలిసింది. అలాగే ఎమ్మెల్యేలకు, కేడర్‌కు, ప్రజలకు మధ్య సమన్వయం కొరవడిందన్న చంద్రబాబు.. సమన్వయ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఈ సమస్యను అధిగమించాలని సూచించారు. అలాగే నియోజకవర్గాలలో దెబ్బతిన్న రోడ్లకు రెండు నెలల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. జగన్ కుట్ర రాజకీయాలతో జాగ్రత్తగా ఉండాలని, అప్రమత్తంగా లేకపోవడం వల్లే 2019 ఎన్నికల్లో నష్టపోయామని చంద్రబాబువ్యాఖ్యానించారు. జగన్ కుట్ర సిద్దాంతాలను చంద్రబాబు సవివరంగా చెప్పారు. ఎమ్మెల్యేలు పాల్గొన్న ఈ సమావేశంలో సీఎం పలు విషయాల గురించి సూచనలు చేశారు. రాజకీయ క్రిమినల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, నేరం చేసి పక్కవాడిపై నెపం వేయడంలో వైసీపీ వారు సిద్ధహస్తులని వివేకా హత్య ఘటనను వివరించారు వివేకా హత్య కేసులో జగన్ అండ్ కో ఆడిన నాటకాలు, చేసిన కుట్రలను సీఎం పాయింట్ టు పాయింట్ వివరించారు. ఆ కుట్రల పట్ల అప్రమత్తంగా లేకపోవడంతోనే 2019 ఎన్నికల్లో నష్టపోయామని చంద్రబాబు అన్నారు. నాటి తప్పులు మళ్లీ జరగకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఎన్నికలకు ముందు గులకరాయి డ్రామాను తిప్పి కొట్టిన విధానాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు యాక్టివ్ గా ఉండాలని, సోషల్ మీడియాలో భాగం కావాలని పిలుపునిచ్చారు. మంచిని, నిజాన్ని ముందే గట్టిగా చెప్పక పోతే, వైసీపీ వాళ్ల చెడునే విశ్వవ్యాప్తం చేస్తారని హెచ్చరించారు. మార్కెట్ యార్డులు, దేవస్థానం వంటి వారి కోసం మీరు పేర్లు ఇవ్వాలి. పార్టీ పదవులు మహానాడు లోపు పూర్తి చేయాలి. ఎమ్మెల్యేలు బహిరంగంగా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి. అనవసరమైన విషయాలు మాట్లాడొద్దు. మనం పొరపాటు మాట్లాడితే విపక్షం అవకాశంగా తీసుకొంటుంది. ఎమ్మెల్యేలకు, ప్రజలకు, కేడర్ కు మధ్య సమన్వయం పెరగాలి" అని చంద్రబాబు అన్నారు. వేసవి కాలంలో ప్రజలు అనారోగ్యం బారిన పడే కేసులపై మంత్రులు అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు చెప్పారు. సీనియర్లకు తన మైండ్ సెట్ ఎలా ఉంటుందో తెలుసన్నారు.



## సిఎం చంద్రబాబును కలిసిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి

**విజయవాడ. ఫిబ్రవరి 28.ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులైన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిశారు. వైష్ణవిని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తూ సీఆర్డీయే ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబును వైష్ణవి సచివాలయంలో శుక్రవారం కలిశారు. అతిచిన్న వయసులోనే అంబాసిడర్‌గా నియమితులైన వైష్ణవిని సీఎం అభినందించారు. రాష్ట్రాభివృద్ధిలో యువత పాలుపంచుకోవాలని, అలాంటి వారికి వైష్ణవి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. అమరావతి కోసం విరాళాలు సేకరించాలన్నది తన లక్ష్యమని వైష్ణవి సీఎంకు వివరించగా...యువతకు వైష్ణవి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అన్నారు.

# నీటిపారుదలకు భారీ కేటాయింపులు

**జిల్లాకు 812 కోట్లు కేటాయింపు - జిఎన్ఎస్ఎస్ ,పిబిసి పనులకే 618 కోట్ల నిధులు**

**- అన్నమయ్య ప్రాజెక్టుకు 10 లక్షలు - వెలిగల్లు, లోయర్ సగలేరుకు 20 లక్షలు**

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 28ప్రభాతవార్త** రాష్ట్ర బడ్జెట్లో జిల్లాలో రెండు ప్రాజెక్టులకు ప్రాణం పోశారు. 2021 వరదల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం దాదాపు పక్కన పెట్టినట్లేనని తెలుస్తోంది. ఎందుకంటే ఈ ప్రాజెక్టుకు కేవలం 10 లక్షలు మాత్రమే కేటాయించారు. జిల్లాలో నాలుగు 4. 50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే గాలేరు నగరి సుజల స్రవంతి పథకానికి బడ్జెట్లో 445 కోట్లు కేటాయించడం విశేషం. ఈ కేటాయింపులతో గాలేరు నగరి తొలిదశ పనులతో పాటు రెండో దశలో వివిధ ప్యాకేజీల పనులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు పులివెందుల బ్రాంచ్ కెనాల్ కు కూడా ప్రాధాన్యత ఇచ్చారు. పి బి సి కి 171 కోట్లు కేటాయించారు. ఈ కేటాయింపుతో మిగిలిన పనులు పూర్తయ్యే అవకాశం కనిపిస్తోంది. ప్రధాన ప్రాజెక్టుల తర్వాత మైలవరం ప్రాజెక్టుకు 2.47 కోట్లు కేటాయించారు. లోయర్ సగలేరు, వెలుగల్లు ప్రాజెక్టులకు 20 లక్షల చొప్పున బడ్జెట్లో నిధులు కేటాయించారు. బుగ్గ ప్రాజెక్టుకు ఒక రూపాయి కూడా మేజర్ హెడ్ లో కేటాయించకపోవడం గమనార్హం. ఈ ప్రాజెక్టుకు ఒక రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడం బడ్జెట్ కాపీని చూసిన ఆ ప్రాజెక్టు అధికారులు షాక్కు గురయ్యారు. ఇకపోతే అన్నమయ్య ప్రాజెక్టుకు కేవలం బడ్జెట్లో పది లక్షల రూపాయలు నిధులు కేటాయించారు. ఈ నిధులు కనీస నిర్వహణ కూడా సరిపోవు. అసలు విశేషమేమిటంటే ఈ ప్రాజెక్టు ఇన్వెస్టిగేషన్ పనులకు రూపాయి కూడా కేటాయించకపోవడం విశేషం. అన్నమయ్య ప్రాజెక్టు అధికారులు బడ్జెట్లో నిధుల కేటాయింపు కోసం ప్రతిపాదనలు భారీగానే పంపారు. మార్చి వరకు మాత్రమే ఐదు కోట్లు నిధులు కావాలని ప్రాజెక్ట్ ఈఈ రవి కిరణ్ రెడ్డి ప్రతిపాదనలు పంపారు. అంతేకాకుండా 2025



26 ఆర్థిక సంవత్సరానికి మరో 170 కోట్ల నిధులు అవసరమని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం నుంచి కేవలం 10 లక్షలు రావడానికి స్పష్టమైంది.

దీన్నిబట్టి చూస్తే ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టును ప్రాధాన్యత జాబితాలో తీసేసినట్లు స్పష్టంగా తెలుస్తోంది. అంతేకాకుండా అన్నమయ్య ప్రాజెక్టును చేజిక్కించుకున్న గుత్తేదారు సంస్థ పళ్ళు చేపట్టేందుకు మరల సమయం ఇవ్వాలని (ఈ వో టీ) కోరినట్టు తెలిసింది.

# బిసిలకు వెన్నుదన్నుగా నిలిచే బడ్జెట్: మంత్రి సవిత



**విజయవాడ.ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో అసెంబ్లీలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బీసీలకు వెన్నుదన్నుగా నిలిచే ఆర్థిక ప్రణాళికఅని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. రూ.వెయ్యి కోట్లతో ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బీసీలకు అత్యధిక కేటాయింపులు చేసిన బడ్జెట్ ఇదేనంటూ సీఎం చంద్రబాబుకు, మంత్రి పయ్యావుల కేశవ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రూ. 3,22,359 కోట్లు భారీ బడ్జెట్ ను మంత్రి పయ్యావుల ప్రవేశపెట్టారన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాల కోసం భారీ ఎత్తున నిధులు కేటాయించారన్నారు. పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు, తల్లికి వందనం పథకం అమలుకు 9,407 కోట్లు కేటాయించారన్నారు. వ్యవసాయానికి 48,340 కోట్లు కేటాయిస్తూ, రైతులతో పాటు బీసీలకూ బడ్జెట్ లో పెద్దపీట వేశారు. ముఖ్యంగా బీసీలకు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కేటాయింపులు చేశారన్నారు. ఉమ్మడి ఏపీలోనూ ఇంత పెద్ద మొత్తంలో బీసీలకు బడ్జెట్ కేటాయింపులు చేయలేదన్నారు.

గతేడాది రూ.39,007 కోట్లు కేటాయిస్తే, ఈ ఏడాది రూ.47,456 కోట్లు కేటాయించారని, గతేడాది కంటే 8,450 కోట్లు అదనమని తెలిపారు. రెండేళ్లలో రూ.86,464 కోట్లుప్రస్తుత బడ్జెట్ లో రూ.47,456 కోట్లు, గతేడాది రూ.39,007 కోట్లు...ఇలా రెండేళ్లలో రూ. 86,464.17 కోట్లు కేటాయించారని మంత్రి సవిత తెలిపారు. జగన్ 5 ఏళ్లలో బీసీలకు రూ.1,36,379 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం రెండేళ్లలోనే 86,464.17 కోట్లు బీసీల అభ్యున్నతికి వెచ్చిస్తోందన్నారు.

## సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ : డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ.ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక పద్దు అత్యంత సమర్ధవంతంగా రూపొందించారని, సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టంచేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందని వెల్లడించారు. బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉందన్నారు. ఈ బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టాలెక్కించే విధంగా ఉందన్నారు. సూపర్‌సిక్స్ హామీల అమలుకు తగిన కేటాయింపులు జరిపారని పవన్ కల్యాణ్ తెలిపారు. సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వ విధానాన్ని తెలియజేస్తుందన్నారు. తల్లికి వందనం పథకం, అన్నదాత సుఖీభవ పథకాల అమలుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని వివరించారు. గ్రామీణాభివృద్ధికి భారీ కేటాయింపులు ద్వారా పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకుంటాయని తెలిపారు. జల్‌జీవన్ మిషన్ పథకం పొడిగింపు ద్వారా రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వివరించారు.

## బడ్జెట్ అద్భుతంగా ఉంది

### మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ అద్భుతంగా ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎం చంద్రబాబు ప్రజల అకాంక్షలను బడ్జెట్‌లో పొందుపరిచారన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్‌లో కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారని చెప్పారు.

## రాష్టంలోని వృద్ధులకు చక్కటి ఊరడింపు మాట

### - మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని వృద్ధులకు చక్కటి ఊరడింపు మాట చెప్పింది. కూటమి ప్రభుత్వం. రాష్ట్రంలోని అనాథ వృద్ధుల సంరక్షణ కోసం 12 వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు బడ్జెట్ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యవుల కేశవ్ ప్రకటించారు. ఎవరి తోడు లేని అనాథ వృద్ధులకు అండగా నిలిచేందుకు కొత్తగా 12 వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించి ఇటీవలే కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనల మేరకు కేంద్రం రాష్ట్రంలోని పలుచోట్ల వృద్ధాశ్రమాల ఏర్పాటు చేసేందుకు అనుమతినిచ్చింది. ఏపీలో దేశ వ్యాప్తంగా మొత్తం 32 వృద్ధాశ్రమాలను కేంద్రం కేటాయించగా.. అందులో ఆంధ్రప్రదేశ్‌కు 12 వృద్ధాశ్రమాలను మంజూరు చేసింది. రాష్ట్రంలో తిరుపతి జిల్లాలో 4 వృద్ధాశ్రమాలు, వైఎస్సార్ జిల్లాలో 2 వృద్ధాశ్రమాలు, శ్రీసత్యసాయి, ఎన్టీఆర్ జిల్లా, పల్నాడు, మన్యం, పార్వతీపురం, అనకాపల్లి, కాకినాడలో ఒక్కో వృద్ధాశ్రమాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే, ఒక్కో వృద్ధాశ్రమం ఏర్పాటుకు అయ్యే ఖర్చు కోసం రూ. 25 లక్షలను కేంద్రం మంజూరు చేసింది.

# అభివృద్ధికి ఊతమిచ్చే బడ్జెట్

### తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పింఛన్లకు భారీ కేటాయింపులు: మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ 2025-26 బడ్జెట్ పట్ల రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి, సంక్షేమానికి ఊతమిచ్చేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు. ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలు లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు ప్రభుత్వ చిత్తశుద్ధికి అద్దం పడుతున్నాయని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పింఛన్లకు బడ్జెట్ కేటాయింపులు అభినందనీయమని కొనియాడారు. గతంలో సంక్షేమానికి నిధులు కేటాయించి ఇతర అవసరాలకు మళ్లించి బడుగు బలహీనర్గాలను దగా చేశారని మండిపడ్డారు. కానీ నేటి బడ్జెట్‌లో ప్రధానంగా బడుగు బలహీనర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. బడ్జెట్‌లో బీసీల కోసం చేసిన కేటాయింపులు కూటమి ప్రభుత్వం బీసీలకు ఏ స్థాయి ప్రాధాన్యం ఇస్తుందో మరోసారి నిరూపించారని తెలిపారు. బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు, ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు కేటాయించడం శుభపరిణామమన్నారు. గత ఐదేళ్లు బీసీ సంక్షేమాన్ని గాలికి వదిలేశారని వ్యాఖ్యలు చేశారు. చేతివృత్తుల వారికి అండగా నిలిచే ఆదరణ పథకాన్ని నిలిపివేసి బీసీలను అన్యాయం చేశారన్నారు. నేడు మళ్ళీ ఆదరణ పథకానికి బడ్జెట్ కేటాయించి, పథకాన్ని పునః ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. బీసీల అభివృద్ధికి దోహదం చేసేలా బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇచ్చిన ముఖ్య మంత్రికి రాష్ట్రం లోని బీసీలందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. పోలవరం, అమరావతి వంటి అభివృద్ధి, గృహ నిర్మాణం, రోడ్ల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయింపులు అభినందనీయమన్నారు.

సారా రహిత రాష్ట్రమే లక్ష్యంగా చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం కోసం కూడా ప్రత్యేకంగా నిధుల కేటాయింపు సంతోషంగా ఉందని అన్నారు. ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన

ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని విజన్ 2047లక్ష్యం వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తుందనే నమ్మకం పెరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు

# వేదోక్తంగా అవభృథోత్సవం

### - దుర్గమ్మ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు



రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌గోయల్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 28, ప్రభాత'వార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో శివరాత్రి ఉత్సవాల సంబరాలు శుక్రవారం వేదోక్తంగా అవ్రుథోత్సవం జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను పవిత్ర కృష్ణానది వద్దకు మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీసుకెళ్లి అక్కడ అవభృథోత్సవ్వా నిర్వహించారు.

అంతకు ముందుగా ఆలయంలో శివరాత్రి పూజాదికాలు జరిపారు. శివరాత్రి ఉత్సవాలకు పూర్ణాహుతి జరిపారు. అనంతరం ధాన్యకోటోత్సవం, వసంతోత్సవం జరిపారు. కార్యక్రమంలో ఆలయ ఇఓ కె రామచంద్రమోహన్, స్థానాచార్యులు శివప్రసాద్ శర్మ, డిప్యూటి ఇఓ రత్నరాజు, ఎఇఓ ఎం దుర్గారావు, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో**

ఏపి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌గోయల్ శుక్రవారం దుర్గమ్మవారిని దర్శించుకున్నారు.

ఆయనకు దుర్గమ్మవారి చిత్రపటంను ప్రసాదాలను, శేషవస్త్రాన్ని అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. అందజేస్తున్న దృశ్యం


## ఆరోగ్యం, వైద్య సేవలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### - వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్

**సచివాలయం,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** మొత్తం బడ్జెట్‌లో దాదాపు 6శాతం మేరకు 19,264కోట్లు ఆరోగ్యం మరియు వైద్య సేవలకు కేటాయించడం హర్షణీయమని మంత్రి సత్యకుమార్ తెలిపారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2023-24బడ్జెట్‌తో పోలిస్తే గణనీయమైన 29శాతం పెరుగుదల, గత సంవత్సరంతో పోలిస్తే అదనంగా రూ.430కోట్ల కేటాయింపు, ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం మరియు వైద్య మౌలిక సదుపాయాలను మెరుగు పరచడంపై దృష్టి. నీటి పారుదల ప్రాజెక్టులకు రూ.18,019కోట్లు కేటాయింపు, 2023-24బడ్జెట్ తో పోలిస్తే అదనంగా రూ.9,500కోట్లు. గత ప్రభుత్వం విస్మరించిన రైతులకు నీటి లభ్యత సమస్యను నిర్ధారించడానికి పెండింగ్‌లో ఉన్న నీటి పారుదల ప్రాజక్టులను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం ప్రభుత్వ లక్ష్యాలను నిర్దేశిస్తుంది. మూలధన వ్యయం కూడా గత సంవత్సరంతో పోలిస్తే రెట్టింపు కేటాయింపులు ఎన్డీయే ప్రభుత్వం చేసింది.

# సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం విస్మరించింది

### బడ్జెట్‌పై శాసనమండలి విపక్షనేత బొత్ససత్యనారాయణ



**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ నూతన ఆర్థిక ప్రణాళిక అబద్దాల కూర్పు అని శాసనమండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్ పై శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ స్పందించారు. బడ్జెట్ ఆత్మస్తుతి పర నిందలా ఉందని ఎద్దేవా చేశారు. పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ను పొగడటమే సరిపోయిందని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం విస్మరించిందని, మహిళలు, విద్యార్థులు, రైతుల కోసం చేసిన కేటాయింపులు అరకొరగా ఉన్నాయని బొత్స అన్నారు.

ఏపీ బడ్జెట్ పై శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ స్పందించారు. పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో చంద్రబాబు, లోకేశ్‌లను పొగడానికి ప్రాధాన్యతనిచ్చారన్నారు.. బడ్జెట్ ఆత్మస్తుతి పర నిందలా ఉందని ఎద్దేవా చేశారు. పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ను పొగడటమే సరిపోయిందని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలన్నీ ప్రభుత్వం విస్మరించిందని, మహిళలు, విద్యార్థులు, రైతుల కోసం చేసిన కేటాయింపులు అరకొరగా ఉన్నాయని బొత్స అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కూటమి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది.

1-03pg6exHMNWJQE.qxd:1-03pg6exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1



## దక్షిణాది నుంచి పశ్చిమ వెళ్లే 88 రైళ్ల వేగం పెంపు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త** దక్షిణాది నుంచి పశ్చిమ రాష్ట్రాలకు వెళ్లే 44జతల (88రైళ్లను) రైలు సర్వీసుల వేగాన్ని గంటకు 110నుంచి 130కి పెంచుతూ రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసింది. రాయలసీమ జిల్లాల మీదుగా గల ముంబై-చెన్నై-ముంబై ప్రధాన రైలు మార్గంలో ఇప్పటికే సదరన్ రైల్వే చెన్నై డివిజన్, చెన్నై-రేణిగుంట సెక్షన్‌లో 136కి.మీలతో పాటు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ రేణిగుంట-గుంతకల్లు-రాయచూరు-వాడి సెక్షన్‌లలోని 412కి.మీలు సెంట్రల్ రైల్వే షోలాపూర్, వాడి-షోలాపూర్-డోన్డ్ సెక్షన్‌లో తాజాగా అందు బాటులో వచ్చిన మరో 337కి.మీలు, వెరసి చెన్నై-డోన్డు మార్గంలో మొత్తం 1,012కి.మీలలో 88ప్రయాణికుల రైళ్లు గంటకు 130కి.మీల వేగంతో పరుగెడుతున్నాయి.

## నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషలో శిక్షణ

**విజయవాడ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ , ప్రైవేటు విద్యా సంస్థల్లో నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం కోర్సులు చదివే విద్యార్థులకు జర్మనీ, ఐరోపా దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ బీ సంస్థతో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో ఇరుపక్షాలు ఎంఓయూపై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్మనీ ఆసుపత్రుల్లో 3 లక్షల నర్సింగ్ ఉద్యోగుల కొరత ఉంది. అక్కడి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఈ శిక్షణ వల్లఏటా వెయ్యిమంది నిర్సంగ్ విద్యార్థులకు జర్మనీలో అత్యుత్తమ వేతన ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తాయి అని తెలిపారు. అనంతరం స్కిల్ బీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సహవ్యవస్థాపకులు వింజమూరి రవిచంద్ర గౌతమ్, సీఈఓ ఉజ్వల్ చౌహాన్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఇప్పటి వరకు 10వేల మందికి పైగా విదేశీ ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. జర్మనీ, పోలాండ్ హాంగేరీ, లిథువేనియా, లాట్వియా ఇతర తూర్పు ఐరోపా దేశాలకు తమ సంస్థ ద్వారా అభ్యర్థులను పంపిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలతోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లోని 4వేల మందికిపైగా నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## చంద్రగిరి పంచాయతీ ఇఒపై ఎసిబి కొరడా

### - ఎం.బుక్ ఎంట్రీకి రూ.50 వేలు డిమాండ్

**చంద్రగిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** చంద్రగిరి పంచాయతీ ఈఓ మహేశ్వరయ్యపై అవినీతి నిరోధకశాక (ఏసిబి) అధికారులు కొరఢాఝుళిపించారు. ఏసిబి అడిషినల్ ఎస్పీ విమల కుమారి అందించిన వివరాల మేరకు.. చిన్నగొట్టిగల్లుకు చెందిన కాంట్రాక్టర్ దినేష్ రెడ్డి చంద్రగిరిలో సచివాలయ భవనాన్ని నిర్మించాడు. ఇందుకు సంబంధించిన రూ.6 లక్షలు బిల్లుల మంజూరుకు ఎం.బుక్ ఎంట్రీ చేయడానికి పంచాయతీ ఈఓను సంప్రదించాడు. అయితే తనకు రూ.50 వేలు చెల్లించాలని కోరినట్లు బాధితుడు ఏసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై రెండు మూడు రోజులుగా ఏసిబి అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి బాధితుడికి అండగా నిలిచారు. ఆ మేరకు రూ.50 వేలు బాధితుడి ద్వారా పంచాయతీ ఈఓకు చెల్లించడానికి పంపించారు. పేరూరు వద్దగల ఓ అపార్ట్‌మెంట్ వద్ద ఈఓకు డబ్బులు అందిస్తుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు.

అక్కడి నుండి చంద్రగిరి పంచాయతీ కార్యాలయానికి తీసుకువచ్చి విచారణ జరిపారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు. చంద్రగిరి పంచాయతీ కార్యాలయంలో ఏసిబి అధికారులు దాడులు నిర్వహిస్తున్నట్లు పంచాయతీలో దావానంలా వ్యాపించింది.

# జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా నిలవాలి



### స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీ

### టిటిడి ఉద్యోగుల క్రీడాపోటీల్లో చైర్మన్ బిఆర్ నాయుడు

**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగులుజాతీయ, అంతర్జాతీయ క్రీడలలో విజేతలుగా నిలిచే స్థాయికి తయారుకావాలని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు కోరారు. టిటిడిలో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీ ద్వారా యువతకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఉద్యోగుల కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఉద్యోగుల సంక్షేమం వారి మానసిక వికాసం కోసం 1977 నుండి ప్రతి సంవత్సరం ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషమన్నారు. తిరుపతి టిటిడి పరిపాలన భవనం మైదానంలో శుక్రవారం ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలు ప్రారంభ మయ్యాయి. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, టిటిడి ఉద్యోగ సంఘాల నాయకులు డాక్టర్ తలారి రవి, డిఎల్ఒ వరప్రసాద్ రావు, విజిఓ సదాలక్ష్మి, డిప్యూ టీ ఇఒలు ఆనంద రాజు, దామోదరం, గోవింద రాజన్, దేవేంద్రబాబు, ఉద్యోగులతో కలిసి టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు పావురాలను, బెలూన్‌లను ఎగరవేసి క్రీడలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆటలపోటీలు నిర్వహించడం వల్ల ఉద్యోగులు శారీరకంగా ధృఢంగా ఉంటారన్నారు. వచ్చే ఏడాదికి యువతతో పటిష్ట బృందాలను తయారు చేయాలని సూచించారు. టిటిడి ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులను విశేష సేవలందిస్తున్న ఉద్యోగులు పనిఒత్తిడి, మానసిక ఒత్తిడి నియంత్రించడానికి క్రీడలు దోహదపడతా యన్నారు. ఉద్యోగుల సమిష్టి కృషితో శ్రీవారి బ్రహ్మోత్సవాలు, పద్మావతి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి, రథ సప్తమి విజయవంత మైందన్నారు. ప్రతిరోజు ఉద్యోగులు క్రీడలలో భాగస్వాములు కావాలని దీనిద్వారా క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వం పెరుగుతుందన్నారు. ఈ పోటీల్లో ప్రతిఒక్కరు పాల్గొనాలని, మొదటి స్థానం 2 వేలరూపాయలు, రెండవ స్థానం 1800 రరూపాయలు, మూడోస్థానం 1600 రూపాయల విలువైన బ్యాంక్ గిఫ్ట్ కార్డులు అందజేస్తామన్నారు. అదనపు ఇఒ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ టిటిడి ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వృత్తిలో మెరుగైన సేవలు అందించాలని కోరారు. టిటిడి లో ప్రతిఒక్కరూ ఒత్తిడిని నియంత్రించుకుని క్రీడా స్ఫూర్తితో భక్తులకు సేవలందించాలని సూచించారు. అంతకుముందు క్రీడాకారులైన ఉద్యోగుల టీంను పరిచయం చేసుకుని మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు.

## శ్రీకాళహస్తీశ్వరునికి, గణనాధుని పట్టువస్త్రాల బహూకరణ



కాణిపాకం దేవస్థాన తరపున పట్టు వస్త్రసాలను ఊరేగింపుగా తీసుకెలుతున్న ఆలయ ఈఓ పెంచల దంపతులు, అర్చకులు.

**కాణిపాకం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి దేవస్థానం తరపున శుక్రవారం పట్టు వస్త్రాలను సమర్పించారు. ప్రతిఏటా బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం దేవస్థానం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు బ్రహ్మోత్స వాల్లో భాగంగా కాణిపాకం దేవస్థానం తరపున శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. కాణిపాకం ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ దంపతులు, ఆలయ అధికారులు, అర్చకులు శ్రీకాళహస్తి చేరుకుని స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. పట్టువస్త్రాలను సమర్పించేందుకు శ్రీకాళహస్తి దేవస్థానంకు చేరుకున్న వీరికి ఆలయ ఈఓ బాపిరెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు మంగళవాయిద్యాల నడుమ పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువెళ్ళి ఆలయంలో అందజేశారు. వీటిని స్వామి, అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీకాళహస్తి డిప్యూటి ఈఓ ఎన్ఆర్.కృష్ణారెడ్డి,ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, కాణిపాకం ఆలయ సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు,అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించేందుకు వెళ్ళిన కాణిపాకం ఆలయ ఈఓ పెంచల కిషోర్ దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి శ్రీకాళహస్తి ఈఓ బాపిరెడ్డి, అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను, స్వామి, అమ్మవార్ల చిత్రపటాలను అందజేశారు.



సచివాలయంలోనిచైర్మన్ పేషీలో విలేకరులతో మాట్లాడుతున్న లంకా దినకర్

## ఆర్థిక అభివృద్ధి సుస్థిరతను బడ్జెట్‌లో చూపించారు

### -20సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్

**సచివాలయం,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** విద్య,వైద్య,వ్యవసాయం,అభివృద్ధి మరియు సామాజిక సంక్షేమ ప్రాధాన్యతతో వికసిత భారత్‌లో స్వర్ణాంధ్రను భాగస్వామ్యం చేసే బడ్జెట్‌లా ఉందని 20సూత్రాల అమలు చైర్మన్ లంక దినకర్ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విధ్వంసం ఆనవాళ్ళను చెరిపే స్వర్ణాంధ్ర సాధన పూర్తి స్థాయి తొలి బడ్జెట్ 2025-26ను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు.అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కళ్ళులాగా 3.22లక్షల కోట్ల రూపాయల బెడ్జెట్‌లో ప్రతిబింభించాయి. కేంద్రప్రభుత్వ సహకారంతో అమరావతి నిర్మాణం బడ్జెట్‌తో సంబంధం లేకుండా స్వయం వనరుల కల్పన ద్వారా పూర్తి అని చెప్పడం ద్వారా గత ప్రభుత్వం నిధులు లేవని చేసిన ప్రచారం తప్పని తేలింది.పోలవరం మొదటి దశ పూర్తి కి 6,705వేల కోట్లు అవసరమైన కేటాయింపులు బడ్జెట్‌లో చేయడం ద్వారా కేంద్రప్రభుత్వం నిధుల సద్వినియోగం స్పూర్తి ప్రతిబింభిస్తుంది.పోలవరం బనకచర్ల ద్వారా 2,800టిఎంసిల నీరు తరలిపు ప్రణాళికల ద్వారా రాష్ట్రంలో కరువుపోతుంది. ఎన్నికల హామీలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి విద్యార్థి తల్లికి 15వేలు, "తల్లికి వందనం" కోసం 9407కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

## భారత్‌కు పేటెంట్లు సాధించడంలో యువత కీలకం : రిటైర్డ్ ప్రొఫెసర్ పుల్లయ్య




రిటైర్డ్ ప్రొఫెసర్ పుల్లయ్యను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లాలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నేషనల్ సైన్స్‌డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ బోటని అసోషియేషన్ మాజీ అధ్యక్షులు, బోటనీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఆచార్య పుల్లయ్య ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య పుల్లయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి పుస్తకాలను చదవడం, రాయడం అలవాటుగా చేసుకోవాలని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ విపరీతంగా అభివృద్ధి చెందుతుందని ఈ అభివృద్ధికి యువత ముఖ్యంగా భాగస్వామ్యం వహించడం ఆనందంగా ఉంటుందని వారు తెలిపారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి అనేక మంది పరిశోధకులు దేశంలో మంచి స్థానంలో ఉన్నారని తెలిపారు. పేటెంట్లను సాధించడంలోనూ, భారతదేశాన్ని అగ్రగామిగా నిలపడంలోనూ యువత యొక్క ప్రాముఖ్యత ఎక్కువగా ఉందని వారు అభిప్రాయ పడ్డారు. రిజిస్ట్రార్ రమేష్‌బాబు మాట్లాడుతూ.. పుల్లయ్య చేసిన సేవలను కొనియాడారు. 150 పుస్తకాలను ప్రచురించడం చాలా గొప్ప విషయమని వారు తెలిపారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలగాలని శాస్త్ర డిపార్ట్‌మెంట్ సాంకేతిక రంగాలలో అగ్ర పదానికి చేరుకోవాలని వారు తెలిపారు. ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహా సివి.రామన్ జీవిత చరిత్ర గురించి వివరించారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా త్రిశూల స్నానం



**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న ప్రముఖ శైవాలయం కపిలేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఉదయం త్రిశూల స్నానంతో ముగిసాయి. ఉదయం 6.30 గంటలకు నటరాజస్వామి సూర్యప్రభ వాహనంపై అన్నారావు కూడలి వరకు వెళ్ళి ఆలయానికి చేరుకున్నారు. 9గంటలకు అర్చకులు శాస్త్రోక్తంగా త్రిశూల స్నానం నిర్వహించారు. సాయంత్రంధ్వజావరోహణంతో ఉత్సవాలు ముగింపునకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో టిటిడి అధికారులు, ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## సీమ మీదుగా హోలీ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త** రానున్న హోలీ పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ రాయలసీమ జిల్లాల మీదుగా ముంబై-కన్యాకుమారిల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ముంబై వీటి నుంచి కన్యాకుమారి వెళ్లే నెంబర్ 01005 ఎక్స్‌ప్రెస్ ఈ నెల (మార్చి) 10,17వ తేదీల్లో సోమవారం తెల్లవారుజామున (ఆదివారం అర్ధరాత్రి)12-20గంటలకు బయలుదేరి మంగళవారం మధ్యాహ్నం 12-15గంటలకు కన్యాకుమారి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కన్యాకుమారి నుండి ముంబై వెళ్లే నెంబర్ 01006ఎక్స్‌ప్రెస్ ఈ నెల (మార్చి) 11,18వ తేదీల్లో మంగళవారం మధ్యాహ్నం 2-15గంటలకు కన్యాకుమారి నుండి బయలుదేరి గురువారం తెల్లవారుజామున 4-15గంటలకు ముంబై చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో దాదర్,థానే, కళ్యాణ్,లోనవాల, పూణే, దోన్డ్, షోలాపూర్, కలబురిగి (గుల్బర్గా),వాడి, రాయచూరు, మంత్రాలయం, ఆదోని,గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప,రాజంపేట, రేణిగుంట, తిరుత్తణి, కాట్పాడి,వేలూరు కంటోన్మెంట్, తిరువణ్ణామలై, తిరుక్కోవిలూర్, విల్లుపురం, వృద్ధాచలం, అరియలూర్, తిరుచిరాపల్లి, డిండిగల్, కొడైకెనాల్, మదురై, విరుదునగర్, సాతూర్, కోవిల్పట్టి, తిరుణవేలి, వల్లియూరు, నాగర్ కోయిల్‌స్టేషన్లలో నిలుస్తాయి.

## సజావుగా సాగిన చక్రతీర్థ స్నానాలు

### - ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి



**శ్రీకాకుళం (జలుమూరు), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగం శ్రీమధుకేశ్వర స్వామి వారి త్రిశాల్ చక్రతీర్థ స్నానాల పుణ్యక్రతువు శుక్రవారం వంశధార నదిలో అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారి దర్శనం, స్నానాలు ఆచరించేందుకు వస్తారని ముందస్తు అంచనా మేరకు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ప్రత్యేక కార్యాచరణతో ప్రణాళిక ప్రకారం పటిష్ట భద్రత, కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య త్రిశాల్ చక్రతీర్థ స్నానాల పుణ్యక్రతువు వంశధార నదిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించామని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి శుక్రవారం ప్రకటన ద్వారా తెలిపారు. అశేష భక్తులు వస్తారని ముందస్తు అంచనా మేరకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం సత్ఫలితాలు ఇచ్చాయని పేర్కొన్నారు. స్పెషల్ పార్టీ సివిల్ పోలీసులు, రోప్ పార్టీ పోలీసులు బందోబస్తు మధ్య స్వామి వారి తిరువీధి ఆలయం నుంచి నదికి వెళ్తున్న సమయంలో జిల్లా ఎస్పీ ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ నందు సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా ఎప్పటికి అప్పుడు పరిస్థితి సమీక్షించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులకు తగు సూచనలు, సలహాలను ఇస్తు సమన్వయంతో స్వామి వారి పుణ్యస్నానాలు పూర్తయ్యేలా ఎస్పీ చర్యలు తీసుకున్నారు. స్వామి వారు స్నానాలు చేసే నదిలో నాలుగు వరుసల పటిష్ట బారికేడ్లును ఏర్పాటు చేసి భక్తులందరు పుణ్యస్నానాలు ఆచరించేలా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో చక్ర తీర్థ స్నానాలు పుణ్యక్రతువు ప్రసారాన్ని ఆలయం వద్ద ఏర్పాటు చేసారు.

## రాజంపేట ఎమ్మెల్యే అమర్‌నాధ్ రెడ్డికి మరో షాక్

### అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసిన అధికారులు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాధ్ రెడ్డి ప్రభుత్వ భూములను ఆక్రమించి కుటుంబ సభ్యుల పేర్లతో కలిసి రిజిస్ట్రర్ కూడ చేసుకున్న డాక్యుమెంట్లను రద్దు చేశారు. మూడు రోజుల క్రితం ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ పద్ధతుల్లో రెవెన్యూ వెబ్ ల్యాండ్‌లో నమోదు చేశారని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆదేశాలతో రెవెన్యూ వెబ్ ల్యాండ్ నుంచి తొలగించిన విశయం తెలిసిందే. తాజాగా పైన పేర్కొన్న భూములకు సంబంధించే రిజిస్ట్రేషన్ అధికారులు 2023లో 7డాక్యుమెంట్లను రిజిస్ట్రర్ చేశారు. వాటిలో మందపల్లె గ్రామ పొలంలోని సర్వేనెంబర్ 815/ 1లో 3.79ఎకరాలు(డాక్యుమెంట్ నెంబర్ 1767/ 2023), అలాగే 814/4 సర్వే నెంబర్ 5 ఎకరాలు(డాక్యుమెంట్ నెంబర్ 1768), ఆకేపాడు గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 56/8లో 5.68ఎకరాలు(డాక్యుమెంట్ 1769), సర్వే నెంబర్ 816/2లో 4.31ఎకరాలు(డాక్యుమెంట్ నెంబర్ 1770), సర్వే నెంబర్ 56/9లో 2.35ఎక రాలు(డాక్యుమెంట్ నెంబర్ 1771), మందపల్లె సర్వే నెంబర్ 814/3లో 4ఎకరాలు(డాక్యుమెంట్ నెంబర్ 1773), సర్వే నెంబర్ 815/2లో 5ఎకరాలు(డాక్యుమెంట్ నెంబర్ 1774) రిజిస్ట్రేషన్ చేశారు. ఇవన్నీ అక్రమ రిజిస్ట్రేషన్లే అని రెవెన్యూ అధికారుల విచారణలో తేలింది. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ పైన పేర్కొన డాక్యుమెంట్లను రద్దు చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు రాజంపేట తహసీల్దార్ పీర్ మున్నీ రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి పైన పేర్కొన్న 7డాక్యుమెంట్లను రద్దు చేసే ప్రక్రియను పూర్తి చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు అక్రమ భూముల రిజిస్ట్రేషన్ రద్దు చేసినట్లు నివేదిక పంపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించడమే కాకుండా ఆ భూములను అమర్‌నాధ్ రెడ్డి తన భార్యకు ఆయన సోదరుడు అనిల్‌కుమార్ రెడ్డి ఆయన భార్య సృజనకు అమ్మినట్లు రిజిస్ట్రేషన్ చేశారు.

### కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్య ఘనం కేటాయింపులు శూన్యం- పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

విజయవాడ, ఫిబ్రవరి28, ప్రభాతవార్తప్రతినిధి: కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్య ఘనం కేటాయింపులు శూన్యమంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు గుప్పించారు. అంతా అంకెల గారడి అని అభూత కల్పనగా చెప్పుకొచ్చారు. దశ దిశ లేని.. పస లేని బడ్జెట్ ఇది అంటూ వ్యాక్ష్యలు చేశారు. రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల అని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారంటూ మండిపడ్డారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారని అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కాదని.. ముంచే ప్రభుత్వం అని తొలి బడ్జెట్‌తనే నిరూపితం అయ్యిందని తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ అంటూ దుయ్యబట్టారు. అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనే అని అన్నారు. రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురుచూస్తుంటే రూ.11 వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటే.. కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయమన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే ..ముష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే అని అన్నారు.

## ఉత్పాదక రంగానికి కేటాయింపులు లేవు

### వైఎస్సార్సీ ఎమ్మెల్సీ కుంభా రవిబాబు

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పలువు వైకాంగ్రెస్ పార్టీశాసనసభ్యులు విరుచుకుని పడ్డారు.ఎమ్మెల్సీ అంకెలే తప్ప అభివృద్ధి కనిపించని బడ్జెట్ ఇదని కుంభా రవిబాబు ఆరోపించారు. బడ్జెట్ అనేది భవిష్యత్ తరానికి సంబంధించి ఆలోచనలతో కూడుకున్నదై ఉండాలి. ఏ రంగంలోనూ స్పష్టత లేకుండా కేవలం రూ.3.26 లక్షల కోట్లు అంటూ అంకెలను ప్రకటించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, వెనుకబడిన వర్గాలకు ఎక్కడా బడ్జెట్ కేటాయింపులు సక్రమంగా లేవు. మూలధన వ్యయం గురించి చాలా అస్పష్టంగా పొందుపరిచారు. ఉత్పాదక రంగంపై కేటాయింపులు జరిగితే దానివల్ల అభివృద్ధి సాధ్యమవుతుంది. బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ లోని డొల్లతనంపై ఖచ్చితంగా ప్రభుత్వంను నిలదీస్తాం. సామాన్య ప్రజానీకానికి ఈ బడ్జెట్ వల్ల ఒరిగేది లేదు. మాటలతో గారడీ చేసిన బడ్జెట్ ఇది. ఏ వర్గానికి ఎటువంటి ప్రయోజనం లేదు.

**మహిళలను వంచించిన కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్సీవరుదు కళ్యాణి,**

రాష్ట్ర బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసింది. ప్రజలను నిట్టనిలువునా మోసం చేశారు. గత బడ్జెట్ లోనూ దారుణంగా ప్రజలను మోసం చేశారు. పూర్తి స్థాయిలో ఈ బడ్జెట్ లో అయినా హామీల అమలుకు కేటాయింపులు చేస్తారని ప్రజలు ఆశగా ఎదురుచూశారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులను మోసం చేశారు. ఇది పేదల వ్యతిరేక బడ్జెట్. మహిళలకు సూపర్ సిక్స్ లో పెద్దపీట వేస్తున్నామని హామీలు ఇచ్చారు. నేడు బడ్జెట్ లో వాటికి సంబంధించిన కేటాయింపులు కనిపించడం లేదు. మేనిఫెస్టోలో పెట్టిన ఏ అంశాన్ని అమలు చేసే పరిస్థితి లేదు. మహాశక్తి పథకంపై ఎంతో గొప్పగా చెప్పుకున్నారు. ఈ పథకానికి తూట్లు పొడిచారు. సున్నావడ్డీ కింద పదిలక్షల రూపాయల వరకు రుణాలు ఇస్తామన్నారు. ఈ బడ్జెట్ ను చూస్తే రాష్ట్ర పాలన తిరోగమనంలోకి వెడుతోంది.

**సంక్షేమానికి కేటాయింపులు ఏవీ? : బొమ్మి ఇజ్రాయేల్, ఎమ్మెల్సీ**

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు గానూ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఏ మేరకు కేటాయింపులు చేసిందో ఈ బడ్జెట్ లో స్పష్టత ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి. ఆర్భాటంగా రూ.3.20 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వం అప్పులతో ముంచేసిందంటూ ఆరోపణల చేస్తున్నారు.

**ఉద్యోగులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం : పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ**

గత ఏడాది ఎన్నికల సందర్భంగా ఉద్యోగులు, నిరుద్యోగులను కూటమి పార్టీలు హామీలతో ఆకట్టుకున్నారు. 2019లో జగన్ గారు ఉద్యోగులకు 29 శాతం ఐఆర్ ప్రకటించారు. 23 శాతం పీఆర్సీని ఇచ్చారు. కూటమి ప్రభుత్వం మంచి ఐఆర్ ఇస్తామని, పీఆర్సీని అమలు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. ఈ బడ్జెట్ లో ఐఆర్ ప్రకటిస్తారు, పీఆర్సీ కోసం కమిటీ వేస్తారని అందరూ ఆశగా ఎదురుచూశారు. యింబర్స్ మెంట్ పెండింగ్ లో పెట్టారు. పరీక్షలు పూర్తవుతున్న నేపథ్యంలో బకాయిలు ఉన్నాయంటూ విద్యాసంస్థల యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. మార్చి 3వ తేదీన వీసీల బలవంతపు రాజీనామాలపై ఆధారాలు బయటపెడతాం రాష్ట్రంలో వీసీల రాజీనామాలపై మంత్రి నారా లోకేష్ కు ఆధారాలు ఇస్తామని చెప్పాం. పంతొమ్మిది మంది వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించారు. మూడో తేదీన అన్ని ఆధారాలను సమర్పించబోతున్నాం. వీసీలు ఇచ్చిన రాజీనామాల్లో ఏపీ ప్రభుత్వం నుంచి సూచనలు, ఉన్నత విద్యామండలి చైర్మన్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రాజీనామా చేస్తున్నట్లు రాశారు. బలవంతంగా చేయించారనేది దానిని బట్టి అర్థమవుతోంది. వీసీల వద్దకు వెళ్లి టీడీపీ గుండాలు బెదిరించి రాజీనామాలు చేయించారు. దీనికి సంబంధించిన వీడియోలను కూడా సమర్పిస్తాం. ఈ ఘటనలపై మీడియాలో వచ్చి కథనాలు, వీడియోలను కూడా అందచేస్తాం.

# భారత్, ఇయు మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

## యేడాది చివరి నుంచి అమలుకు ఒప్పందం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** ఐరోపా కూటమి భారత్‌ల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడిందని స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం ఈ ఏడాది చివరినాటికి అమలులోకి వచ్చే అవకాశం ఉందని ప్రధానిమోడీ అన్నారు. యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాం దర్‌లేయోన్‌తో హైదరాబాద్ హౌస్‌లో జరిగిన సమావేశం అనంతరం ప్రధాని మోడీ, ఉర్సులా ఇరువురు సంయుక్త ప్రకటన చేసారు. ఇరువైపులా ఫలవంతమైన అర్థవంతమైన చర్చలు జరిగాయని విభిన్న అంశాలపై కీలక సమగ్ర చర్చలు కొనసాగినట్లు తెలిపారు. పరస్పర ప్రయోజనాలు ఒనగూరే విధంగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఈ ఏడాది చివరినుంచి అమలు కావాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఐరోపా కూటమి, భారత్‌ల మధ్య జరిగిన చర్చల్లో అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. యూరోపియన్ యూనియన్ కమిషన్‌ప్రెసిడెంట్ కాలేజ్ ఆఫ్ కమిషనర్స్ పర్యటన అనుకోని విధంగా జరిగింది. అయితే ఇదేమీ మొదటిసారి పర్యటనకాదు. ఈసారి పర్యటనల్లో ఉర్సులా ప్రధాన మోడీ మధ్య సమగ్ర చర్చలు జరిగాయని ఇరుదేశాలు ప్రతిపాదించాయి. యూరోపియన్ యూనియన్ కమిషన్ మోడీ మూడోసారి పాలనలో మొదటిసారి పర్యటించింది. అందులోనూ భారత్ ఆహ్వానం మేరకు రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. రెండుదశాబ్దాల వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరువైపులా సహజసిద్ధమైన బంధంతో ముడిపడిందని ఇరువురు నేతలు ప్రకటించారు. నమ్మకం, ప్రజాస్వామ్య విలువలు రెండుదేశాల వ్యూహాత్మక బంధం పునాదుల్లోనే ఉందని, ప్రగతి, అభ్యున్నతికి రెండుదేశాలు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మంత్రుల స్థాయిలోనే 20 కీలక అంశాలపై చర్చలు జరిపారు. ప్రాంతీ, అంతర్జాతీయ అంశాలకు సంబంధించినవే ఎక్కువ ఉన్నాయి. కొన్ని నిర్ణయాలు రెండువైపులా భాగస్వామ్యాన్ని మరింత పటిష్టంచేస్తాయని అటు ఉర్సులా వాం డర్లేయన్, ఇటు ప్రధాని మోడీలు వెల్లడించారు. వాణిజ్యం, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, పెట్టుబడులు, సృజనాత్మక ఒరవడి, హరిత వృద్ధి, రక్షణ, నైపుణ్యాభివృద్ధి, మొబిలిటీ విభాగాలకు సంబంధించి బ్లూప్రింట్ రూపొందించామన్నారు. భారత్ యూరోపియన్ యూనియన్‌లు సంయుక్తగా హరిత హైడ్రోజెన్ ఫోరమ్ ఏర్పాటుతోపాటు ఆఫ్‌షోర్ పవన విద్యుత్ వాణిజ్య సదస్సును కూడా నిర్వహించాలని నిర్ణయించాయి. పెట్టుబడులను పెంచుకునేందుకు జిఐ ఒప్పందం కూడా జరిగింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్‌పరంగా వాల్యూచైన్‌ను మరింత వృద్ధి చేస్తున్నట్లు ప్రకటించారు. భారత్ మధ్యప్రాచ్య యూరోపియన్ ఎకనమిక్ కారిడార్(ఐఎంఇసి)ని వృద్ధిచేసేందుకు సంయుక్తకృషి జరపాలని అంగీకారం కుదిరింది. ప్రపంచ వాణిజ్యంలో ఈ కారిడార్ ఏర్పాటువల్ల సుస్థిర వృద్ధి సాధించగలమని అన్నారు. ప్రధానిమోడీ ఉర్సులా వాండర్‌లేయెన్ ప్రతినిధిబృందం స్థాయిలోను, ద్వైపాక్షిక చర్చలు కూడా పూర్తిచేసారు. రెండురోజుల పర్యటన కోసం ఉర్సులా ముందురోజే ఢిల్లీకి చేరుకున్న సంగతి తెలిసిందే.




# అసెంబ్లీలోకి రాకుండా అతిశీ కారు అడ్డగింత

## తీవ్ర నిరసనతో స్పీకర్‌కు లేఖ రాసిన ఢిల్లీ మాజీ సిఎం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మరోసారి ఢిల్లీలో ప్రతిపక్ష నాయకురాలు మాజీ సీఎం అతిశి మొర్లేనా ఆధ్వర్యంలో ఆప్ నేతలు నిరసనలు హోరెత్తించారు. అతిశి కారును అసెంబ్లీ ఆవరణలోనికి రానీయకుండా సమీపంలో నిలుపుదలచేయడంతో ఆమె తీవ్ర ఆగ్రహా వేశాలు వ్యక్తంచేసారు. మంగళవారం అసెంబ్లీలో సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తున్నారన్న ఆరోపణలపై 21 మంది ఆప్ ఎమ్మెల్యేలను సస్పెండ్‌చేసారు. అంబేద్కర్, భగత్‌సింగ్ చిత్రపటాలను తొలగించారంటూ తీవ్ర నిరసన వ్యక్తంచేసిన ఆప్ ఎమ్మెల్యేలను సభనుంచి బయటకు పంపించేసారు. మేం జైభీం నినాదాలుచేస్తే మార్షల్స్ చేత మమ్మల్ని బయటికి గెంటించారని అతిశి ఆరోపించారు. బిజెపికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కంటే ప్రధానిమోడీయే ఎక్కువ అని భావిస్తోందని ఆమె ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్‌గుప్తాకు పరుషపదజాలంతో లేఖను రాసారు. ప్రతిపక్షానికి స్పీకర్ తీరని అన్యాయంచేసారని ప్రజాస్వామ్య విలువలు పరిరక్షించాలంటూ ఆమె లేఖలో పేర్కొన్నారు. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ క్రమశిక్షణ చర్యలు అమలవుతున్నాయని, కేవలం ప్రతిపక్ష ఎమ్మెల్యేలే టార్గెట్‌గా పనిచేస్తున్నారరని, అదే అధికారపక్ష నేతలను వెనకేసుకువస్తున్నారని ఆరోపించారు. లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా ప్రసంగం సమయంలో బిజెపి ఎమ్మెల్యేలు మోడీ మోడీ అంటూ నినాదాలుచేసారని అప్పుడే విపక్ష ఎమ్మెల్యేలు జైభీం నినాదాలుచేసారని విపక్ష ఎమ్మెల్యేలను సస్పెండ్‌చేసి, తమ పార్టీ ఎమ్మెల్యేలకు వత్తాసుపలికారని ఆరోపించారు. అధికారపక్షాన్ని వెనకేసుకువస్తూ 21 మంది మా ఎమ్మెల్యేలనుమాత్రంమూడురోజులపాటుసస్పెండ్‌చేయడం బిజెపి విదానాలు, పోకడలను రుజువుచేస్తోందన్నారు. ఆప్ సస్పెండ్ అయిన ఎమ్మెల్యేలు మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శనకు దిగడంతో ఈ వివాదం మరింత ముదిరింది. గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపేందుకు వెళుతుంటే 200 మీటర్ల దూరంలోనే నిలిపివేసారని, ప్రజలిచ్చిన తీర్పునకు, ప్రజాస్వామ్య విలువలను అవమానించే విధంగా స్పీకర్, ఢిల్లీప్రభుత్వ చర్యలున్నాయన్నారు. స్పీకర్ అంటే అసెంబ్లీకి గార్డియన్ వంటి వారని ఎమ్మెల్యేలందరికీ సమాన న్యాయంచేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై స్పీకర్‌కూడా స్పందించి అతిశికి జవాబిచ్చారు. మీ ఎమ్మెల్యేలు నిర్మాణాత్మక చర్చల్లో పాల్గొనేటట్లు మీరు కృషిచేయాలనిసూచించారు. విధ్వంసక చర్యలకు పాల్పడకుండా సభా కార్యకలాపాలకు అంతరాయం కలుగకుండా నిర్మాణాత్మక చర్చలకు ముందుకురావాలని ఆదిశగా మీ ఎమ్మెల్యేలను చైతన్యపరచాలంటూ స్పీకర్ మాజీ సీఎంకు జవాబిచ్చారు.

# ఆర్థిక రికవరీ కోసం దేవాలయాల ట్రస్టు బోర్డుల నుంచి నిధుల సాయం

## హిమాచల్‌లోని సుఖు ప్రభుత్వం నోటిఫికేషన్



**సిమ్లా, ఫిబ్రవరి 28:** హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడేందుకు కొత్త దారులు అన్వేషిస్తోంది. వరుసవెంబడి కొండ చరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు వచ్చి రాష్ట్రాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసాయి. దీనితో ఆర్థిక సమస్యలనుంచి బయటపడేందుకు కూడా దేవాలయాలు కొంత ఆర్థికనిధులు అందచేయాలని, కొన్ని కీలక ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు హిందూ దేవాలయాలు నిధులు అందించాలని కోరింది. ఈ చర్యలపై మాజీ సీఎం జైరామ్ ఠాకూర్ తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. గతంలో ఏ ఒక్క ప్రభుత్వం కూడా ఇలాంటి చర్యలకు పాల్పడలేదని, దేవాలయ ట్రస్టుల నిధులను బడ్జెట్‌లో ఉన్న పథకాలకు వినియోగించడం ఆమోదనీయం కాదని, రెగ్యులర్‌గా ప్రభుత్వ ఖర్చులకు దేవాలయ నిధులు వాడటం అనేది హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టాన్ని అనుకూలంగా మలుచుకోవడమేనని ఆయన ఆరోపించారు. గతనెల 29వ తేదీ రాష్ట్ర సామాజిక సాధికారత విభాగం కొన్ని వితరణ కార్యకలాపాలు, సంక్షేమ పథకాలకుగాను దేవాలయాలు తమ ట్రస్టు బోర్డులనుంచి నిధులు అందించాలని కోరుతూ నోటిఫికేషన్ జారీచేసింది. ముఖ్యమంత్రి సుఖ్ ఆశ్రయ్, ముఖ్యమంత్రి సుఖ్ శిక్షా యోజన పథకాలను ట్రస్టుబోర్డులునిధులు అందించాలని కోరింది. హిమాచల్‌ప్రదేశ్ హిందూ ప్రభుత్వ ఆధ్మాతిక సంస్థల ఛారిటబుల్ ఎండోమెంట్ చట్టం పరిధిలోనే ఉందని అందువల్ల నిధులు అందించాలని నోటిఫికేషన్ జారీచేసారు. ఈ విరాళాలను ముందు దేవాలయ ట్రస్టుబోర్డులు ఆమోదం తెలపాలి. ట్రస్టులు అనుసరించే చట్టాలకు లోబడే ఈ నిధులు అందచేత ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. కొవిడ్ వంటి విపత్తుల సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందించడం అంటే అది ఆమోదనీయమేనని ఇలా సంక్షేమపథకాలకు నిధులు అందించాలనికోరడం సనాతన ధర్మానికి విరుద్ధమని ఆ సిద్ధాంతాలను అవమానిం చడమేనని మాజీసీఎం అన్నారు. హిమా చల్‌ప్రదేశ్ రాష్ట్ర చీఫ్ ప్రతిభాసింగ్ తీవ్రస్థాయిలో జైరామ్‌ఠాకూర్ వ్యాఖ్యలను తిప్పికొట్టారు. ఒకమంచి ఉద్దేశ్యంతో మా ప్రభుత్వం పథకాలు చేపట్టిందని ప్రజలనుంచి కూడా అవసరమైతే విరాళాలు తీసుకుంటామని కేవలం దేవాలయాలకే పరిమితం కాదని ఆమె చెప్పారు. ఆర్థికవనరులులేని చిన్నారులకు మద్దతుగా వారికి విద్యాబుద్ధులు నేర్పించేందుకే ఈ చర్యలు చేపట్టామని చిన్నారుల సంక్షేమానికి ఎవ్వరైనా నిధులు అందించవచ్చున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని రెవెన్యూ మంత్రి జగత్‌సింగ్ నేగి సమర్థించారు. ఇదేమీ చెడు సాంప్రదాయం కాదని ఆయన మాజీ సీఎం వ్యాఖ్యలను కొట్టిపారేసారు. ప్రకృతి వైపరీత్యాల్లో కాలిబారి మందిర్ 25 లక్షల రూపాయల విరాళం2020లోనే అందించిందని గుర్తుచేసారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సుకు నిర్వహించిన కేబినెట్ సమావేశంలో జీతాలు, టిఎడిఎలు రెండు నెలలపాటు తీసుకోకూడదని నిర్ణయించారు. ఇది కేవలం చిన్న మొత్తమే అయినా ఇదే స్ఫూర్తిగా మరిన్ని రావచ్చుని ఎమ్మెల్యేలు కూడా ఇలాగే నిర్ణయం తీసుకోవాలని సీఎం సుకు కోరారు.

# యుఎస్‌ను కుదిపేసిన సెక్స్ కుంభకోణంలో..మరో లిస్ట్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణాన్ని ట్రంప్ సర్కారు మరోసారి తెరపైకి తెచ్చింది. ప్రముఖ పెట్టుబడిదారుడు జెఫ్రీ ఎప్‌స్టీన్ పాల్పడిన ఈ దారుణానికి సంబంధించిన కీలక పత్రాలను ఆ దేశ జస్టిస్ డిపార్ట్‌మెంట్ విడుదల చేసింది. దీనికి 'ది ఎప్‌స్టీన్ ఫైల్స్ : ఫేజ్ 1' అని పేరు పెట్టింది. ఇప్పటికే పలు విడతలుగా ఈ కుంభకోణంలోని ఫైల్స్ బహిర్గతం అయ్యాయి. తాజాగా వెల్లడైన వాటిలో కొన్ని కొత్త అంశాలున్నాయి. కాంటాక్ట్ లిస్ట్ జాబితా, ఫ్లైట్ లాగ్ సమాచారం, అతడికి వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలు ఉన్నాయి. తాజా జాబితాల్లో ఇంగ్లిష్ రాక్‌బ్యాండ్ రోలింగ్ స్టోన్ సభ్యుడు మైక్ జాగర్, ప్రముఖ పాప్ గాయకుడు మైఖేల్ జాక్సన్, యాక్టర్ అలెక్ బాల్డ్‌విన్, అమెరికా ఆరోగ్య శాఖ మంత్రి ఆర్‌ఎఫ్ కెన్నడీ జూనియర్ తల్లి ఎథెల్ కెన్నడీ, న్యూయార్క్ మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమో, సూపర్ మోడల్ నవోమీ క్యాంప్‌బెల్ వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. ఇక కెన్నడీ కుటుంబానికి చెందిన కెర్రీ టెడ్, డొనాల్డ్ ట్రంప్ మాజీ భార్య ఇవాన ట్రంప్, కుమార్తె ఇవాంక ట్రంప్ పేర్లు కూడా ఉన్నాయి. వీరంతా ఎప్‌స్టీన్ కస్టమర్లు కాదని కాంటాక్ట్ లిస్ట్‌లోని పేర్ల జాబితాగా అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు ఎప్‌స్టీన్ వినియోగించే ప్రైవేట్ జెట్ 'లోలితా ఎక్స్‌ప్రెస్' ఫ్లైట్ లాగ్ జాబితాను బహిర్గతం చేసింది. వీటిల్లో అన్ని పేర్లు గతంలో లీకైన వాటిల్లో ఉన్నాయి.



**కుంభకోణం ఇదీ:** ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం అగ్రరాజ్యాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. పేద, మధ్యతరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం ఆశ చూపించి ఫ్లోరిడా, న్యూయార్క్, వర్జిన్ ఐలాండ్స్, మెక్సికోల్లోని నివాసాలకు పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడనేది ప్రధాన ఆరోపణ. బాధితురాలికి కొంత డబ్బు ఇచ్చి, మరో యువతిని ఆ బంగ్లాకు తెస్తే ఇంకొంత కమీషన్ ఇస్తానని ఆశ చూపేవాడిన అప్పట్లో బయటపడింది. దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఈ చీకటి వ్యవహారం 2005లో బట్టబయలైంది. నిందితుడిని అప్పుడు అరెస్టు చేసి కొన్ని నెలలు జైల్లో ఉంచారు. 2019లో 'మీ టూ' ఉద్యమం సమయంలో మరోసారి ఎప్‌స్టీన్‌పై ఆరోపణలు రావడంతో అతడిని అరెస్టు చేశారు. అదే యేడాది ఆగస్టులో అతడు జైల్లోనే అనుమానాస్పద స్థితిలో మరణించాడు. అది ఆత్మహత్యగా పోలీసులు తేల్చారు. ఎప్‌స్టీన్ మాజీ స్నేహితురాలు మాక్స్‌వెల్ ఈ దారుణాలకు సహకరించడంతో ఆమె ఇదివరకే 20 యేళ్ల జైలు శిక్షపడింది.



# సిద్దరామయ్యకూ 'శీష్‌మహల్'!

## ప్రజాధనం దుర్వినియోగమంటూ బిజెపి ఆరోపణలు!

**బెంగళూరు, ఫిబ్రవరి 28:** ఇప్పటికే ముడా స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరో వివాదంలో ఇరుక్కున్నారు. ఆయన అధికారిక నివాసాన్ని 'శీష్ మహల్' తరహాలో పునరుద్ధరించడానికి ప్రజా పనుల విభాగం దాదాపు రూ.2.6 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఒకవైపు ప్రభుత్వం వద్ద నిధులు లేవని పేర్కొంటూ మరో వైపు అధికారులు అనవసర ఖర్చులు చేస్తున్నారని బిజెపి ఎమ్మెల్యే ఉదయ్ గరుడాచార్ విమర్శించారు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన మిగతా పనులు పూర్తిచేసిన తర్వాత ముఖ్యమంత్రి తన సొంత పనులు చేసుకోవడంపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ నిధులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం వాటిని ఇతర ప్రయోజనాలకు మరలిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇదేవిధంగా వ్యవహరిస్తే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం అధికారిక భవనం పునరుద్ధరణలో భాగంగా రూ.1.7కోట్లను హెల్పర్ రూమ్‌లు, ఇతర నిర్మాణాలకు కేటాయించగా, రూ.89 లక్షలను ఎలక్ట్రికల్ అప్‌గ్రేడ్, ఎయిర్‌కండిషనింగ్ మొదలైన సదుపాయాల కోసం వినియోగించినట్లు ఆర్థిక శాఖ నుంచి నివేదికలు వెలువడడంతో ప్రతిపక్ష నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ భూముల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడినట్లు కర్ణాటక సిఎం సిద్ధరామయ్య ఇప్పటికే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యమంత్రి, ఆయన సతీమణి పార్వతి, బావమరిది మల్లికార్జునపై కేసులు నమోదు కావటం, లోకాయుక్త ఎస్‌పి టి.జె.ఉద్దేశ్ నేతృత్వంలో విచారణ ప్రారంభమైంది. అయితే తాజాగా దీనిపై విచారణ జరిపిన లోకాయుక్త పోలీసులు ఆయనకు వ్యతిరేకంగా ఆధారాల్లేవని పేర్కొన్నారు.

# ఉగ్రవాద సంస్థలు హమాస్, లష్కరే గ్రూప్‌లకు యుఎస్ ఎయిడ్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసాయం అందించే యుఎస్ ఎయిడ్ ద్వారా వృథా ఖర్చులు ఎక్కువవుతున్నాయని, అది నేరగాళ్ల సంస్థ అని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వేలమంది యుఎస్ ఎయిడ్ ఉద్యోగులపై ట్రంప్ వేటు వేశారు. అయితే యుఎస్ ఎయిడ్ ఫెడరల్ ఉద్యోగులపై హౌస్ కమిటీ విచారణ సందర్భంగా సమర్పించిన నివేదికలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసినప్పటి నుంచి ఇప్పటివరకు యుఎస్‌ఎయిడ్ నుంచి ఆ ఉగ్రవాద సంస్థకు 2 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం అందినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పాలనలో ఈ నిధులు కేటాయించినట్లు వెల్లడించింది. ఈ సంస్థ నుంచి భారత్ వ్యతిరేకి, యుఎస్ ఉగ్ర సంస్థగా ముద్ర వేసిన ఫలా ఎ ఇన్సానియత్ ఫౌండేషన్‌కు (ఎఫ్ఐఎఫ్) సైతం నిధులు వెళ్లాయని.. ఇది పాకిస్థాన్‌లోని లష్కరే తోయిబా కోసం పనిచేసే ఓ విభాగమని నివేదికలు వెల్లడించాయి. 26/11 ముంబయి ఉగ్రదాడి సహా దేశవ్యాప్తంగా పలు ఉగ్రదాడులకు ఎల్‌టిఇ బాధ్యత బాధ్యత వహించిన విషయం తెలిసిందే. వీటిపై అగ్రదేశం నిషేధం విధించినప్పటికీ యుఎస్‌ఎయిడ్ ఈ సంస్థలకు నిధులు సమకూరుస్తుండడం గమనార్హం. యుఎస్‌ఎయిడ్‌కు మిషిగాన్‌లోని ఇస్లామిస్ట్ స్వచ్ఛంద సంస్థ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ రిలీఫ్ అండ్ డెవలప్‌మెంట్ (హెచ్‌హెచ్‌ఆర్‌డి)తో సంబంధాలు ఉన్నాయని దీని ద్వారా ఉగ్రవాద సంస్థ ఎఫ్ఐఎఫ్ సహా పలు జిహాదీ సంస్థలకు నిధులు మంజూరు చేసిందని మిడిల్ ఈస్ట్ నిపుణుడు అమ్జద్ తాహా వెల్లడించారు.




డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఖర్చులను తగ్గించడానికి పనిచేస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ అనేకమంది ఉద్యోగులను తొలగించింది. అయితే యుఎస్‌ఎయిడ్ ద్వారా అనవసర వృథా ఖర్చులు పెరుగుతున్నాయని మస్క్ ఆరోపించగా ఆయన వ్యాఖ్యలను ట్రంప్ సమర్థించారు. యుఎస్ ఎయిడ్ ద్వారా ప్రపంచ దేశాలకు అమెరికా అందిస్తున్న సాయాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

# నా చావుతోనైనా మగాళ్లగురించి పట్టించుకోండి!

## కదిలించిన టిసిఎస్ టెక్కీ ఆత్మహత్యకు ముందు విడియో



**ఆగ్రా(యుపి),ఫిబ్రవరి28:** వివాహ వ్యవస్థలో దాంపత్య జీవితంలో భార్యాభర్తల్లో తప్పులన్నీ భర్తలవైపే చూపిస్తున్నారని, మగాళ్లగురించికూడా ఈ వ్యవస్థ పట్టించుకోవాలని టిసిఎస్ టెక్కీ ఆత్మహత్యచేసుకుంటూ రూపొందించిన విడియోలో వెల్లడించడం సంచలనం కలిగించింది. మానవ్ శర్మ అనే ఈ టిసిఎస్ ఉద్యోగి తన ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈనెల 24వ తేదీనే ఈ సంఘటన జరిగింది. ఆ తర్వాత శర్మ సోదరి మానవ్‌శర్మ ఫోన్‌నుంచి విడియోను గుర్తించి వాటిని పోలీసులకు పంపించి ఫిర్యాదుచేసింది. తనపై తన భార్య అమానవీయంగా వ్యవహరించిందని, తన భార్యవల్లనే చనిపోతున్నానని పేర్కొంటూ విడియో చిత్రీకరిస్తూ ఆత్మహత్యఉ పాల్పడ్డాడు. ఏడునిమిషాల విడియోలు తన బాధతలన్నింటినీ చెప్పుకున్నాడు. తన భార్య వేరొకరితో రొమాన్స్ చేస్తోందని, ఇది ఎంతమాత్రం సహించలేక పోయానని అధికారులకు ఈ విడియోలోనే వాంగ్మూలం ఇస్తున్నానని చెప్పాడు. చట్టాలు మగాళ్లను కూడా రక్షించేందుకు పూనుకోవాలని ప్రాధేయపడినట్లు కనిపిస్తోంది. సమయం అందరికీ వస్తుంది అప్పుడు ఎవ్వరూ మగాళ్లని విమర్శించలేరని ఆ విడియోలో గద్గద స్వరంతో చెపుతున్నట్లు ఉంది. నాభార్య వేరొకరితో ఉంది కానీ నేనేం చేయను. నేను చనిపోవడం తప్ప మరేం చేయాలి అంటూ వ్యాఖ్యలు చేసాడు. నేను పోతున్నా కనీసం మగాళ్లగురించి ఇప్పటి నుంచయినా పట్టించుకోండి అంటూ విడియోను ఫోన్‌లో రికార్డు చేసి చనిపోయినట్లు తేలింది. రానురాను మగాళ్లందరూ ఏకాకులుగా మారిపోతున్నారని, నేను వెళ్లిన తర్వాత అయినా మగాళ్ల సంక్షేమం పట్టించుకుంటారని ఆశిస్తున్నా, అసలు నేను ఇప్పటికే ఆత్మహత్య చేసుకుని ఉండాల్సింది అంటూ బాధను వెళ్లగక్కాడు. అయితే భర్త చేసిన ఆరోపణలపై శర్మ భార్య నికిత అవన్నీ నిజం కాదని కొట్టివేసింది. తనను తాగివచ్చి తరచూ కొట్టేవాడని, హింసించేవాడని, అత్తమామలకు కూడా చెప్పానని, ఆయన సోదరికి కూడా వివరించానని అయినా పరిస్థితుల్లో మార్పులేదని వెల్లడించింది. తనను కొట్టి హింసించి మా తల్లితండ్రుల వద్ద వదిలేసి వెళ్లాడని ఆయన ఆత్మహతకు తాను కారణం కాదంటూ మరో విడియోలో పేర్కొంది. పోలీసులు మాత్రం శర్మ సోదరి అందించిన విడియో ఆధారంగా నికితపై కేసులు నమోదు చేసారు. ఇరువైపులా సమగ్ర దర్యాప్తు జరుపుతామని ప్రకటించారు.

# బంగ్లాదేశ్ పాఠ్యాంశాల్లో మార్పులు

## ఇందిరాగాంధీ ఫొటో తీసేసి.. భారత్ పాత్ర తగ్గింపు



**ఢాకా, ఫిబ్రవరి 28:** రానున్న విద్యా సంవత్సరానికి గానూ పాఠశాల విద్య పాఠ్యాంశాల్లో కీలక మార్పులు చేసింది బంగ్లాదేశ్ నేషనల్ కరికులమ్ అండ్ టెక్స్ట్‌బుక్ బోర్డు. అన్ని పాఠ్య పుస్తకాల్లో నుంచి మాజీ ప్రధాని షేక్ హసీనా అనే పేరును పూర్తిగా తొలగించింది. దీంతోపాటు బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్, భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రాలను కూడా తొలగించడం చర్చనీయాంశమైంది. అంతేగాక, బంగ్లా స్వాతంత్ర్య ఉద్యమంలో భారత్ పాత్రను తగ్గిస్తూ కొత్త పుస్తకాల్లో మార్పులు చేయడం గమనార్హం. 1972 ఫిబ్రవరి 6న కోల్‌కతా ర్యాలీలో అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీ, ముజిబుర్ రెహమాన్ పాల్గొని ప్రసంగించారు. ఆ తర్వాత అదే యేడాది మార్చిలో ఇందిర ఢాకాలో పర్యటించారు. ఈ రెండు సంఘటనలకు సంబంధించి ఫొటోలు ఇప్పటివరకు చరిత్ర పుస్తకాల్లో ఉండగా.. సవరించిన పాఠ్యాంశాల్లో వీటిని తొలగించారు. అయితే 1971 నాటి యుద్ధంలో భారత ఆర్మీ, ముక్తివాహిని పాల్గొన్న అంశాలు, ఆ యేడాది డిసెంబరు 16న పాక్ సైన్యం లొంగిపోయిన దృశ్యాలను కొత్త సిలబస్‌లో కొనసాగించారు.

ఇక, బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం రావడానికి భారత్ కారణమంటూ గతంలో దేశ చరిత్రలో పేర్కొన్నారు. తాజా సవరణల్లో ఈ అంశాన్ని మార్చారు. తొలుత భూటాన్ తమకు సాయం చేసినట్లు పేర్కొన్నారు. అంతకుముందు అన్ని పాఠ్యపుస్తకాల వెనక పేజీలో మాజీ ప్రధాని షేక్ హసీనా సందేశం ఉండగా.. కొత్త పుస్తకాల్లో దాన్ని తొలగించారు. ఆమె తండ్రి రెహమాన్ నాయకత్వాన్ని కీర్తిస్తూ రాసిన అంశాలను కూడా తగ్గించారు. దాని స్థానంలో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఇతర రాజకీయ నేతల ప్రస్తావనను చేర్చారు.

తాజా సవరణలతో ప్రైమరీ, సెకండరీ, ఉన్నత విద్యకు సంబంధించిన 441 పుస్తకాల్లో మార్పులు చేయాల్సివస్తోంది. 2025 విద్యా సంవత్సరానికి గానూ 40 కోట్లకుపైగా కొత్త పుస్తకాలను ముద్రించనున్నట్లు తాత్కాలిక ప్రభుత్వంలోని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. దీనిపై ఎన్‌సిటిబి ఛైర్‌పర్సన్ రీజుల్ హసన్ మాట్లాడుతూ.. 2012 కరికులమ్ ఫ్రేమ్‌వర్క్‌కు అనుగుణంగా సవరణలు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మార్పులు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.

# ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన మంచు చరియలు

## 41 మందికిపైగా చిక్కుకున్న కార్మికులు

**డెహ్రాడూన్, ఫిబ్రవరి 28:** ఉత్తరాఖండ్‌లో పెను ప్రమాదం జరిగింది. కొన్నిరోజులుగా భారీగా మం చుకురుస్తుండటంతో శుక్రవారం ఉదయం మంచు చరియలు విరిగిపడ్డాయి. వాటికింద పదుల సంఖ్యలో కార్మికులు చిక్కుకుపోయారు. బద్రీనాథ్‌ధామ్‌లోని జాతీయ హైవేపై ఈ దుర్ఘటన జరిగింది. పోలీసులు, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ సిబ్బందిఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. కార్మికులు అక్కడ రోడ్డునిర్మాణపనులు చేస్తుండగాప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బద్రీనాథ్‌కు సమీపంలో ఉన్న మనా గ్రామంలోని బిఆర్ఓ క్యాంప్‌కు సమీపంలోనే ఈదుర్ఘటన జరిగింది. మొత్తం 57 మంది కార్మికులు మంచు చరియల కింద చిక్కుకుపోయినట్లు బిఆర్ఓ ఈఈ సిఆర్‌మీనా తెలిపారు. వారిలో 16 మందిని రక్షించి క్యాంప్‌కు తరలించారు. వీరిలోనలుగురిపరిస్థితి విషమంగా ఉంది. మిగిలిన 41 మంది కోసం గాలింపుచర్యలు కొనసాగుతున్నాయి. ఘటనా స్థలంలో అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచామని మంచు దట్టంగా కురుస్తుండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతున్నట్లు బిఆర్ఓ అధికారులు వెల్లడించారు. ఈప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి స్పందించారు. సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయని, కార్మికులను సత్వరమే రక్షిస్తామన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్‌తోపాటు ఆర్మీకూడా రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టింది. ఘటన జరిగిన మనా గ్రామం బద్రీనాథ్‌కు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోనే ఉందని, భారత టిబెట్ సరిహద్దును ఆనుకుని సముద్రమట్టానికి 3200మీటర్ల ఎత్తులో ఉందని బిఆర్ఓ అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే శుక్రవారం అర్ధరాత్రివరకూ 20 సెంటీమీటర్లమేర భారీ వర్షం కురుస్తుందని వాతావరణశాఖ హెచ్చరించింది.



# మూడురాష్ట్రాల్లో వర్షంలా కురుస్తున్న మంచు


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** దేశంలోని మూడు రాష్ట్రాల్లో భారీగా మంచుకురుస్తోంది. జమ్ము కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మంచు తీవ్రంగా కురుస్తున్నది. ఉష్ణోగ్ర తలు కనిష్ట స్థాయికి పడిపోయాయి. అక్కడ రోడ్లన్నీ శ్వేత వర్ణాన్ని తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా హిమపాతం పేరుకుపోవడంతో అధికారులు రహదారులన్నింటినీ మూసివేసారు. జమ్ముకాశ్మీర్‌లో చాలాప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. అప్రమత్తమైన అధికారులు జమ్ముశ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేసారు. ఉద్దంపూర్‌వద్ద రహ దారిపై భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ అధి కారులు రోడ్లపై పేరుకు పోయిన మంచును తొలగిస్తున్నారు. హిమాచల్‌ప్రదేశలోని లేహ్, స్పిటి సహ పలుప్రాంతాల్లో నిరంతరం మంచువర్షంగా కురుస్తోంది. దీనితో ఇళ్లు వాహ నాలు రోడ్లు చెట్లపై దట్టంగా మంచుపేరుకపోయింది. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో తాజాగా వర్షం కురిసింది.

# 3వ త్రైమాసికంలో తగ్గిన జిడిపి వృద్ధి

## భారత్ ఆర్థికవృద్ధి 6.2% మాత్రమే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** భారత్ ఆర్థికవృద్ధి మూడో త్రైమాసికంలో 6.2శాతానికి తగ్గింది. 2024-25 ఆర్థికసంవత్సరంలో ఉత్పత్తి, మైనింగ్ రంగాల్లో పనితీరు మందగించడంవల్లనే మూడో త్రైమాసికంలో వృద్ధి మందగించిందని కేంద్ర అర్థగణాంకశాఖ ప్రకటించింది. అంతకుముందు ఏడాది ఇదే త్రైమాసికంలో 9.5శాతం ఆర్థిక వృద్ధిని సాధించింది. భారత ఆర్థికవృద్ధి జులై సెప్టెంబరుత్రైమాసికంలో 5.6శాతంగా ఉన్నట్లు తేలింది. అర్థగణాంకశాఖ రెండో ముందస్తు అంచనాల్లో దేశ ఆర్థికవృద్ధి 2024-25 సంవత్సరంలో 6.5శాతం ఉంటుందని అంచనా వేసింది. అంతేకాకుండా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్థికవృద్ధి పరంగా తొలివిడత వేసిన ముందస్తు అంచనాలు ఈ ఏడాది జనవరిలో విడుదలచేసింది. ఎన్ఎస్ఓ సవరించిన జిడిపి వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరానికిగాను 9.2 శాతంగా ఉంటుందని, అంతకుముందు 8.2 శాతంగా ఉంటుందని ప్రకటించింది.





ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు నూకాలమ్మ అమ్మవారి జాతరను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వినతి పత్రం అందచేసిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

-విశాఖపట్నం, ప్రభాతవార్త


విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

# వార్త

శనివారం, 1 మార్చి, 2025




## పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

### ఆటోనగర్‌లో వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలం గుర్తించాలి -డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హారేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, ఔత్సాహికులకు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హారేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. అన్ని రకాల సాంకేతిక అంశాల పై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి అన్ని విధాలు గా సహకారం అందించాలని సూచించారు. సమావేశంలో భాగంగా గతంలోని అజెండా అంశాలపై తీసుకున్న చర్యల గురించి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి. ఆదిశేషు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు నూతన ఆవిష్కరణలను మిగతా 8లో

# సూపర్ సిక్స్ బడ్జెట్

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

సూపర్ సిక్స్ సహా మేనిఫెస్టోలో హామీల అమలుకు 202526 బడ్జెట్లో పెద్ద పీట వేసి హామీలు నెరవేర్చుకున్నాం. అని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20 వేలు ఇచ్చేలా కేటాయింపులు చేసి రైతులుగా అండగా నిలిచాం. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో చదువుకునే ప్రతి విద్యార్థికి 15 వేలు కేటాయించడం అమ్మ ఒడికి చెంపదెబ్బ వంటిది. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం పథకం అమలు చేసేలా ప్రణాళికలు చేపట్టడం గొప్ప విషయం. ఎటువంటి జాప్యం లేకుండా కార్పొరేట్ వైద్యం అందేలా హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయడం రోగులకు ఊరట కలిగించే అంశం. ఈ ఏడాదిలోనే 25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా పథకం వర్తింపజేయడం పేదలకు మేలు కలుగుతుంది. ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే ఆరోగ్య బీమా పథకం అమలు చేయడం రాష్ట్ర ప్రజలకు వరం. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వల్ల ఆర్థిక ఇబ్బందులు తగ్గుతాయి. చేనేత కార్మికులకు 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపారు. మరమగ్గాలపై ఆధారపడే వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, నాయీ బ్రహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించి వారికి ఆర్థిక ఇబ్బందుల నుంచి ఉపశమనం కల్పించారు. వృద్ధుల సంరక్షణకు 12 వృద్ధాశ్రమాలు ఏర్పాటు అనేది వృద్ధులకు ఎంతో మేలు . ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 7 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్లో ప్రతిపాదనలు చేశారు. టిడ్కో ద్వారా 2 లక్షల ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇళ్ల నిర్మాణం నిమిత్తం ఎస్సీలకు అదనంగా 50 వేలు, ఎస్టీలకు అదనంగా 75 వేలు ఇవ్వనున్నట్టు బడ్జెట్లో ప్రకటించడం ద్వారా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించే నాన్న కోటమివ రోజు లక్ష్యం నెరవేరినట్టే. చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని 10 వేల నుంచి 20 వేలకు పెంచి మత్స్యకారుల్లో ఆనందం నింపారు. దీపం 2.0 కింద నిధుల కేటాయించారు. ఆదరణ పథకం పునఃప్రారంభించిన కూటమి ప్రభుత్వం, నిధులు కేటాయింపునకు కట్టుబడి ఉన్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# ఒడిస్సాలో పోలవరం ప్రకంపనలు



8లో



నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆందోళన -ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటం ఒడిస్సా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్

## సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది..

### వరల్డ్ టైలర్స్ డే సమావేశంలో గంటా..



6లో

## వేసవిలో తాగునీటి ఎద్దడి ఎక్కడా తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

అనకాపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



వేసవిలో తాగునీటి ఎద్దడి ఎక్కడా తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. పింఛన్ల పంపిణీ, వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ, ప్రజా సర్వే, ఎంఎస్ఎంఇ పార్క్‌ల ఏర్పాటు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 1వ తేదీన పింఛన్ల పంపిణీ జరగాలన్నారు. ఉదయం 7 గంటల నుండి ఫించన్ల పంపిణీ ప్రారంభించవచ్చని ఆయన సూచించారు. మొదటి రోజే శత శాతం పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని, మిగిలిన పింఛన్ల పంపిణీని 3వ తేదీన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పించనుదారులతో మర్యాద పూర్వకంగా మసలుకోవాలని తెలిపారు. వేసవిలో తాగునీటి ఎద్దడి ఎక్కడా తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు. మంచినీరు కలుషితం కాకుండా నీటి సరఫరాలో అత్యంత జాగ్రత్త వహించి, నీటి నాణ్యతలో లోపాలు లేకుండా చూడాలని ఆయన చెప్పారు. అతిసార, మలేరియా, డెంగ్యూ, కలరా వంటి వ్యాధులు ప్రబలకుండా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. నీరు, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా పర్యవేక్షించాలని తెలిపారు. వసతిగృహాలలో మంచినీరు, ఆహారం నాణ్యతపై తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎమ్.ఎస్.ఎమ్.ఇ. సర్వే మార్చి 15నాటికి పూర్తిచేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు విజయ కిష్ణన్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ వేసవిలో మంచినీటి సరఫరాలో యిబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళిక తయారు చేయాలని గ్రామీణ నీటి సరఫరా అదికారులను ఆదేశించారు. ఎమ్ ఎస్ ఎమ్ ఇ మార్చి 15 నాటికి పూర్తిచేయాలని పరిశ్రమల శాఖ అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.వి.నాయుడు, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజరు జి. నాగరాజారావు, గ్రామీణ నీటి సరఫరా జిల్లా ఇంజనీరింగు అధికారి ఎ.ఎస్.ఎ. రామస్వామి, జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటరు జిల్లా కో ఆర్డినేటరు ఇ. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

### నిఘా నేత్రాల నడుమ పరీక్షల నిర్వహణ -పరీక్ష కేంద్రాలు వద్ద 144 సెక్షన్ -హాజరుకానున్న 82,899 మంది విద్యార్థులు



8లో

## ఉక్కు శాఖ మంత్రికి కార్మిక సమస్యలపై వినతి



8లో

## పోలీస్ ఉద్యోగం కత్తిమీద సాములాంటిది : సిపి డా.శంఖబ్రత బాగ్చీ

### ఘనంగా డీ మొబలైజేషన్ సెర్మోనియల్ పెరేడ్!! యాన్యువల్ డీ ఆర్ముడ్ రిజర్వ్ సందర్భంగా శుభాకాంక్షలు

విశాఖ క్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పోలీస్ ఉద్యోగంకత్తిమీద సాములాంటిదని,జాగ్రత్తగా విధులు నిర్వహించాలనివిశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్‌శంఖబ్రత బాగ్చీ అన్నారు.శుక్రువారం నగర ఆర్ముడ్ రిజర్వ్ సిబ్బందికి ఆర్ముడ్ రిజర్వ్ మైదానంలో డీ మొబలైజేషన్ సెర్మోనియల్ పెరేడ్ నిర్వహించారు. ఈ డీ మొబలైజేషన్ సెర్మోనియల్ పెరేడ్‌కు ముఖ్య అతిధిగా విచ్చేసిన నగర పోలీసు కమిషనర్ మొదటగా సిబ్బంది యొక్క సెర్మోనియల్ పెరేడ్ ను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులకు,సిబ్బందికి ఈ యాన్యువల్ డీ ఆర్ముడ్ రిజర్వ్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. 2019 తరువాత ఈ సంవత్సరం 2025 లో మళ్ళీ ఈ మొబలైజేషన్ నిర్వహించడం జరిగిందని చెప్పారు.పోలీసు నిబంధనల ప్రకారం ప్రతీ జిల్లాలో ఆర్ముడ్ రిజర్వ్ వారు జనవరి లేదా ఫిబ్రవరి నెలలో 12 లేదా 13 పనిదినాలు మొబలైజేషన్ ట్రైనింగ్ చేయాలని సూచించారు.మన జిల్లాలో ఈ నెల 14 వ తేదీ నుండి ఈ రోజు వరకూ మొత్తం 13 రోజులు మొబలైజేషన్, రెండు రోజులు గ్రేహౌండ్స్ ఫైరింగ్ రేంజ్‌లో ఫైరింగ్ ప్రాక్టీస్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఫిజికల్ ట్రైనింగ్, యోగా, ఆర్ముడ్ రిజర్వ్ సిబ్బంది తమ దైనందిన విధులలో శిక్షణ ఇవ్వడంతో పాటుగా, పి.ఎస్.ఓలకు, మోటార్ ట్రాన్స్ పోర్ట్ మిగతా 8లో



## ఘనంగా శ్రీకాంత్ దంపతులకు వీడ్కోలు



గాజువాక,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త

హిందుస్థాన్ షిప్ యార్డ్ సంప్ హౌస్ సెక్షన్ (కాలనీ పంప్ హౌస్) లో మేనేజర్ గా విధులు నిర్వహించిన భోగవల్లి శ్రీకాంత్ సంస్థ నుండి వేరే చోటుకు బదిలీ కావటంతో ఆయనను కాలనీ పంప్ హౌస్ కార్మికులు ఘనంగా వీడ్కోల కార్యక్రమాన్ని నిర్వాహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పంప్ హౌస్ కార్మికులు శ్రీకాంత్ దంపతులకుశాలువాలు కప్పి పూలమాలలు వేసి,జ్ఞాపికను ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మురళీకృష్ణ మాట్లాడుతూ పంప్ హౌస్ సెక్షన్లో మేనేజర్గా ఉన్న రెండేళ్లు శ్రీకాంత్ అందించిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ తనను ఇంతగా ఆదరించిన పంప్ హౌస్ కార్మికులకు ధన్యవాదములని అన్నారు. ఈ కార్యక్రమంలో పంప్ హౌస్ కార్మికులు విజయ్, కమల్, సుమన్,రామకృష్ణ, రెడ్డి, ఆంజనేయులు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



గాజువాక,ఫిబ్రవరి28,ప్రభాతవార్త

జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మల్కాపురం, జనతా కాలనీ ప్రియదర్శిని ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ ఎక్స్పో లో భాగంగా విద్యార్థులచే సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, ప్రజా ఆరోగ్యం, శాస్త్రజ్ఞులు ఫోటోలు, వివిధ ప్రాజెక్టులను తయారు చేయడం జరిగింది. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ని ములగాడ మండల విద్యాశాఖ అధికారి డి.వి.త్రినాధరావు ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు సైంటిఫిక్ టెంపర్ ఆలవరుచు కోవాలని, సైన్స్ ఆవిష్కరణను మరింత ఇన్నోవేటిగా విద్యార్థులు ఆకలింపు చేసుకొని సమాజానికి దోహదపడాలని అన్నారు. నేటి బాలలే రేపటి శాస్త్రజ్ఞులుగా తయారు కావాలని ఉద్భోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై వి ప్రసాద్ రావు, డైరెక్టర్ వి ఏ.రావు, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎస్వి కే పరశురాం, ములగాడ మండలం జేవివి కార్యదర్శి ఎం.వాసుదేవ రావు, జెవివి నాయకులు ఎం.త్రినాథ రావు, ఎస్ . లక్ష్మణ రావు,రంగనాథ్, కెవి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్లపై కాలం చెల్లిన బస్సులు

### అర్ధరాత్రి ప్రయాణికుల అవస్థలు -విశాఖపట్నం -భద్రాచలం రూట్‌లో ఇబ్బందులు




చింతూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

విశాఖపట్నం -భద్రాచలం రూట్‌లో నడిచే బస్సులు అర్ధరాత్రి ఆగిపోవటం, ప్రయాణికులు అవస్థలు పడుతున్న ఘటనలు వరుసగా జరుగుతున్నాయి. విశాఖపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు మరమ్మతులకు గురై మోతుగూడెంలో ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు, ప్రయాణికులు మూడు గంటలసేపు నిరీక్షించిన తర్వాత సీలేరు నుండి మరొక బస్సును తెప్పించి ఆ బస్సులో వారిని గమ్యస్థానానికి చేర్చడం జరిగింది. గత మూడు రోజుల క్రితం ఇదే బస్సు లక్కవరం జంక్షన్ సమీపంలో దట్టమైన అడవిలో రాత్రి 8:30 సమయంలో ఆగిపోతే 11:30 వరకు నిరీక్షించిన ప్రయాణికులు అటుగా వస్తున్న పాడేరు డిపోకు చెందిన బస్సులో ఆ ప్రయాణికులను పంపించారు. ఆ సమయంలో బస్సులో చంటి పిల్లల తల్లులతో కలిపి 54 మంది ప్రయాణికులు ఉన్నారు, నిత్యం పూర్తి ఆక్యుపెన్సీ తో నడిచే ఈ సర్వీసుకి కాలం చెల్లిన బస్సులు వినియోగిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఏది వాస్తవమో సంభందిత అధికారులకు తెలుసే ఉంటుంది. చింతపల్లి నుండి, ధారకొండ, సీలేరు, డొంకరాయి వరకు రహదారి నరకాన్ని తలపిస్తుంది.బస్సులు ఎక్కడ ఆగిపోతాయో అనే భయంతోనే ఈ రూట్‌లో బస్సులలో ప్రయాణిస్తున్నారు, కాలం చెల్లిన పాత బస్సులకు కొత్త రంగులు వేసి నడుపుతున్నారు అని ప్రచారం జరుగుతుంది. ప్రయాణికుల యోగక్షేమాలు కనీసం పట్టించుకోవట్లేదు అని ప్రయాణికులు వాపోతున్నారు, సుమారుగా 300 కిలోమీటర్లు దట్టమైన అడవి మార్గంలో ప్రయాణం సాగుతుంది కాబట్టి ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని ప్రయాణికులు బస్సు ఎక్కటానికి భయం లేకుండా చూడాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా సంభందిత అధికారులు స్పందించలని కోరుతూ..

## పోలీస్ ఉద్యోగం కత్తిమీద సాములాంటిది : సిపి డా.శంఖబ్రత బాగ్చీ

7వ పేజీ తరువాయి..



విభాగంలో పనిచేయు సిబ్బందికి ఆయా విభాగాల సంబంధిత శిక్షణ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. ఆర్మ్డ్ రిజర్వ్ నందు ఒక్క నెగెటివ్ రిమార్క్ రాకుండా ఉద్యోగం చేయాలంటే, రెగ్యులర్గా మోబ లైజేషన్‌లో పాల్గొని శిక్షణ పొందా లన్నారు. ఆయుధాలతో విధులు నిర్వహిస్తున్నప్పుడు చాలా జాగ్రత్త గా విధులు నిర్వహించాలన్నారు. నిరక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదని చెప్పారు. రెండవది ఆరోగ్యం మన దేశంలో పోలీసు అధికారులకు, సిబ్బందికి రెగ్యులర్ గా హార్ట్ ఎటాక్స్, బ్రెయిన్ స్ట్రోక్స్ వస్తున్నాయని, ఆరోగ్యమే మహాభాగ్యం అన్న విషయం గుర్తుంచుకోవాలని సూచించారు.మీకు ఎటువం టి సమస్య ఉన్నా తనకు ఫోన్ చేయాలని, తాము ఖచ్చితముగా సాయం చేస్తామని చెప్పారు. సెలవులు ఇవ్వకపోతే నాకు తెలియచేయండన్నారు. చెడు అలవాట్లకు, ఆన్లైన్ ఆఫ్ లైన్ బెట్టింగ్లకు దూరముగా ఉండాలని,, సైబర్ క్రైమ్ నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్త వహించాలని హితవు పలికారు.త్వరలో కరోనరీ సి.టి ఏంజియోగ్రామ్ అందరికీ చేయబోతున్నామని తెలిపారు. హార్ట్ ఎటాక్స్ వచ్చే రిస్క్ ఉన్నదీ లేనిదీ దాని ద్వారా తేలిసి పోతుందని, దాని ప్రకారం చికిత్స అందజేస్తామని చెప్పారు, ఇంకా ఆర్మ్డ్ రిజర్వ్ లో ఏ సదుపాయాలు కావాలో మంచి ఐడియా ఉంటే తనకు తెలియజేయాలన్నారు. దేశంలో మన వైజాగ్ సిటి ఏ.ఆర్ ఉత్తమముగా ఉండాలంటే ఏం చేయాలో చెబితే ఖచ్చితముగా చేద్దామని,మీరందరూ హాయి గా ఆనందముగా ఉంటూ ఇలాగే నిజాయితీగా పనిచేస్తారని ఆశిస్తూ, మరో మారు మీకు ఏ సహాయం కావాలన్నా, సమస్య ఉన్నా తన ఫోన్ నెంబరు 7995095799ను సంప్రదించాలని పేర్కొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతాల్లో ..

7వ పేజీ తరువాయి..

ప్రోత్సహించే లక్ష్యంతో అధికారులు పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గాజువాక, ఆటోనగర్ వద్ద గల రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్.వో.బి.), పెదగంట్యాడ, అగనంపూడి, ఆటోనగర్లలో ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పీఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణాలకు, పరిశ్రమల నిర్వహణకు అవసరమైన నీటి వనరులను సమకూర్చాలని, సొసైటీ భవనాల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూ సేకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ అంశాల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సెక్టార్ల ఏర్పాటులో చురుగ్గా వ్యవహరించాలన్నారు. కోర్టు కేసులు, ఆక్రమణల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు.సమావేశంలో భాగంగా ఐలా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు ఆటో నగర్, ఐటీ హిల్స్ వద్ద కావల్సిన సదుపాయాలపై కలెక్టరుకు నివేదించారు. ఆటోనగర్ లో వాహనాల పార్కింగ్ కు చాలా ఇబ్బంది అవుతుందని, బయట నుంచి ప్రయివేటు వాహనాలు వచేస్తున్నాయని వాటిని తనిఖీ చేసేందుకు పోలీస్ సాయంతో చెక్ పోస్టులు పెట్టాలని, అదనపు పార్కింగ్ స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ చర్యలు చేపట్టాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టుల కోసం పోలీస్ అధికారులకు లేఖ రాయాలని పరిశ్రమల శాఖ అధికారికి సూచించారు. ఆటోనగర్, ఐటి హిల్స్ ప్రాంతాలకు ఉద్యోగులు చేరుకునేందుకు వీలుగా ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు నడపాలని ఆర్టీసీ ఆర్.ఎం.ను ఆదేశించారు.సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, విశాఖపట్టణం ఆర్డీవో పి.శ్రీలేఖ, ఐలా ప్రతినిధులు, పారిశ్రామకవేత్తలు, ఇతర విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒడిస్సాలో పోలవరం ప్రకంపనలు

చింతూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వలన ముంపునకు గురవుతున్న ఒడిస్సా లోని ముంపు ప్రాంతాల్లో ప్రజల ప్రతిఘటన తారా స్థాయికి చేరుకుంది. సాక్షాత్తు ఒడిస్సా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌తో సహా పలువురు రాజకీయ ప్రముఖులు శుక్రవారం భారీ సభను నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్ పట్నాయక్ మాట్లాడుతూ ప్రతి నిర్వసిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన వందలాది గ్రామాలు జల సమాధి అవుతాయి అన్న విషయం అందరికీ తెలిసిందే. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల తెలంగాణ, ఛత్తీస్గఢ్, ఒరిస్సాలోని వందలాది గ్రామాలు బ్యాక్ వాటర్ ముప్పునకు గురవుతాయి. అయితే ఇప్పటివరకు ఒక్క ఏపీలోని ముంపు గ్రామాలు తప్ప మిగతా రాష్ట్రాల్లోని ముంపు గ్రామాల్లో ఎక్కడ సర్వేలు చేపట్టిన దాఖలాలు లేవు. దాంతో పోలవరం ముంపు ప్రాంతాల్లోని నిర్వాసిత గ్రామాల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నాయి. నిర్వాసిత ప్రజలకు పూర్తిస్థాయిలో నష్టపరహారం చెల్లించే వరకు ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ నేతృత్వంలో అఖిలపక్ష పార్టీలు శుక్రవారం ఒడిస్సా లోని మల్కనగిరి జిల్లా మోటులో పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ భారీ బహిరంగ సభను నిర్వహించాయి. బహిరంగ సభ ప్రారంభానికి ముందు సభా వేదిక వద్ద ఆదివాసి వన దేవతలకు జలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. శబరి నది నుంచి కుండల్లో పవిత్ర జలాలను సేకరించి సభా వేదిక వద్ద ఉన్న వన దేవతలకు జలాభిషేకం చేసి, పూజలు నిర్వహించారు. బహిరంగ సభకు హాజరైన నాయకులు, కార్యకర్తలు, నిర్వాసిత ప్రజలను ఉద్దేశించి మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ పర్చువల్లో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఒరిస్సాలోని మల్కనగిరి జిల్లాలో నాలుగు బ్లాకులో సుమారు 217 గ్రామాలు పోలవరం బ్యాక్ వాటర్ తో ముంపునకు గురవుతాయని,ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న అక్కడి ఆదివాసి ప్రజల ఇష్ట ఇష్టాలతో సంబంధం లేకుండా చేయటానికి వీల్లేదని, భారత రాజ్యాంగంలో పొందుపరిచినట్టు గ్రామ తీర్మానం లేకుండా, పోలవరం బ్యాక్ వాటర్‌తో ఆదివాసి గ్రామాలను ముంచే ప్రసక్తే లేదని ఆయన డిమాండ్ చేశారు. పోలవరం బ్యాక్ వాటర్ వల్ల మల్కనగిరి జిల్లాలో 217 గ్రామాలు ముంపునకు గురైతే సుమారు 1,50,000 వేల మంది గిరిజనులు నిర్వాసితులవుతున్నారని వారందరికీ పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీలు కోరుకున్న విధంగా భూమికి భూమి,జీవనోపాధి, నష్టపరిహారం చెల్లించిన తర్వాతే ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒరిస్సాలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఏ ఒక్క ఆదివాసి కుటుంబానికి నష్టం జరిగిన చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, ఆదివాసీ హక్కుల కోసం కేంద్రంతో పోరాడుతామని భారత అత్యున్నత న్యాయస్థానాన్ని సంప్రదిస్తామని ఆయన అన్నారు. నిర్వాసితులయ్యే ఆదివాసీలందరికి న్యాయం జరిగే వరకూ తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక బహిరంగ సభ కూ శ్రీకారం చుట్టిన మాజీ ఎంపీ ప్రతాప్ మాంజి మాట్లాడుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో తాము చేపట్టిన ఆందోళన పూర్తిస్థాయిలో విజయవంతమైందని ఆయన అన్నారు. ఈ బహిరంగ సభ ద్వారా తాము ముఖ్యంగా మూడు డిమాండ్లు చేస్తున్నామని,ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఇక్కడి ఆదివాసీలకు న్యాయం జరిగిన తర్వాతే పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలని, 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలకు కల్పించిన హక్కులకు భంగం వాటిల్లకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక్క మాల్కనగిరి జిల్లాలో 217 గ్రామాలు ముప్పురుకు గురైతే 1,50,000 మందిని నిర్వాసితులవుతున్నారని, ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని, తమ న్యాయమైన పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఆదివాసీల హక్కులు కాపాడాలని,పోలవరం నిర్మాణం వల్ల నిర్వసితులు అవుతున్న ప్రతి ఆదివాసీ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని,పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ వల్ల ముంపునకు గురి అవుతున్న ప్రతి నిర్వసితా కుటుంబానికి న్యాయం జరగటమే తమ లక్ష్యం అని అయన అన్నారు. ఈ బహిరంగ సభలో మాజీ మంత్రులు పద్మని ధ్యాన్, రవి నారాయణ్, పానీగ్రహీ, రమేష్ చంద్ర, మాజీ యం పి మున్నాఖాన్, ప్రతీప్ మాంజీ, మాజీ జెడ్ పి ఛైర్మెన్ చందా లింగయ్య, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జామల్ ఖాన్, కురసం సుబ్బారావు పాల్గొన్నారు.

# సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది..

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

టైలర్స్ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వరల్డ్ టైలర్స్ డే సందర్భంగా చిట్టివలస జూట్ మిల్ కళ్యాణమండపంలో స్థానిక ఎల్లమాంబ టైలర్స్ సంక్షేమ సేవా సంఘం శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల మాదిరిగా టైలర్స్ ను కూడా కళాకారులుగా అభివర్ణించారు. రెడీమేడ్ ప్రభంజనంలో టైలరింగ్ కు ఆదరణ తగ్గుతోందని, మారుతున్న ట్రెండ్ కు తగ్గట్టు వ్యాపార సరళిని మార్చుకోవాలని సూచించారు. టైలర్స్ సంఘం కోరినట్టు సామాజిక భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరల్డ్ టైలర్స్ డే సందర్భంగా గంటా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గాడు అప్పలనాయుడు, కొప్పల రమేష్, టైలర్స్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం అవుతున్నాయి. శనివారం మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్ష జరగనుంది. మూడవ తేదీన ద్వితీయ ఇంటర్ పరీక్ష జరుగుతుందని ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి పి.మురళీధర్ వెల్లడించారు. మొదటి సంవత్సరం పరీక్షలు 19వ తేదీవరకు, రెండవ సంవత్సరం పరీక్షలు 20వ తేదీతో ముగియనున్నాయి. దీంతో పాటు మార్చి 3వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్మీడియెట్ పరీక్షలు కూడా జరగనున్నాయి.ఇదిలా ఉండగా ఈ ఏడాది జిల్లాలో 188 కళాశాలల నుంచి 82,899 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో ప్రథమ సంవత్సరం నుంచి 42,228 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 40,671 మంది హాజరవుతున్నారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం వొకేషనల్ విద్యార్థులు 3,111 మంది హాజరవుతున్నారు. రవాణా సౌకర్యం లేని గాజువాకలోని విశాఖ డిఫెన్స్ అకాడమీ, మౌలిక లేనందువలన అగనంపూడి, మధురవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పరీక్షల కేంద్రాలను కేటాయించలేదు.విద్యార్థులకు పరీక్ష కేంద్రాలు దూరాభారం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నాలుగైదు కిలోమీటర్ల పరిధి లోనే పరీక్షల కేంద్రాలు ఉండేలా చర్యలు చేపట్టారు. దీనికి సంబంధించి జోన్లను ఏర్పాటు చేశారు. ఏ జోన్ పరిధిలోని విద్యార్థులు ఆ జోన్లోనే పరీక్షలు రాసేవిధంగా ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్షల నిర్వహణకు అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. ఫర్నిచర్, విద్యుత్, పరిశుభ్రమైన గదులు, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి పూర్తిస్థాయి మౌలిక వసతులు కలిగిన జూనియర్ కళాశా లలను గుర్తించారు. 202324 ఏడాదిలో 93 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఈసారి ఒకటి, రెండు కేంద్రాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర మందులతో పాటు వైద్య సిబ్బంది విధులు నిర్వర్తించాలని అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ప్రథను చికిత్స శిబిరం ఏర్పాటు చేయాలని మెడికల్ కిట్స్, ఓ ఆర్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులు పరీక్షలు నిర్వహణ సిబ్బందికి సూచించారు.

# ఉక్కు శాఖ మంత్రికి కార్మిక సమస్యలపై వినతి

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మిక సమస్యలపై బిఎంఎస్ సభ్యులు ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి వివరించినట్లు స్టీల్ ఫెడరేషన్ (బిఎంఎస్) అధ్యక్షుడు , కొమినేని శ్రీనివాసరావు తెలియజేశారు. విశాఖ ఉక్కు కార్మికులు అతి తక్కువ జీతాలతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని కార్మికుల గురించి కుమార స్వామికి తెలియజేశామని ఆయన చెప్పారు దాని ఫలితంగా ఈనెల 27వ తేదీన తమకు మంజూరు చేసిన జీతాలలో ఎవరైతే తక్కువ జీతాలతో ఉన్నారో వారికి 100!! మిగతా వారికి 75!! శాలరీస్ ఇచ్చారని శ్రీనివాసరావు వెల్లడించారు. తమ అభ్యర్థనను మన్నించిన కేంద్రమంత్రి కుమారస్వామికి భారతీయ మజ్దూర్ సంఘ్ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన చెప్పారు.

### ఆంధ్రప్రదేశ్‌లో అతి పెద్ద ఓడరేవు

# విశాఖపట్నం నౌకాశ్రయం



విశాఖపట్నం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

విశాఖపట్నం నౌకాశ్రయం (విశాఖపట్నం ఓడరేవు), ఆంధ్రప్రదేశ్‌లో అతి పెద్ద ఓడరేవు. భారతదేశం లోని 12 ప్రధాన ఓడరేవులలో ఇది ఒకటి. భారతదేశంలోని తూర్పు తీరంలో సరుకుల నిర్వహణ ద్వారా ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న అతిపెద్ద వాటిలో ఇది మూడవదిగా ఉంది. చెన్నై, కోల్‌కతా ఓడరేవుల మధ్యలో ఇది ఉంది. తూర్పు తీరంలో సెంట్రల్ ప్రావిన్స్‌కు ప్రవేశించడానికి ఓడరేవు నిర్మించాల్సిన అవసరాన్ని బ్రిటిష్ వారు, 19వ శతాబ్దంలో భావించినప్పటికీ, విశాఖపట్నం వద్ద ఓడరేవును నిర్మించాలన్న బ్రిటిష్ అడ్మిరల్టీకి చెందిన కల్నల్ హెచ్. కార్ట్‌రైట్ రీడ్ చేసిన ప్రతిపాదనను, మొదటి ప్రపంచ యుద్ధం తరువాత మాత్రమే ప్రభుత్వం ఆమోదించింది. సెంట్రల్ ప్రెసిడెన్సీ నుండి బెంగాల్ నాగ్పూర్ రైల్వే ద్వారా మాంగనీస్ ధాతువును ఎగుమతి వసతి కల్పించటానికి 1927-1933



మధ్య కాలంలో ఇక్కడ అంతర నౌకాశ్రయం నిర్మించబడింది. ఈ నౌకాశ్రయం రు.378 లక్షల వ్యయంతో నిర్మించబడింది.లార్డ్ విల్లింగ్‌డన్ 1933 డిసెంబరు 19న దీనిని ప్రారంభిం చాడు. ఓడరేవు సైనిక ప్రాముఖ్యత రెండవ ప్రపంచ యుద్ధంలో పెరిగింది. భారతదేశం స్వాతంత్ర్యం తరువాత వివిధ పంచవర్ష ప్రణాళికలలో ఓడరేవు అభివృద్ధిని సాధించింది. కాలక్రమేణా ఓడరేవు 3 లంగరుదించే స్థలాలను, ఒకటి నుండి 1.3 లక్షల టన్నులు సామర్థ్యంతో నిర్వహించే స్థాయికి ఎదిగింది..ప్రతి సంవత్సరం 24 లంగరుదించే స్థలాలనుండి, 65 మిలియన్ టన్నుల సరుకును ఎగుమతి, దిగుమతులు నిర్వహిస్తుంది. పెద్ద నౌకాశ్రయాల చట్టం -1963 ప్రకారం ఈ నౌకాశ్రయాన్ని ఒక ప్రధాన నౌకాశ్రయంగా 1964లో ప్రకటించారు. ఈ చట్టం ప్రకారం ఓడరేవును, విశాఖపట్నం నౌకాశ్రయం పాలనా మండలి (పోర్ట్ ట్రస్ట్) నడుపుతుంది.


### నౌకాశ్రయ ప్రాంగణం-విశాఖపట్నం నౌకాశ్రయం లోపల వీక్షణ




నౌకాశ్రయం ప్రాంగణం మూడు నౌకాశ్రయాలుగా ఉన్నాయి. అవి బయటి నౌకాశ్రయం, లోపలి నౌకాశ్రయం, చేపల నౌకాశ్రయం. బయటి నౌకాశ్రయంలో 17 మీటర్ల వరకు లాగుటకు ఉపయోగించే నాళాలను నిర్వహించగల 6 లంగరుదించే స్థలాల ఉన్నాయి. లోపలి నౌకాశ్రయంలో పనామా కాలువను పోలి ఉండే అనుకూలమైన 18 లంగరుదించే స్థలాల ఉన్నాయి. వైజాగ్ సముద్ర నౌకాశ్రయం లోపలి నౌకాశ్రయంలో రెండు లంగరుదించే స్థలాల కలిగి ఉంది. లంగరుదించే స్థలం ఇక్యు-8 పూర్తిగా యాంత్రికమైంది. ఇక్యు-9 లంగరుదించే స్థలం కాదు.తూర్పు తీరాన్ని తాకిన తుఫానుల నుండి ప్రవేశ ద్వారం ఉత్తరాన ఉన్న డాల్ఫిన్ నోస్ హిల్ నౌకాశ్రయాన్ని రక్షిస్తుంది. ఈ నౌకాశ్రయం ఒక సముద్రపు పాయ ప్రాంతంలో ఉంది, దీని ద్వారా తీరనది నరవ గెడ్డ సముద్రంలో కలుస్తుంది. విశాఖపట్నం నౌకాశ్రయం అంతర్భాగం ఈశాన్య ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, దక్షిణ ఒరిస్సా వరకు విస్తరించి ఉంది. ఈ నౌకాశ్రయంలో ఇనుప ఖనిజం, మాంగనీస్ ధాతువు, ఉక్కు ఉత్పత్తులు, సాధారణ కార్గో, బొగ్గు, ముడి చమురు మొదలగునవి రవాణా నిర్వహించబడే ప్రధాన వస్తువులు. విశాఖపట్నం నౌకాశ్రయం 2016-17 నాటికి 130 మిలియన్ టన్నుల సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో ఆధునీకరణ, విస్తరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది, దీని ద్వారా, 13,000 కోట్ల పెట్టుబడి ఉంటుంది. దీనివలన విశాఖపట్నం నౌకాశ్రయానికి 15 కి.మీ. దూరంలో ఉన్న గంగవరం ఓడరేవు ప్రారంభం వలన, విశాఖపట్నం నౌకాశ్రయానికి దూరంగా ట్రాఫిక్ గణనీయంగా మళ్లించటానికి దారితీసింది. ఈ కార్గో ట్రాఫిక్ నష్టం పడిపోవడానికి భారతదేశంలో అతిపెద్ద ఓడరేవుగా గుర్తించటం ఒక ముఖ్యమైన కారణం. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను నడుపుతున్న రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) కొత్త నౌకాశ్రయానికి స్థావరాన్ని మార్చింది, దానితో బొగ్గు, ఇనుము ధాతువు సరుకు రవాణా ఎక్కువ భాగం ఉంది.విశాఖపట్నం నౌకాశ్రయం ఇప్పుడు బయటి నౌకాశ్రయంలో బొగ్గు హ్యాండ్లింగ్ బెర్తును ఆధునీకరిస్తోంది. ఇంతకుముందు నగరవ్యాప్త నిరసనలకు దారితీసిన బొగ్గును బహిరంగంగా నిర్వహించడం వల్ల కలిగే వాయు కాలుష్యం సమస్యను ఇది పరిష్కరిస్తుంది. నౌకాశ్రయం ఆధునికీకరణ కార్యక్రమంలో భాగంగా, ఓడరేవులో 2 లక్షల డిడబ్ల్యూటి ఓడలను ఉంచడానికి బయటి నౌకాశ్రయంలో తన సాధారణ కార్గో బెర్తును అప్‌గ్రేడ్ చేసింది.దాని లోపలి నౌకాశ్రయ ప్రవేశ మార్గాన్ని మరింత లోతుగా చేసింది. 12.5 మీటర్ల లోతులో ఓడలను ప్రవేశపెట్టడానికి లోపలి నౌకాశ్రయంలోని ఐదు బెర్తులను బలోపేతం చేసింది. ట్రక్ పార్కింగ్ టెర్మినల్, మల్టీమోడల్ లాజిస్టిక్ హబ్ అభివృద్ధి, రెండు 2.50 టన్నుల టగ్ (నౌకను లాగు పరికరాలు) సేకరణ, పొడి బల్క్ కార్గో కోసం లోపలి నౌకాశ్రయంలో యాంత్రిక నిర్వహణ సౌకర్యాల ఏర్పాటు వంటి ఇతర చర్యలు అభివృద్ధి జరిగింది. ప్రధాన పోర్టు పరిధిని 21 మీటర్లకు పెంచడానికి బెర్తులు, స్టాకింగ్ ప్రాంతాలను విస్తరించడానికి, ఔటర్ హార్బర్ పూడిక తీయడానికి వీలుగా ఓడరేవు వద్ద ఫిషింగ్ నౌకాశ్రయాన్ని మార్చడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి.

### భీమిలి వద్ద ఉపగ్రహ నౌకాశ్రయం

విశాఖపట్నం వద్ద నౌకా రాకపోకలను నియంత్రించటానికి భీమునిపట్నం వద్ద ఉపగ్రహ నౌకాశ్రయాన్ని అభివృద్ధి చేయాలని విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ యోచిస్తోంది.



## ఆహా ఏమి రుచి

### చదువులో మైమరచి.. రాత్రివేళ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు.. ఉపాధ్యాయుల వినూత్న ఆలోచన..! ఉపాధ్యాయులపై ప్రశంసల జల్లులు..



నక్కపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పరీక్షలంటే విద్యార్థులతో పాటు, వారి తల్లిదండ్రుల టెన్షన్ అంతా ఇంతాకాదు. విద్యార్థుల భవిష్యత్తును దిశానిర్దేశం చేసేది పదవతరగతి అని వేరే చెప్పవలసిన అవసరంలేదు. ఇదిలాఉండగా ఇప్పుడు చాలా పాఠశాలల్లో విద్యార్థుల బాధ్యతను గురువులే తమ భుజస్కంధాన వేసుకొంటున్నారు. దీనికి నక్కపల్లి మండలం పెదబోదుగల్లం హైస్కూల్ ఉపాధ్యాయులే చక్కటి ఉదాహరణ. విద్యాశాఖ అధికారుల ఉన్నత ఆదేశాలమేరకు ప్రతీరోజూ రాత్రి 8గంటలదాకా విద్యార్థులకు అదనపుతరగతులు నిర్వహిస్తూ విద్యాశాఖ రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నారు. హైస్కూల్ లోనే రాత్రివేళ అదనపు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేస్తున్నారు. అంతేకాకుండా పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు ఆర్థిక సహకారంతో రాత్రివేళ ఎటువంటి ఒత్తిడి లేకుండా స్టడీ అవర్‌లో విద్యార్థులకు రుచికరమైన నోరూరించే అల్పాహారం, అందిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్.సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్ ఆచార్యులు, ఎస్.ఫాల్గుణ రావు,ఎ.వి.ఎల్.ఎన్. కుమారి, చిన్నారావు, శ్రీదేవి,రమేష్ బాబు, తల్లిదండ్రుల సహకారంతో ప్రత్యేక తరగతులను నిర్వహించడం జరుగుతుంది. రాత్రివేళ స్టడీ అవర్ పూర్తి అయిన అనంతరం వారిని గురువుల పర్యవేక్షణలో తీసుకుని వెళ్ళడం విశేషం. టెన్త్ విద్యార్థుల ను సమ్మేటీవ్ పరీక్షల అనంతరం వెనుక బడియున్న విద్యార్థులకు ఏ,బి,సి,డీ వర్గాల వారీగా విభజించారు. ఎప్పటికప్పుడు వారి సందేహాలను నివృత్తి చేస్తున్నారు. ఈ ఏడాది పెదబోదుగల్లం హైస్కూల్ లో 23 మంది పరీక్షలు రానున్నారు. స్టడీ అవర్లో మధ్యలో పిల్లల ఏకాగ్రత దెబ్బ తినకుండా రోజుకొక రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నారు. ఇడ్లీ, పూరీ,చపాతీ, పులిహోర, వంటి రుచికరమైన, నోరూరించే పదార్థాల ను అందిస్తున్నారు.

## 2న 'ఏపీ పోలీస్ కానిస్టేబుల్ మెయిన్స్' టాలెంట్ టెస్ట్

అనకాపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయంలో మార్చి 2న ఆదివారం మధ్యాహ్నం 2గంటల నుంచి 5 గంటల వరకు ప్రముఖ పోటీపరీక్షల శిక్షణా కేంద్రం శ్రీధర్ సీసీఇ ఆధ్వర్యంలో 'ఏపీ పోలీస్ కానిస్టేబుల్ మెయిన్స్' టాలెంట్ టెస్ట్ జరగనున్నదని శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ తెలిపారు. టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనదలిచిన విద్యార్థులు తమ పేర్లను ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టాలెంట్ టెస్ట్ విజేతలలకు మొదటి బహుమతిగా రూ.10,116, రెండు, మూడు బహుమతులకు రూ.5,116, రూ.3,116, నాలుగు నుంచి 10 బహుతులకు రూ.1,116 చొప్పున అందజేస్తారు. ప్రోత్సాహక బహుమతులు కూడా ఉంటాయన్నారు. వివరాలకు 9326688 899 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని కాండ్రేగుల వెంకటరమణ ఆ ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు రోటరీ క్లబ్ బెంచీల వితరణ

అనకాపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



అనకాపల్లి రోటరీ గవర్నర్ డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అనకాపల్లి జీవీఎంసీ హైస్కూల్లో గల జూనియర్ కాలేజీకి రోటరీ క్లబ్ అనకాపల్లి సభ్యుల సహకారంతో విద్యార్థులకు 20 బెంచీలను అందచేసారు. అదేవిధంగా టౌన్ గర్ల్స్ హైస్కూల్లో ఇంట్రాక్ట్ సభ్యులతో ఏ విధంగా సేవా కార్యక్రమం చేయాలని విషయం గురించి వారికి వివరించడం జరిగింది. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సరిపల్లి రాజేష్, సెక్రటరీ అనిల్ రఘురాం జోహార్ రాజేశ్వరి ప్రసాద్ రోటరీ పబ్లిక్ ఇమేజ్ చైర్ బుద్ధ రమణా జి ..సర్వారం ..శేషగిరి బుద్ధ శ్రీనివాసరావు కన్నబాబు బుద్ధ సత్యనారాయణ అధిక సంఖ్యలో సభ్యులు స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధను సన్మానించిన సీతా మహాలక్ష్మి



అనకాపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భీమవరం నియోజకవర్గానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎన్నికల పరిశీలకులుగా మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు నియమించిన దగ్గర నుండి ఎన్నికలు పూర్తయ్యే వరకు కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికి ప్రచారం చేసిన సందర్భంగా శుక్రవారం ఆయనను ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలో కూటమి పార్టీల నాయకులు తెలుగుదేశం, జనసేన, బిజెపి లను సమన్వయం చేసుకుంటూ గ్రాడ్యుయేట్స్ ఏ విధంగా కలవాలి, వారి ఓటును మన అభ్యర్థికే వేసే విధంగా నిర్మాణాత్మమైన ఆదేశాలిస్తూ ఎప్పటికప్పుడు లోపాలను సరిదిద్దుతూ పోలింగ్‌లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి అన్ని అధికమించి సమన్వయంతో నడిపినందుకు భీమవరం నియోజవర్గ ఇన్చార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు తోట సీతామాలక్ష్మి సమావేశం ఏర్పాటు చేసి భీమవరం నాయకుల సమక్షంలో నాగ జగదీష్‌కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఈపూరి చంద్రశేఖర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎండ్రా శ్రీనివాసరావు, అనకాపల్లి బాలకృష్ణ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పోలిమేర నాయుడు, భీమవరం నియోజవర్గం ఎలక్షన్ కమిటీ సభ్యులు టిడిపి నాయకులు. కన్నూరు వాసు, కన్నూరు లక్ష్మణరావు, కాండ్రేగుల గోపికృష్ణ లను సన్మానించారు.

## ఏఎస్ఐ సన్యాసిరావుని సన్మానించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త




అనకాపల్లి జిల్లా పోలీసు విభాగంలో నిరంతరం విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన ఎస్.బి ఏ.ఎస్.ఐ ఆదారి వెంకట సన్యాసిరావుని జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ ఆదారి వెంకట సన్యాసిరావుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదారి వెంకట సన్యాసిరావు సుదీర్ఘకాలంగా పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారని, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ సుమారు 35 సంవత్సరాలు వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఏ.ఓ ఎ.రామ కుమార్, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యరావు, రమేష్, రామకృష్ణరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండి మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు నిషేధం

### ప్లాస్టిక్ కవర్లు అమ్మిన, కొనుగోలు చేసిన, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడిన వారిపై కఠిన చర్యలు: కమిషనర్ ప్రసాద్ రాజు



ఎలమంచిలి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని పూర్తిస్థాయిలో నేటి నుండి ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ 2024 నిబంధనలను కనుగొనగా 120 మైక్రాన్స్ కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువు లైన్ ప్లాస్టిక్స్ ఫోన్లో కోర్సులు ఇయర్ బడ్స్ స్ట్రాలు ప్లాస్టిక్ గ్లాసులు థర్మకోల్ కప్పులు పూర్తిగా నిషేధించబడినదిని, కావున ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉన్నందున నిషేధించిన ప్లాస్టిక్ ను అమ్మిన, కొనుగోలు చేసిన, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడిన, వారిపై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రధానంగా వర్తక వ్యాపారాలు చేయువారు, చికెన్, మటన్ వ్యాపారస్తులు, కిరాణా వర్తకులు, హోటల్ వ్యాపారస్తులు, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను ఇవ్వడం పూర్తిగా నిషేధం. నిబంధనలను అతిక్రమించిన వారిపై నేటి నుండి ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ప్రకారం జరిమానా విధించడం తదుపరి వ్యాపార లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. హోల్సేల్ వ్యాపారం చేస్తున్న వార్తకులకు కమిషనర్, ప్రజా ఆరోగ్య శాఖ అధికారి శుక్రవారం పూర్తిస్థాయిలో వారికి ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు. నేటి నుండి ప్లాస్టిక్ నిషేధాన్ని సహకరించాలని కోరారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

కసింకోట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త




జాతీయ సైన్స్ దినోత్సవం మండలంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ నమూనాలు తయారుచేసి ప్రదర్శించారు. అనంతరం తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు నమూనాల గురించి వివరించారు. కసింకోటలోని బాలికల ఉన్నత పాఠశాలలో సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ఆకట్టుకునే విధంగా చేసి ప్రదర్శించారు. సైన్స్ ప్రదర్శనను కసింకోట మండల విద్యాశాఖ అధికారులు కెవి సురేష్, కేఎస్ఎన్ మూర్తి తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఎంఎస్ స్వర్ణకుమారి, పిడీ కమల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ఘనంగా టైలర్స్ డే....

ఎలమంచిలి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా, యలమంచిలి మండల టైలర్స్ అధ్యక్షులు, వియ్యపు సత్య నారాయణ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుట్టు మిషన్ సృష్టి కర్త విలియాస్ హెూ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆ మహానుభావుడు కుట్టు మిషన్ కనిపెట్టి ప్రపంచంలో ఎంతో మందికి జీవితాలకు ఉపయోగ పడిన వృత్తి అని, టైలరింగ్ వృత్తి ఎంతో గొప్ప వృత్తి అని ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామంటే ఆ మహానుభావుడు దయ అని అందరు వృత్తిని ప్రేమించాలని అన్నారు. దర్జీ ఫెడరేషన్ చైర్మన్ నియమించి తద్వారా సంఘాలను కాపాడాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని షాపులు ఉన్నవారికి 200 యూనిట్లు విద్యుత్ సబ్సిడీపై ఇవ్వాలని సొసైటీలకు కమ్యూనిటీ హాల్ కట్టించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం యలమంచిలి పట్టణ పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్ల శ్రీను, పిల్లా శివ, డి శేషు, ఎం నాగేశ్వరరావు, డి సూరిబాబు, గిడుతూరి అప్పారావు, రైవాడ శంకర్రావు, పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో ఘనంగా సైన్స్ డే...

ఎలమంచిలి ,ఫిబ్రవరి 28 ,ప్రభాతవార్త



పట్టణములో స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ డే)కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీజినల్ ఇంచార్జ్ రమణ పాల్గొన్నారు. రమణ మాట్లాడుతూ శ్రీ చైతన్య కరిక్యులంలో విద్యార్థులకు పాఠ్య బోధనతో పాటు సైన్స్‌కు సంబంధించిన ప్రయోగ నమూనాలను తయారు చేయించడం ఒక కార్యక్రమంగా ఉందని, పిల్లల్లో ఉన్న సృజనాత్మక శక్తిని గ్రహించి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రధాన కర్తవ్యం అని అన్నారు. విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్ నమూనాలను పరిశీలించి వాటిలో మేటి అయిన ప్రాజెక్టులకు పాఠశాల ప్రిన్సిపల్ రిషికేశ్ దాస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ వెంకటరమణ, డీన్ దత్తు, ఏఓ ప్రకాష్, అసిస్టెంట్ డీన్ శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రాజెక్టు నమూనాలను తయారుచేసిన అందరు విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేశారు. సి బ్యాచ్ ఇంచార్జ్ లోవేశ్వరరావు, ఏవో ప్రకాష్ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూకాంబిక దేవాలయంలో అన్నసంతర్పణ ప్రారంభించిన ధన రెడ్డి



ఎలమంచిలి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ఎలమంచిలి గ్రామ దేవత అయిన శ్రీ నూకల అమ్మవారి దేవాలయంలో అమావాస్య సందర్భంగా భారీ స్థాయిలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ సంతర్పణ కార్యక్రమాన్ని వెంకటేశ్వర ఫైనాన్స్ యజమాని కర్రీ ధన రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రతి ఆదివారం కూడా ఈ అమ్మవారి దేవాలయం వద్ద అన్నసంతర్పణ నిర్వహించేందుకు ఏర్పాటు చేయమని సూచించారు. ఇప్పటికే దీనికి అవసరమైన వంట షెడ్డు తన సొంత ఖర్చులతో 3 లక్షలు విలువ చేసే షెడ్ నిర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా,ఆలయ కమిటీ లక్ష్మీనారాయణ,, కొటారు శ్రీరాములు, లావేటి శ్రీను, గంధం శివ, నగిరెడ్డి గణేష్, నాని, శివ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు..

ఎలమంచిలి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ తెలిపారు. జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో ప్రథమ సంవత్సరం నుండి 519 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం 465 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేశామని, పరీక్షా కేంద్రం వద్ద సీసీటీవీలో పరిరక్షణలో పరీక్షలు జరుగుతున్నాయని, పరీక్షా కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. చుట్టుపక్క ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రానికి రావడానికి ప్రభుత్వం బస్సు సదుపాయం కూడా కల్పించిందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి 8:30 కి చేరుకోవాలని సూచించారు.

## ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు



నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు ప్రిన్సిపల్ డా. ఎం.శివయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. బోటనీ అధ్యాపకులు వరప్రసాద్ విద్యార్థులు తయారుచేసిన పలు విభాగాలకు చెందిన వైజ్ఞానిక ప్రాజెక్టులను సందర్శించి పలు రకాల సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ శాస్త్రజ్ఞుల గొప్ప ఆవిష్కరణ గురించి, వారి సేవలను వివరించారు. పలువురు విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెదబోదుగల్లం హైస్కూల్‌లో సైన్స్ దినోత్సవం






నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలం పెదబోదుగల్లం హైస్కూల్‌లో శుక్రవారం హెచ్.ఎమ్. చోడిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. సైన్స్ పరిశోధనల్లో సి.వి.రామన్ చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. చదువంటే ఇంజనీరింగ్, వైద్యవిద్య ఒక్కటేకాదని, ఆలోచించగలిగే శక్తి,సామర్థ్యం విద్యార్థి దశనుండే అలవరచుకుంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు. రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజునే జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకొంటున్నామన్నారు. ఆయన స్పెక్ట్రోగ్రఫీ అనే పరికరాన్ని తయారుచేశారని దీనిద్వారా పదార్థనిర్మాణం, కాలపరిమితి, ఆకృతి తదితర అంశాలను కనుగొనవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫాల్గొన్నారు. మండలం ఎంఈఓలు నరేష్, వేమగిరి నూకరాజులు ఆయా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ డే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మారుతున్న కాలాన్ని బట్టి పెరుగుతున్న శాస్త్రీయ సాంకేతిక రకాల పరిస్థితులను తెలుసుకొని నూతన విధానంలో అడుగుపెట్టడం ఎంతో గొప్ప భాగ్యమని వారన్నారు. వేంపాడు, నక్కపల్లి, నక్కపల్లి బాలికోన్నత పాఠశాల, దేవవరం, చిన్న దొడ్డుగల్లు, ఉద్దండ పురం, గుడిచర్ల తదితర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఈ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించి అందజేశారు.

## పట్టణంలో రహదారులు పాడయ్యాయి..

### మరమ్మతులకు సహకరించండి... పరిశ్రమ ప్రతినిధులకు వినతి.!

నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



నక్కపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న కొన్ని వీధుల్లో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆ దెబ్బ తిన్న రహదారులకు సిఎస్సార్ నిధులు ద్వారా బాగు చేయాలంటూ హెట్టిరో జిఎం ఎం. సుబ్బారెడ్డికి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, సర్పంచ్ నేతల జయ రత్న కుమారి, వార్డు సభ్యులు గొడుగులు బంగారు రాజు, గ్రామానికి చెందిన పలువురు పెద్దలు కలిశారు. ఈ సందర్భంగా హెట్టిరో జిఎం సుబ్బారెడ్డికి పట్టణంలో పాడైన రోడ్లు పరిస్థితులను వివరించారు. సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అద్దాల వీధినుండి నూకాలమ్మ గుడి వరకు, కొత్తపేట జాతీయ రహదారి నుండి చాకలి దేముళ్ళు ఇంటి వరకు, హై స్కూల్ నుండి జూనియర్ కాలేజీ వరకు, సాయిబాబా గుడి నుండి ఉప్మాక రోడ్డు నూకాలమ్మ గుడి వరకు, ఆర్టీసీ బస్టాండ్ నుండి టీచర్ కాలనీ వరకు పూర్తిచేయాలని కోరారు. ఆయన కలిసిన అనంతరం మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మాట్లాడుతూ నక్కపల్లి పట్టణానికి ప్రజల అవసరాల గుర్తించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విషయంలో సహకరించారని అన్నారు. నక్కపల్లి పంచాయతీ పరిధిలో కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి చేశారని అందులో భాగంగా నూకాలమ్మ గుడి వద్ద వాటర్ ప్లాంట్,నూకాలమ్మ ఆలయ అభివృద్ధి, కల్యాణ మండపం, క్రీడాకారులకు హాకీ క్రీడాప్రాంగణం అభివృద్ధి, పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ 50 పడకల ఆసుపత్రి అభివృద్ధి,స్మశానవాటిక ప్రహరీ గోడ నిర్మాణం,ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సి ఎస్ ఆర్ ద్వారా సేవలందిస్తున్నారని ఎంతో సంతోషదాయకం అన్నారు. చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని హెట్టిరో ఫైనాన్స్ డైరెక్టర్ సుబ్బారెడ్డి చెప్పినట్లు నానాజీ తెలిపారు. ఆయనను కలిసిన వారిలో అంబి, టైలర్ బుజ్జి, మాసర్ల బూసి, మామిడి శివ, తంగేళ్ల ఉమామహేశ్వరరావు తదితరులు ఉన్నారు.




## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు.. ఏర్పాట్లు పూర్తి.!

నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల కేంద్రాల్లో శనివారం నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. మార్చి ఒకటి నుంచి 15 రోజులు పాటు పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలకు అత్యధికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి 446 మంది, ఏపీ రెసిడెన్షియల్ కళాశాలలో 594 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరు కానున్నారు. పరీక్షల నిర్వహణపై కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి,రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సువర్ణ రత్న కుమారి కు తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో శుక్రవారం చర్చించారు. ఉదయం పరీక్షా సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలపై పూర్తి వివరాలు తెలియజేశారు. నిర్దేశించిన సమయానికి విద్యార్థిని, విద్యార్థులు హాల్ టికెట్‌తో హాజరుకావాలని, సమయపాలన పాటించాలని, ఉదయం 9 నుండి 12 గంటల వరకు జరుగుతాయని విద్యార్థిని, విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద సీఐ కే.కుమారస్వామి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. గుడిచర్ల పిహెచ్సి ఆధ్వర్యంలో వైద్య శిబిరంతోపాటు విద్యార్థులకు మంచినీటి సౌకర్యాలు కూడా కల్పించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. పరీక్షలు చక్రంలో జరిగినట్లు విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించాలని ప్రిన్సిపాల్ శ్రీదేవి కోరారు.

## రైతులు సేంద్రియ సహజ వ్యవసాయం ఆచరించాలి: వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్



నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

వ్యవసాయం లో విచక్షణ లేని రసాయన ఎరువులు ,తెగుళ్ళు,పురుగు మందులు వాడటం వలన ఆరోగ్య ఇబ్బందులు పర్యావరణ కాలుష్యము ఆస్కారం వున్నందున రైతులు సహజ వ్యవసాయం పై దృష్టి సాధించాలని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ నిర్వహించే సహజ వ్యవసాయం ప్రభుత్వం ప్రోత్సహించే ఈ కార్యక్రమం, రైతులను రసాయనాల నుంచి సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ప్రకృతికి అనుగుణంగా వ్యవసాయం చేయడమే సహజ వ్యవసాయం ఇందులో భాగముగా ప్రస్తుత రైతులకు సహజ వ్యవసాయం ప్రోత్సహించడం అవసరని శుక్రవారం నక్కపల్లి మండలంలో మండల మహిళా సమాఖ్య వద్ద ఏపీ సీఎం ఎఫ్ కన్వర్జెన్సీ సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సహజ వ్యవసాయం ఆవశ్యకత వివరించారు. నక్కపల్లి మండలం ఏపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా సమాఖ్య సమావేశాల్లో రైతులు అందరూ సహజ వ్యవసాయం ఆచరించేలా గ్రామాల్లో ప్రోత్సహిస్తాని తెలిపారు. తరువాత ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది వెంకటలక్ష్మి, భవాని సహజ వ్యవసాయం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఆర్ఎస్‌కె సిబ్బంది, వెలుగు సీసీలు, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

## ఘనంగా అన్న సమారాధన .. తరలి వచ్చిన భక్తులు

నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలంలోని పెద్ద తీనార్ల శివారు దొండవాక గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా గంగమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వేలాది మంది భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేశారు. అన్న సమారాధన లో భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## రహదారి పనులకు శంకుస్థాపన.!



నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తీనార్ల శివారు దొండబాక గ్రామం పాఠశాల భవనం నుంచి సముద్రం వరకు కిలోమీటర్ మేరకు ఏర్పాటు చేసే రహదారికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ పనులకు హెటిరో పరిశ్రమ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ముందుకు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని ఆ గ్రామ నాయకులు మైలపల్లి అమ్మోరయ్య, అప్పలరాజు అన్నారు. ఈ రహదారి ఏర్పాటు వలన ఈ ప్రాంతపు మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

## నక్కపల్లిలో మోడల్ పోలీస్ స్టేషన్.. నిర్మాణ కొలతలపై సమీక్ష.!





నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సారథ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న నక్కపల్లి కేంద్రంగా నిర్మించే మోడల్ పోలీస్ స్టేషన్‌కు నిర్దేశించిన స్థలంలో నిర్మాణానికి సంబంధించిన పనులు విషయమై వాస్తు పండితులతో శుక్రవారం సమీక్షించారు .రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత బాధ్యతలు చేపట్టిన అనంతరం నక్కపల్లిలో మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మించాలని ముందుకు వచ్చి ప్రస్తుత పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పెట్రోల్ బంకు పక్కనే ఉన్న స్థలంలో స్థల పరిశీలన చేసిన విషయం పాఠకులకు తెలిసిందే.! ఈ మేరకు ఆమె అదేశాల మేరకు నిర్మాణ మ్యాప్ ని బట్టి వాస్తు పండితులతో సిఐ కె.కుమార్ స్వామి, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ లు కలసి చర్చించారు. దానికి సంబంధించిన నిర్మాణ కొలతలపై పూర్తిస్థాయిలో వాస్తు పండితులు సమక్షంలో మాట్లాడారు. హెూమ్ మంత్రి అనిత ఆదేశాలకు మేరకు త్వరలో నిర్మాణం చేపట్టనున్నట్లు కొప్పిశెట్టి వెంకటేష్ చెప్పారు. వెంకటేష్ తో పాటు టిడిపి నాయకులు కక్కిరాల సురేష్, నున్న కాశీ విశ్వనాథ్ ,కర్రీ ఆంజనేయులు, నరేష్, ఆకేటి సత్యనారాయణ ,కొప్పిశెట్టి వీరబాబు ఉన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..

ఎలమంచిలి, ఫిబ్రవరి 28 ,ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కె.పురుషోత్తపురం నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు మల్లిపాటి సత్యనారాయణ మాట్లాడుతూ సివి రామన్ జీవిత విశేషాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీపీ కె.విజయ బాబు సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకం గురించి ప్లాస్టిక్ భూతం, చెట్లు వలన కలిగే మేలు గురించి రెండు ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయురాలు కే సుధారాణి ,సిహెచ్ నాగరత్నం. జే సూర్య ప్రకాశరావు బి .అనురాధ నస్రిన్,జి. సర్వేశ్వరరావు మొదలగుఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజలను నిరాశ పరిచిన బడ్జెట్

అనకాపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

రూ. 3.22 లక్షల కోట్ల అంచనా వ్యయంతో ప్రవేశపెట్టిన భారీ బడ్జెట్, రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి తోడ్పడేదిగా లేదని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు అన్నారు. పైగా లక్షల కోట్లు అదనంగా అప్పు తేబోతున్నారు. మరో 80 వేల కోట్లు ద్రవ్యలోటు ఉంది. దాన్ని పూడ్చుకోడానికి ప్రజలపై అదనపు భారాలు వేసేదిగా ఉందని అన్నారు. అన్ని పథకాలకు కేటాయింపులు చూపడం కోసం ఆచరణాత్మకం కాని ప్రతిపాదనలు చేసినట్లు అనిపిస్తోందని అన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలకు కేటాయింపులు చూపినా టిడిపి కూటమి మేనిఫెస్టోలో పేర్కొన్న యువతకు నిరుద్యోగ భృతి గురించి మాట మాత్రం ప్రస్తావించకపోవడం అన్యాయమని అన్నారు. గత ప్రభుత్వం కన్నా ఎక్కువగా అప్పుల ఊబి, భారాల మోత తప్పని స్థితిని ప్రభుత్వం తీసుకొస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండి భారాలు పడకుండా ఎదుర్కోవాలని అన్నారు.

# జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకూడదు : జిల్లా ఎస్పీ



చీపురుపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు చర్యలు పటిష్టంగా చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులకు సూచించారు. గురువారం నాడు చీపురుపల్లి శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జరగుతున్న జాతర ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెల రెండు, మూడు, నాలుగు తేదీలలో మూడు రోజుల పాటు లక్షలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొనున్న నేపథ్యంలో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు పటిష్ట చర్యలను చేపట్టాలని ఆయన సూచించారు. ప్రత్యేకించి సాంస్కృతిక కార్యక్రమాలు జరిగే ప్రాంతంలో కుమ్ములాటలు గలాటాలు జరగకుండా చూడాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్ సంబందించి ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునే సమయంలో దొంగతనాలు ఆకతాయిల అల్లర్లు తాగుబోతుల వీరంగాలు లేకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జాతర ప్రాంగణంలో ఎటువంటి అశ్లీల సాంస్కృతిక కార్యక్మాలు జరపకూడదన్నారు. అదేవిధంగా బెట్టింగ్‌లు బోకటలు, పేకటాలు, ఆగడాలను కనిపెట్టాలన్నారు. అనుమానితులు లేని డ్రోన్లను ఎగరవేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సిసి కెమెరాలు పర్యవేక్షణలో సిబ్బంది నత్యం జాతరలో జరుగుతున్న సంఘటనలను పరిశీలించాలన్నారు. జాతర ప్రాంగణంలో పోలీసు సిబ్బంది మోనటరింగ్ కోసం శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యకమంలో డిఎస్పీ రాఘవులు, రాజాం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అశోక్‌కుమార్, చీపురుపల్లి ఎస.ఐ ఎల్.దామోదర్‌రావు, గరివిడి ఎస్.ఐ లోకేశ్వరరావు, ఎస్బి ఎస.ఐఔ ఎ.వి లీలావతి ఆలయ కమిటీ కార్యవర్గ ప్రతినిధి గవిడ నాగరాజు, చీపురుపల్లి, గరివిడి, మెరకముడిఆం మండాల పోలీసు సిబ్బంఇ అధికారులు పాల్గొన్నారు.

# వాగ్దేవి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

కొత్తవలస, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండలం కేంద్రంలో తుమ్మికాపల్లి గ్రామం లో వాగ్దేవి విద్యాసంస్థల అధినేత కోటిన మహేశ్వరరావు ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా వాగ్దేవి విద్యాసంస్థలు అధినేత కోటిన మహేశ్వరరావు ఆధ్వర్యంలో మహ శివరాత్రి సందర్భంగా వాగ్దేవి డిఫెన్స్ అకాడమి ప్రాంగణంలో ప్రత్యేక పూజ కార్యక్ర మాలు నిర్వహించారు. శివలింగ దీపాలంకరణ హోమాలు చిన్నారులచే ప్రత్యేక సాంస్కృతి కార్యక్రమా లు రుద్రాబిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దామోదర సంజీవయ్య వైస్ చాన్సలర్ సూర్యప్రకాష్, మాజీ వైస్ చాన్సలర్ ముత్యాలనాయుడు, మాతాజీ, బ్రహ్మకుమారీస్ వాగ్దేవి విద్యాసంస్థలు డైరెక్టర్ ప్రవీణ్, ఆంధ్రయూనివర్సిటీ ప్రొపెసర్ చంద్రమౌళి, ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, మాజీ ఎంపిపి గొరపల్లి శివ, తుమ్మికాపల్లి మాజీ సర్పంచ్ అప్పలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటి మహేశ్వరరావు మాట్లాడుతూ తన కళాశల ఆవరణలో ప్రత్యేక శివరాత్రి పూజలు నిర్వహించుకోవడం చాలా ఆనంగా ఉందని దీనికి విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పూర్తిగా సహకరించడం బ్రహ్మకుమారిల ఉపన్యాసాలు వేద పండితులతో అబషేక కార్యక్రమాలు వల్ల కార్యకమం విజయవంతంగా నిర్వహించగలుతుతున్నామన్నారు.

# నందిగాంలో పొలంబడి

తెర్లాం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలంలో నందిగాం గ్రామంలో వ్యవసాయ అధికారులు రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించి ప్రస్తుతం పండించే వరి పంటలు చేపట్టాల్సిన మైలేన యాజమాన్యా పద ్ధతులపై వివరించడం జరిగింది. గ్యాస్ పొలంబడి రైతులకు ఏ విధంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేందకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులుపై వివరించడం జరిగింది. రైతులు సందేహాలను నివృత్తి చేసుకోవడానికి రామాలయం వద్ద సమావేశం పరచడం జరిగింఇ అదేవిధంగా రైతులతో క్షేత్ర పర్యటన చేయడం ద్వారా పొలంలో ప్రస్తుతం ఆశించి ఉన్న అగ్గి తెగులు, సీక పురుగు సమగ్ర యాజమాన్యం చర్యలను రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా రసాయనాలు ఎక్కువగా ఉపయోగించడం వల్ల మనకు ప్రకృతికి హాని కలుగుతుందని కాబట్టి సహజ సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను రైతులు ఆచరించాలని తెలియజేయడం జరిగింది. రైతులకు ఖరీఫ్ సిద్ధమయ్యే ముందు రసానిక ఎరువులపై ఆదారపకుండా జీవామృతాలను ఏ విధంగా తయారు చేసుకోవాలో తెలియజేసి కొంతమంది రైతులకు ప్రత్యఓంగా తయారు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సునీత, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్, కృష్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నందిగాం గ్రామ పెద్దలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బొబ్బిలి గ్రోత్‌సెంటర్ వద్ద ఆందోళన -సిఐ, ఎమ్మెల్యేతో పరిష్కారం

బొబ్బిలి:పిబ్రవరి 28ప్రభాతవార్త:



బొబ్బిలి గ్రోత్‌సెంటర్‌లో కళాశీ సంగం అద్యక్షుడు బోగాది అప్పలస్వామి, దంతులూరి వర్మ ఆధ్వర్యంలో వేగన్‌కువెల్లు చున్న బియ్యం లారీలను అడ్డుకొని నిరసన తెలియజేయడంతో అందోళన చేసారు. 40సవంత్సరాలు నుంచి బొబ్బిలి రైల్యే వేగన్ పాయింట్ వద్ద బొబ్బిలి కళాశీలు లోడింగ్అన్ లోడింగింగ్ చేస్తూన్నారు. ఇటీవల ఇక్కడ నుంచి కోమటిపల్లి రైల్వే వేగన్‌లోడింగు పాయింట్ పెట్టి ఇక్కడ కళాశీల ఒప్పనపందం

# కూటమి సర్కార్ మూడు ముక్కలాట




సాలూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీలు కలిసి మూడు ముక్కలాట ఆడుతోందని అలాగూ పూర్తి బడ్జెట్ ప్రవేశపెడతామని చెప్పడంతో ప్రజలు సూర్ 6 పథకాలు కోసం ఆసక్తితో ఎదురు చూస్తున్నారని మాజీ డిప్యూటీ సీఎం పీడక రాజన్నదొర కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ మా అధినేత జగన్మోహన్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు ప్రజలు నెలకు రెండు మూడు పథకాలు ద్వారా లబ్దిపొందేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని స్పష్టం చేశారు. అందువల్ల పార్టీ శ్రేణులతో కలిసి పట్టణ మున్సిపాలిటీ వార్డులలో అలాగే గ్రామాలలో ఉన్న పంచాయతీలలో ప్రభుత్వాల తీరున ప్రజలతో కలిసి ప్రశ్నిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా కూటమి సర్కార రెడ్‌బుక రాజ్యాంగం అమలు చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. అలాగే హామీలు గుప్పించి చంద్రబాబు ప్రభుత్వం గెలిచిన తరువాత ప్రజలకు గుండుసున్న మిగిల్చిందని మాజీ డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేవంలో పార్టీ నాయకులు అప్పలనాయుడు, గిరి రఘు, పిరిడి రామకృష్ణ, గొర్లి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎంవిజిఆర్ కళాశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

విజయనగరం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త




ఎంవిజిఆర్ కళాశాలలో 27వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ క్యాంపెస్‌లో స్టూడెంట్ ఫెడరేషన ఆఫ్ యూత్, ఎన్.వి.ఎన్ బ్లడ్‌బ్యాంకు, న్యూలైఫ్ బ్లడ్ సెంటర్‌తో కలిసి స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంవిజిఆర్ కళాశాల డైరెక్టర్ పి.ఎస్.సీతారామరాజు సందర్శించి శరీరంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నందున ప్రతి నెల రక్తాన్ని ఎక్కించాల్సిన తలసేమియా వ్యాదిగ్రస్తులకు స్వచ్ఛందంగా రక్తదానం చేసినందుకు విద్యార్థులు, సిబ్బందిని అభినంధించారు. విద్యార్థులు విద్యార్థులు కూడా ఇలాంటి కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు, అద్యాపకులు రక్తదాన శిబిరంలో పాల్గొని 92 యూనిట్ల రక్తదానం చేసి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ వై.ఎం.సి శేఖర్ , డీన్ ప్లేస్‌మెంట్స్ ఎం.సునీల్ ప్రకాష్, ఎన్.ఎస్.ఎస్, ఎఫ్‌వైఎఫ్‌పి కోఆర్డినేటర్ ఎన్.షణ్ముఖరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# బియ్యం రేషన్ కార్డు దారులు ఈకెవైసీ చేయించుకోవాలి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

బియ్యం కార్డుల్లో ఉన్న ప్రతి ఒక్కరు రేషన్ డిపో డీలర్ వద్ద ఉన్న ఈ పాస్ మిషన్‌తో ఈకెవైసీ చేయించుకోవాలని తహసీల్దార్ బి.సుదర్శనరావు శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. నెల్లిమర్ల మండలంలోకవైసీ చేయించుకోవాల్సిన వారు ఇంకా 7,109 మంది ఉన్నారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఆయన సూచించారు.

# కూటమి ప్రభుత్వ బడ్జెట్ భేష్ : జనసేన నాయకుడు గురాన అయ్యలు

విజయనగరం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి

శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మూడు లక్షల కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్ సంతృప్తికరంగా ఉందని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజామోదయోగ్యమైనదని ప్రశంసించారు. గత వైసిపి ప్రభుత్వ బడ్జెట్ కొందరికి మాత్రమే లాభదాయకమైనదిగా ఉండేదన్నారు.కానీ కూటమి ప్రభుత్వ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ప్రధానంగా అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డ సూపర్‌సిక్స్ పథకాలకు ఈ బడ్జెట్‌లో కేటాయిపులు చేయడం అభినందనీయమన్నారు. కరువు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేలా ఏపి బడ్జెట్‌లో కేటాయింపులున్నాయని ఆయనన్నారు. ఆర్థిక లోటు ఉన్నా కూడా సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పోలవరం,అమరావతికి భారీ కేటాయింపులు చేయడం హర్షణీయమన్నారు.

# అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్ : విజయనగరం ఎమ్మెల్యే అదితి

విజయనగరం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి



రాష్ట్ర శాసనసభలో శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు అన్నారు. గత వైసిపి ప్రభుత్వ విధ్వంసకర పాలన వలన రాష్ట్రం ఎన్ని కష్టాల్లో ఉన్నప్పటికీ స్వర్ణాంధ్ర సాధనగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఉందని, గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. డిఎస్సీ, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, దీపం 2 ఇలా అనేక పథకాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయిం చారని తెలిపారు. బిసి, ఎస్.సి, ఎస్.టి మైనారిటీ వర్గాల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించార న్నారు. అదే విధంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు, ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు పెద్దఎత్తున నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు.

# గడసాంలో అర్ధరాత్రి చోరీ



దత్తిరాజేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

మండల పరిధిలోగల గడసాం గ్రామంలో తుపాకుల సూరమ్మ ఇంట్లో అర్థరాత్రి సమయంలో చోరీ జరిగినట్లు గ్రామస్తులు తెలపగా బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు క్లూస్ టీంతో వచ్చి చోరీ జరిగింది. ఇంటిని శుక్రవారం పరిశీలించారు. ఇంటిలో పోయిన వస్తువులు బంగారు గాజులు చెవిలో దిద్దలు మెండలో బిల్ల సుమారు తులం పావు బంగారు, ప్రాంశరీనోట్లు దొంగలించారని బాదితురాలు తెలపగా పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్మమ్మ అనే9 ఆమె రాత్రి ఇంట్లో లేకపోవడంతో కొడుకుతో కొంతమంది స్నేహితులు జట్టు కూడా మద్యం సేవించి ఆయన నిద్రమత్తులో ఉండటంతో దొంగలు దొంగతనానికి పాల్పడ్డారన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి అనుమానం ఉనన వ్యక్తులు దగ్గర వేలిముద్రలు తీసుకుని దొంగలించిన వ్యక్తులను త్వరలో పట్టుకుంటామని హామీ ఇచ్చారు.

# బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు పెద్దపీట ఎమ్మెల్యే

శృంగవరపుకోట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



కూటమి ప్రబుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశారని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. శుక్రవారం శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన రాష్రట బడ్జెట్‌పై ఎమ్మెల్యే కోళ్ళ ప్రశంసలు కురిపించారు. వ్యవసాయ 48,340 కోట్లు, ఎన్టీఆర్ బరోసా పెన్షన్ల పథకం కోసం 27,518 వేల కోట్లు, తల్లికి వందనం 9,407 కోట్లు మద్యాహ్నాభోజనం ఆదరణ, ఇలా పలు సంక్షేమ పథకాలు కోసం బడ్జెట్‌లో వేలాది కోట్ల రూపాయలు కేటాయించడం హర్షణీయమన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో సక్రమంగా సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం వల్ల పేద ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆమె తెలిపారు. వైసిపి ప్రభుత్వం చేతకాని పాలన వలన రాష్ట్ర పూర్తిగా అప్పుల్లో కూరుపోయిందని తెలిపారు. బడ్జెట్‌ను రూపొందించిన ఆర్థిక మంత్రి పయ్యావలు కేశవ్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

# జన రంజకంగా రాష్ట్ర బడ్జెట్ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి



పాచిపెంట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని రంగాల వారిని ఆశాజనంగా ఉందని, సంక్షేమ పథకాలు అమలే ధ్యేయంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బడ్జెట్ ప్రవేశ పెట్టబడిందని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ముఖి సూర్యనారాయణ అన్నారు. మండలంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఆద్భుతంఆ ఉందని పేదల సంక్షేమమే సంక్షేమ పథకాఊ అమలుకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు.

# కోడిమాంసం, కోడిగుడ్లపై అపోహాలు వీడాలి

## నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ రామారావు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



కోడిమాంసం, కోడి గుడ్లు తినడం పై ప్రజలు అపోహాలను తొలగించుకోవాలని నగర పంచాయితీ వైస్ ఛైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. వెన్‌కాబ్, స్థానిక కోళ్ల వ్యాపారి పెనుమత్స సీతారామరాజు (బుజ్జి) ఆధ్వర్యంలో నగర పంచాయతీ పరిదిలోని జరజాపుపేట లో శుక్రవారం చికెన్ అండ్ ఎగ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైస్ ఛైర్మన్ రామారావు, పలువురు కౌన్సిలర్లు చేతుల మీదుగా సుమారు 300 కిలోల వండిన మాంసాన్ని , 2000 ఉడికించిన గుడ్లను గ్రామస్తులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సముద్రపు రామారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాలో ఓ ప్రాంతంలో కొన్ని కోళ్లకు బర్డ్ ఫ్లూ అనే వ్యాధి సోకడం వల్ల భయంతో చాలా మంది కోడి మాంసం, కోడి గుడ్లను తినడం మానేశారని, కోడి మాంసాన్ని,కోడి గుడ్లను తినడం వల్ల మనుషులకు ఎలాంటి నష్టం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెన్‌క్యాబ్ ప్రతినిధులతో పాటు పెనుమత్స అప్పలరాజు,కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, గ్రామ పెద్దలు నల్లి శ్రీను,పాండ్రంకి సత్యనారాయణ, తుమ్మ్మ నారాయణమూర్తి, ఎం.ఎం.నాయుడు, కాళ్ల రాజశేఖర్, నల్లి శేఖర్,మన్యపురి మోహనరావు, తుమ్మ్మ వెంకటరమణ, మద్దిల అప్పన్న, అవనాపు మురళీకృష్ణ, ఉంద్రు శ్రీనివాసరావు, పెనుమత్సప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ బాలల సంరక్షణ కార్యక్రమం విజయవంతం చేయాలి

కురుపాం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



బాలల సంరక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని పొగ్రాం ఆఫీసర్ డాక్టర్ రఘుకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలో మొండెంకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వలస బల్లేరులో ఇర్వహిస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఎంసిడిసిడి సర్వే ఎలా నిర్వహిస్తున్నది తెలుసుకున్నారు. వసతి గృహాలలో విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షలు నిర్వహించిన విద్యార్థుల వివరాలు నమోదు చేయాలన్నారు. ఆయనతో పాటు మొండెంకల్ వైద్యాధికారిణి డాక్టర్ ప్రజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇఎస్ఐ ఆరోగ్య బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ఇఎస్ఐ ఆసుపత్రి ఆధ్వర ్యంలో అమలు చేస్తున్న ఆరోగ్య బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నెల్లిమర్ల ఇఎస్ఐ ఆసుపత్రి ప్రధాన వైద్యుడు డాక్టర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. పట్టణంలోని ఆదిత్య పబ్లిక్ స్కూల్‌లో ఇఎస్ఐ 74వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు.ఇఎస్ఐ ఆధ్వర్యంలో నిక్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఇఎస్ఐ విజయనగరం లోకల్ ఆఫీస్ మేనేజర్ భేగ్ వివరించారు. ప్రతి ఇఎస్ఐ కార్డు దారులు ఇఎస్ఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సుమారు 150 రకాల ఖరీదైన మందులు ఆసుపత్రిలో సిద్దంగా ఉన్నాయని అన్నారు. ఆసుపత్రి సిబ ్బంది సాయి సంతోష్, జిఎం లావణ్య, జి.మేరీలావణ్య, పూడిబాబు, కె.శంకరరావు, ఆదిత్య పాఠశాల కరస్పాండెంట్ వి,సూరిబాబు,హెచ్ఎం వి.అమృత తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

# గొలుసు దొంగతనాలక పాల్పడుతన్న చోరులకు డ్రోన్ ద్వారా చెక్

గరుగుబిల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు ఇటీవల చినమేరంగి, వీరఘట్టం, గరుగుబిల్లి, సీతానగరం, బలిజిపేట ఏరియాలలో మారుమూల ప్రాంఆల్లో గొలుసు దొంగతనాకు పాల్పడిన ఒక వ్యక్తిని పట్టుకోవవానికి గరుగుబిల్లి పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. సదరు నిందితుడు నల్లని పల్సర్, మోటారుబైకపై ముఖానికి మాస్క్ ధరించి హాల్మెట్ పెట్టుకుని తన గుర్తింపును దాచిపెట్టి, గ్రామీణ మారుమూ ప్రాంఆల్లో ఒంటరిగా వెళుతున్న మహిళను లక్ష్యంగా చేసుకుంటున్నాడు. ఆ వ్యక్తి బస్సు కోసం లేదా పొలం పనుల కోసం వెళుతున్న ఒంటరి వమిళలను మంచిగా మాట్లాడి బండిపై లిఫ్ట ఇస్తానని నమ్మించి కొంత దూరం తీసుకెళ్ళి నిర్మాణష్య ప్రాంతాల్లోకి వెళ్ళిన తరువాత చుట్టుపక్కల ఎవరూ లేని సమయంలో వారి మెడలో ఉన్న బంగారు ఆభరణాలను బలవంతంగా తెంపుకుని పారిపోతున్నాడు ఈ ఘటనలు గతంలో గరుగుబిల్లిలో జరగినందున శుక్రవారం పార్వతీపురం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేవాలు ప్రకారం గరుగుబిల్లి ఎస్.ఐ రమేష్‌నాయుడు సిసిఎస్ ఏఎస్ఐ బెడ్సన్ హెచ్ రామకృష ఆధ్వర్యంలో డ్రోన్ హ్యాండోలర్ ఎగురవేసి గాలించారు. సదరు చైన్ దొంగతనాల వయక్తి పేకాట , నాటు సారా, ఎవరైనా ఏమైనా సమాచారం తరలినట్లయితే డయల్ 100, 112 నెంబర్లకు అందుబాటులో ఉన్న పోలీస్‌స్టేషన్‌లకు పోన్ చేసి వెంటనే తెలియజయాల్సిందిగా గరుగుబిల్లి ఎస్.ఐ రమేష్‌నాయుడు తెఇపారు. సమాచారం ఇచ్చిన వారికి తిరిగి పారితోషికం ఇవ్వబడుతుందని గరుగుబిల్లి పోలీసులు ప్రకటించారు.

# ఘనంగా సైన్స్‌డే



లక్కవరపుకోట, పిబ్రవరి 28 ప్రభాతవార్త

మండంలోని జాతీయ సైన్స్‌డే ఉత్సవాలను జమ్మాదేవిపేట మహాత్మాజ్యోతి బా పూలే బి.సి బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ యు.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కొట్యాడ ఉన్నత పాఠశాలలో హెచ్.ఎం పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సి.వి.రామన్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించాఊ. రామన్ ఎఫెక్ట్ అంటే ఏమిటంటే దానిని సి.వి.రామన దీనికోసం కనిపసెట్టారనే విషయాలను ప్రయోగ పూర్వకంగా ఫిజిక్స్ ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# టి.బి రహిత పార్వతీపురం మన్యం




పార్వతీపురం ,పిబ్రవరి 28 ప్రభాతవార్త

టి.వి రహిత పార్వతీపురం మన్యం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా టి.బి.నియంత్రణ అధికారి డాక్టర్ వినోద్‌తో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రదాన మంత్రి టి.బి ముక్త్ భారతి అభియాన్ పథకం కింద టి.బి రోగులకు పోషకాహారం సహకారం అందించడానికి నియ్ మిత్రలుగా నమోదు చేసుకోవాలని జిల్లా పౌరులకు విజ్ఞప్తి చేశారు. టి.బి రోగులకు పోషకాహారం మద్దతు కోసం నిక్షయ మిత్రులుగా నమోదు చేసుకున్నవారు నెలకు 700 చొపర్ప గరిష్టింగా ఆరునెలలు వరకు మొత్తం 42 వంద ఆర్థిక సహాయం అందించవచ్చని స్వయంగా నిక్షయ్ మిత్రగా నమోదు చేసుకుని టి.బి రోగులకు సహాయం అందిస్తున్నామన్నారు. నియక్ష యిత్రలుగా నమోదు చేసుకోవడానికి 9440365134 నెంబర్‌ను సంప్రదించాన్నారు.

# ఘనంగా టైలర్స్ డే

రామభద్రపురం, పిబ్రవరి 28 ప్రభాతవార్త



మండలంలో గల టైర్స్‌కు మొత్తం చేయూత నందివ్వాలని టైలర్స్ సంక్షేమ సంఘం నాయకుడు చింతలపూడి కృష్ణమూర్తి కోరారు. మండల పరిధిలో ఆరికతోట గ్రామంలో శు క్రవారం ప్రపంచ టైలర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైలర్స్ సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు రూపొదించాలని కోరారు. అయితే ప్రస్తుతం ప్రపంచ వాయప్తంగా రడీమేడ్ దుస్తుల వస్తున్నందున లైటర్ జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయన్నారు. అనంతరం టైలరింగ్ నేర్పిన గురువు పున్న వెంక్టరావును దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు శీరాపు బాస్కరరావు, పెంకి రాము, బొజ్జల నారాయణరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కళ్లజోళ్ళ పంపిణీ

గరివిడి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండలంఒలని కాపు శంబాం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కళ్ల జోళ్లని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాము శుక్రవారం పంపిణీ చేశారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నేత్ర పరీక్షలను నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు కళ్ల జోళ్ల పంపిణీ చేసి విద్యార్థుల్లో ఆనందం నింపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.ఎం పైల పావనీ, సంద్య, ఉపాధ్యాయులు, మోహన్ కృష్ణ, చల్ల సింహచలం, తదితరులు పాల్గొన్నారు.

# భార్య మందలించిందని భర్త మృతి



దత్తిరాజేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

భార్య మందలించిందని కోపంతో భర్త మామిడి పెంటయ్య (47) పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన మండంలోని వంగర గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. భార్యత సత్యవతి ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నా భర్తతో వివాహమై 30 సంవత్సరాలు గడిచాయని నాకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని మా ఇద్దరు కుమార్తెలకు వివాహం చేశామని ఒక్క కుమారుడు ఉన్నాడని నా భర్త వ్యవసాయ కూలి మీద బతుకుతున్నామని కూలి డబ్బులతో మద్యం సేవించి రోజుకి ఇంటికి రావడంతో భార్యభర్తల మద్య చిన్న చిన్న గొడవలు ఆడుకుని మళ్లీ కలిసి పోయేవారమని రోజులాగే మళ్లీ మద్యం తాగి ఇంటికి రావడంతో రోజు తాగిస్తే మనం ఎలా బతుకుతామని భార్య మందలించడంతో ఆవేశంతో ఇంటి నుంచి బయటకు వెళ్ళి పోయి చెరువుగట్టు మీద పురుగులు మందు తాగి ఉన్నాడని గ్రామస్తులు ఎవరో భార్యకు సమాచారం ఇవ్వటంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని కోన ఊపిరితో ఉన్న భర్తను గజపతినగరం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైద్యం విజయనగరం తీసుకెళ్ళగా మార్గమద్యలో మృతి చెందాడని భార్య కన్నీరుమున్నీరైంది. భార్య ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నారు.

# పిఎం జీవన జ్యోతి భీమా చెక్కు అందజేత

నెల్లిమర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



గుర్ల మండలం చింతలపేటకు చెందిన గేదెల పైడిరాజు ఇటీవల మరణించిన దృష్ట్యా పిఎం జీవనజ్యోతి భీమా మొత్తం రెండు లక్షల రూపాయిల చెక్కును ఆమె భర్త గేదెల రాముకు ఎపిజివిబి జరజాపుపేట బ్రాంచిమేనేజర్ పాండ్రంకి రవికుమార్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమా పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పి.ఎం జీవన జ్యోతి పథకానికి ఏడాదికి 436 రూపాయిలు చెల్లిస్తే సహజ మరణానికి రెండు లక్షలు, ప్రధాన మంత్రి సురక్ష భీమా పథకానికి 20 రూపాయిలుచెల్లించడం వల్ల ప్రమాద భీమా రెండు లక్షల రూపాయలు వర్తిస్తుందని అన్నారు. ఈ సదుపాయాలను ప్రతి ఒక్కరు సది ్వనియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార ్యక్రమంలో బ్రాంచి మేనేజర్ పాండ్రంకి రవికుమార్‌తో పాటు ఫీల్డ్ ఆపీసర్ లక్ష్మీవాణి, క్యాషియర్ భోజంకి రమణ, సిఎస్‌పి గొర్లె సత్యనారాయణ, గ్రామ పెద్ద పిల్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగునికి యూట్యూబ్ స్టార్ రమణ ఆర్థిక సాయం



రణస్థలం, ఫిబ్రవరి 28ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా లావేరు మండలంలోని బెజ్జిపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఉమరామలింగేశ్వర ఆలయ మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన విజయనగర ం రిషి ఈవెంట్స్‌లో పుష్పా-2 చిత్రంలోని గంగో రేణుక తల్లీ సాంగ్‌కు అద్భుతమైన నృత్య ప్రదర్శన కనబర్చిన విజయనగరం జిల్లా, రాజాం మండలంలోని పెనుబాక గ్రామానికి చెందిన దివ్యాంగుడు బంగారు భుజంగరావు (బుజ్జి)ని ఫేమస్ యూట్యూబ్ స్టార్ రణస్థలం రాయల్ మీచ్ రమణ అభినందిస్తూ స్టేజ్‌పై రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఫేమస్ యూట్యూబ్‌స్టార్ రమణ మాట్లాడుతూ దివ్యాంగత్వమనేది శారీరక లోపమేనని దానికి మానసిక స్థైర్యంతో ఎదుర్కోవాలన్నారు. బుజ్జి చేసిన నృత్య ప్రదర్శన తనను ఎంతగానో అబ్బురపరిచిందన్నారు. ఫేమస్ యూట్యూబ్ స్టార్ రమణ ఆర్థిక సాయం అందిచడంతో ఆయనకు దివ్యాంగుడు బుజ్జి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విజయనగరం జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ రిషి తనకు చాలా ఈవెంట్స్ ఇస్తూ నా కుటుంబ పోషణకు బాసటగా నిలుస్తున్నారని బుజ్జి తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే తప్పుడు కథనాలు

## తెదేపా సీనియర్ నాయకులు జగన్నాధంనాయుడు

రణస్థలం, ఫిబ్రవరి 28ప్రభాతవార్త



మండలంలోని కోష్ట పంచాయతీలో ఐదేళ్లుగా నిలిచిన అభివృద్ధి పనులను తాను చేస్తుండటంతో కొంతమంది ఓర్వలేక తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కోష్ట మాజీ సర్పంచ్ పిసిని జగన్నాధంనాయుడు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కోష్ట గ్రామంలో కొన్నేళ్లుగా స్మశానవాటికకు రహదారి సదుపాయం లేక ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారని ఈ రహదారి ఏర్పాటుకై గత ఏడాది ఆగష్టు 8న కోష్టలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుకు మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు వినతి పత్రాల అందజేశారని తెలిపారు. అయినప్పటికీ గ్రామ సర్పంచ్ అభివృద్ధి పనులపై దృష్టి మరల్చకపోవడంతో తాను గ్రామ ప్రజల ప్రయోజనార్థం పంచాయతీలో ఇటీవల పలు సీసీ రోడ్లు వేస్తున్నామని ఇందులో భాగంగా స్మశాన వాటికకు రోడ్డు ఏర్పాటు చేసే విధంగా జేసీబీతో మట్టి తవ్వకం చేపట్టామన్నారు. రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న మొక్కలను వేరొకచోట వేసేలా తగిన ఏర్పాట్లు చేశామని ఈ పనులన్నీ రెవెన్యూ అధికారి దృష్టిలో పెట్టి చేస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ ఆకుల సూర్యనారాయణ కొంతమంది స్థానికులతో కలిసి తనపై తప్పుడు కథనాలు ప్రచురితమయ్యేలా చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. గతంలో లక్షల రూపాయల బిల్లులు రాకపోయినప్పటికీ పంచాయతీని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో పనులు చేపడుతున్న నాపై ఇలాంటి దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని అన్నారు. వాస్తవాలు తెలియకుండా కథనాలు ప్రచురించడం సరికాదని తాము అభివృద్ధికి ఏప్పటికీ ఆటంకం కాదని ఆయన అన్నారు.

# మూడో తరగతి నుంచి హిందీని బోధించాలి

కంచిలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మూడవ తగరతి నుంచి హిందీ భాషను బోధించాలని చిన్నారులు ఆసక్తి కనబరుస్తున్నారు. భారతజాతిని ఏకం చేసి జాతీయ సమైక్యతను పెంపొందించి దేశ స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి స్వాతంత్ర సాధనలో కీలక పాత్ర పోషించి దేశ అధికార భాషగా గుర్తింపు పొందిన హిందీ భ్రూషను 3వ తరగతి నుంచి బోధించాలని హిందీ కేంద్ర వ్యవస్థాపకుడు నిరంజన్ ఖడంగా కోరారు. ప్రైవేటు పాఠశాలలో రెండు, మూడు తరగతుల నుంచి హిందీ భాషను ప్రారంభించి విద్యాబుద్ధులు నేర్పించడం ద్వారా ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు హిందీ పరంగా అన్ని సామర్థ్యాల్లో ముందుంటున్నారని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆరో తరగతి ఉన్నత పాఠశాలలో హిందీ నేర్చుకోవడం వలన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వెనుకంజలో ఉంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ నూతన విద్యా విధానంలో ప్రభుత్వం స్పందించి వచ్చే విద్యా సంవత్సరం నుంచైనా మూడో తరగతి నుంచే హిందీ బోధన కొనసాగిగాలని పదవ తరగతి హిందీ ఉత్తీర్ణత మార్కులు 35కు పెంచాలని ఈ దిశలో ప్రభుత్వం ఆలోచించాలని కోరారు.

# సివిరామన్ అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలి



కంచిలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

విద్యార్థులు చిన్ననాటి నుంచే సైన్స్‌పై ఆసక్తి చూపాలని సివిరామన్ అడుగుజాడల్లో చరిత్రలు తెలుసుకుని చదవాలని ప్రధానోపాధ్యాయులు ఎం.సోమేశ్వరరావు తెలిపారు. సివిరామన్ జాతీయ దినోత్సవం కారణంగా విద్యార్థులు అనేక ప్రయోగాలు తయారు చేసి దర్శింపజేశారు. 9వ తరగతి చదువుతున్న హాసిని సివిరామన్ గురించి మాట్లాడుతూ విశాఖలో ప్రాథమిక విద్య పూర్తి చేసి 1929లో సర్ ఉపాధిని అందు కుంటూ 1930లో నోబెల్ బహుమతి పురస్కారం, 1954లో భారత్‌రత్న పురస్కారాలను అందుకున్నారని తెలిపారు. 6 నుంచి 9 తరగతుల విద్యార్థులు వివిధ ప్రయోగాలు ఉపాధ్యాయులకు వర్ణింపజేశారు. అందులో హాసిని ప్రథమ స్థానంలో కిరణజన్య సంయోగ క్రియ, కుసుమ ద్వితీయస్థానంలో నీటి పరిశుభ్రత, హర్షిత ఆరోగ్యం పచ్చదనం వెంకటేష్ జెసిబి, అగ్నిపర్వతం వంటి ప్రయోగాలు విద్యార్థులకు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మారావు, కాంతారావు, రోజారాణి, శివరాం బెహరా నిరంజన్ కడంగా లక్ష్మీ మోహన్ కుశరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన శాఖ ప్రారంభం

టెక్కలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

కరూర్ వైశ్యబ్యాంక్ (కేవీబీ) ఏర్పాటు చేసిన నూతన శాఖలలో భాగంగా వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో ఒక శాఖను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో 873వ బ్రాంచ్‌గా ఏర్పాటు చేసిన ఈ శ్రాఖను ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గురువారం ప్రారంభించారు. పొదుపు, కరెంట్ ఖాతాలు సహా డిపాజిట్లు రుణాలు వంటి సమగ్రమైన బ్యాంకింగ్ సేవలను అందిస్తాయని ఈ సందర్భంగా బ్యాంకు ప్రతినిధి చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ 35 శాఖలను ఏర్పాటు చేసిందన్నారు. బ్యాంకు ఇప్పుడు 877 శాఖలను కలిగి ఉందన్నారు.

# ప్రోటీన్లతో బలమైన రోగ నిరోధక వ్యవస్థ

ఎచ్చెర్ల, పిబ్రవరి 28 ప్రభాతవార్త

బలమైన రోగ నిరోధక వ్యవస్థను నిర్వహించడంలో ప్రోటీన్ కీలకపాత్ర పోషిస్తుందని ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైనట్లు పోషకాహార నిపుణురాలు డాక్టర్ రోహిణి పాటిల్ తెలిపారు. ప్రపంచ ప్రోటీన్ దినోత్సవం సందర్భంగా ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా సహకారంతో నిర్వహించిన యూగోవ్ కొత్త సర్వేలో ఎక్కువ మంది భారతీయులు శక్తిని అదించడంలో బలమైన రోగ నిరోధక వ్యవస్థను నిర్వహించడంలో ప్రోటీన్ యొక్క ముఖ్య పాత్రను గుర్తించారన్నారు.

# బ్లాక్‌స్మార్ట్ ఎడిషన్ పరిచయం

గార, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

జెఎస్‌డబ్ల్యు వర్క్ ఎంజి మోటార్ ఇండియా, దేశపు ప్రముఖ ఎలక్ట్రిక్ కారు తయారీదారు, కామెట్ ఈ వి పోర్ట్ పోలియోలో బ్లాక్ స్టార్మ్ ఎడిషన్‌ను పరిచయం చేసిందని, భారతదేశపు స్ట్రీట్-స్మార్ట్ ఈ వి స్టైల్, ఆకర్షణను మెరుగుపర్చిందని మీడియా ప్రతినిధి తెలిపారు. స్టైలిష్, టెక్ సేవీ సిటీ ప్రయాణీకుడు ఇప్పుడు తమకు దగ్గరలో ఉన్న ఎంజి డీలర్‌షిప్‌ను సందర్శించవచ్చని రూ.11,000కి కొత్త ఎంజి కామెట్ బ్లాక్ స్టార్మ్‌ను బుక్ చేయవచ్చన్నారు.

# వేసవి వేడిని అధిగమించండి

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

వేసవి కాలం సమీపిస్తోంది. దానితో పాటు మండే వేడిని కూడా తీసుకువస్తోంది. ఇది మీ జుట్టు నుంచి తేమను తీసి వేస్తోంది. దానితో జుత్తు పొడిగా, నిస్తేజంగా, నిర్వహణ కష్టతరంగా మారుస్తుంది. ఈ సీజన్‌లో జుట్టును ఆరోగ్యంగా హైడ్రేట్ గా ఉంచడానికి సరైన పదార్థాలతో దానిని పోషించడం చాలా అవసరం. తేమను లాక్ చేయడానికి జుట్టును ధృడమైనదిగా చేయడానికి, వేసవి నష్టం నుంచి జుట్టును రక్షించడానికి కలబంద, కొబ్బరి ఒక ఖచ్చితమైన చక్కని కలయిక.

# నిర్మాణ రంగ సదస్సు

గార, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నిర్మాణ రంగంలోని సవాళ్లు సమస్యలు, ఆ రంగంలోని భవిష్యత్తు అవకాశాలు తెలిపేలా భారతదేశంలోని ప్రముఖ అంతర్జాతీయ నిర్మాణ సామాగ్రి ప్రదర్శన అయిన వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025 ఏప్రిల్ 13 నుంచి 16 వరకు న్యూఢిల్లీలోని యశోభూమి ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుందని నిర్వాహకులు తెలిపారు. బాలీవుడ్ ఐకాన్ సునీల్ శెట్టి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండడంతో ఈ కార్యక్రమం ప్రపంచ నిర్మాణ సామాగ్రి రంగంలో భారతదేశం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుందన్నారు. ఇది ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మేక్ ఇన్ ఇండియా ఆత్మనిర్భర్ భారత్ చొరవలతో కలిసి ప్రపంచ తయారీ కేంద్రంగా మారాలనే దేశం యొక్క దార్శనికతను బలోపేతం చేస్తుందన్నారు.

# ఫలించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కృషి

## పలాస-పూండి ఆర్‌ఓబీ పూర్తి చేసేందుకు సుముఖత వ్యక్తం చేసిన రైల్వేశాఖ -సవరించిన అంచనాలతో కలిపి రూ.46.62 కోట్లతో పనులు చేపట్టేందుకు అంగీకారం -ప్రజలు, ప్రయాణీకుల ఏళ్ల నాటి నిరీక్షణకు కూటమి ప్రభుత్వం తెర -రూ.24.5 కోట్లుతో అసంపూర్తి నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు రైల్వే శాఖ ముందడుగు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



జిల్లాలోని ప్రధాన వాణిజ్య కేంద్రం పలాస వాసులకు రైల్వేగేటు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు గత కొన్నేళ్లుగా రైల్వే శ్రాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి దీనిపై విన్నవించగా సానుకూలత వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ఎన్నో ఏళ్లుగా అసంపూర్తిగా ఊరిస్తున్న రైల్వే వంతెన పనులు పూర్తి చేసేందుకు రైల్వే శాఖ అంగీకారం తెలిపింది. దీనికి సంబంధించిన నిధులు సైతం వెంటనే విడుదల చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలాస-పూండి రైల్వే వంతెన పనులు పూర్తి కాకపోవడంతో నిత్యం రాకపోకలు చేసే వేలాది మంది ఇబ్బందులు పడేవారు. వైసీపీ ప్రభుత్వంలో గత ఐదేళ్లు ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోవడంతో మరిన్ని అవస్థలు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు పలు దఫాలు రైల్వే మంత్రిని కలిసి సమస్య తీవ్రతను తెలియజేశారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కూడా పలు దఫాలు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మరియు రైల్వే అధికారులు దృష్టికి సమస్యను తీసుకు వెళ్లి పలాస ప్రజల సౌకర్యార్థం త్వరితగతిన ఆర్‌ఓబి నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై గత పార్లమెంట్ సమావేశాలలో రామ్మోహన్‌నాయుడుతో కలిసి రైల్వేమంత్రిని కూడా కలిశారు. దీనిపై స్పందించిన రైల్వే మంత్రి సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతాధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం నూతన ధరలు పెరిగిన నిర్మాణ వ్యయానికి అనుగుణంగా రూ.46.64 కోట్లకు అంచనాలు సవరించారు. అలాగే మిగిలి ఉన్న నిర్మాణానికి వీలుగా రూ.24.5 కోట్లను విడుదల చేసేలా మార్గదర్శకాలు జారీ చేసి అసంపూర్తిగా ఉన్న పనులను 100 శాతం రైల్వే శాఖ భరించేలా ముందడుగు వేశారు. మరోవైపు ట్రాఫిక్ సమస్యలు తీరి రైల్వే వంతెన పూర్తి చేసేందుకు అంగీకారం లభించడంపై ప్రయాణీకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం కొనుగోళ్లు, వివిధ పనుల నిమిత్తం పలాస మీదుగా రాకపోకలు చేసే వారంతా ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల నాటి నిరీక్షణకు పరిష్కారం లభించేలా కృషి చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవికి రామ్మోహన్‌నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తన నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్న దివ్యాంగుడు

రాజాం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రాజాం మండలం పెనుబాక గ్రామానికి చెందిన బంగారు భుజంగరావు రెండు కాళ్లు లేని దివ్యాంగుడు. అతనికి నృత్యం అంటే చాలా ఆసక్తి. ఆ ఆసక్తే తనను ఉన్నత శిక్షరాలకు చేరవేసింది. గత రెండు రోజుల క్రితం మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా లావేరు మండలం బెజ్జపురం గ్రామంలో విజయనగరం రిషి ఈవెంట్స్ వారు నృత్య కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నృత్యం చేయడానికి గాను భుజంగరావుకు అవకాశం కల్పించారు. భుజంగరావు తనదైన శైలిలో పుష్ప2 సినిమాలో గంగో రేణుక తల్లి పాటకు నృత్యం చేసి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసి ఆనందింపజేశాడు. ఈ విధంగా నృత్యం చేసినందుకు గాను భుజంగరావుకు యూట్యూబ్ రాయల్ టచ్ గాయకుడు రమణ 10వేల రూపాయలు బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ భుజంగరావు నృత్యం చేస్తుంటే అలాగే అతని ఆత్మ సంకల్పం చూస్తుంటే తన మనసును కలిచివేసిందని తెలియజేశారు. అనంతరం భుజంగరావు మాట్లాడుతూ విజయనగరం జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ రిషి తన ప్రతిభను చూసి అవకాశం ఇచ్చినందుకు ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. అలాగే నేను కష్టాల్లో ఉండేటప్పుడు మా కుటుంబాన్ని ఆదుకున్న కళాకారుల సంక్షేమ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

సీతంపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



2024 సాధారణ ఎన్నికల్లో కూటమి నాయకులు అధికారంలోకి రావడానికి ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చారని, కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని వైసీపీ ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల విభాగం మన్యం జిల్లా అధ్యక్షుడు ఎద్దు లిల్లీ పుష్పనాథం ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగులకు పెన్షనర్లకు ఒకటో తారీఖున పెన్షన్లు, జీతాలు ఇస్తారని ప్రగల్భాలు తప్ప హామీ నెరవేర్చలేదని దుయ్యబట్టారు. ఉద్యోగులకు పిఆర్‌సి వేసి, మధ్యంతర భృతి ప్రకటిస్తామని చెప్పారని ఆ హామీ కూడా బుట్టదాఖలు చేశారన్నారు. పదవీ విరమణ అయిన ఉద్యోగులకు గ్రాడ్యూటీ, కమ్యూటేషన్ అమౌంట్, ఏపీజీఎల్ఐ బాండ్లు మొత్తం జిపిఎఫ్ అమౌంట్ ఇంత వరకు చెల్లించపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. హెల్త్‌కార్డుల కోసం ప్రతి నెల 225, రూ.300లు కడుతున్నప్పటికీ కార్డు వినియోగించుటకు అవకాశం లేకపోవడంతో ఉద్యోగులందరూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారని ఆరోపించారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే తిరుగుబాటుకు ఎక్కువ సమయం పట్టదని, భవిష్యత్ పోరాటాలకు వెనుకాడమని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని ఆయన రిటైర్డ్ ఉద్యోగుల తరపున ఆయన డిమాండ్ చేశారు.

# స్కిల్ కాలేజ్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ

సీతంపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సీతంపేట వైటీసీలో నిర్వహిస్తున్న స్కిల్ కాలేజ్‌లో ఉచిత కంప్యూటర్, ఇంగ్లీష్ శిక్షణ మరియు ప్లేస్‌మెంట్ కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వైటీసీ మేనేజర్ వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట ఐటీడీఏ పరిధిలో ఉన్న వారికి 4 నెలలు పాటు ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. సంబంధిత అభ్యర్థులు ఇంటర్ మరియు డిగ్రీ ఆపై చదివిన స్టూడెంట్స్ అందరూ ధరఖాస్తులు పెట్టుకోవడానికి అర్హులని తెలిపారు. మార్చి 12 లోపు ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు, బ్యాంకు పాస్ పుస్తకం, కుల ధృవీకరణపత్రం, ఆదాయ ధృవీకరణపత్రం, నాలుగు పాస్ ఫోటోలు తీసుకు రావాలన్నారు. తదుపరి వివరాలకు 7032060773, 6303464426 నెంబర్లుకు సంప్రదించాలన్నారు.


# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సైన్స్‌డే

సీతంపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



సీతంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సైన్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వి.ప్రభాకరరావు మాట్లాడుతూ శాస్త్రం, విజ్ఞానం మరియు ఆవిష్కరణలో యువత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధ్యాపకులు బి.నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వారి చక్రతీర్థ స్నానం



ఆముదాలవలస, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో వెలసిన ఉమాకామేశ్వర స్వామి వారి చక్రతీర్థ స్నానం ఆలయ అర్చకులు గంగవరపు వాసుదేవశర్మ ఆధ్వర్యంలో భక్తులు శివనామస్మరణ, మేళతాళాల మధ్య వంశధార నదిలో కోలాహంగా నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా అమావాస్య రోజున పార్వతీ పరమేశ్వరుల పంచలోహ ఉత్సవమూర్తులను, భక్తుల నడుమ ఊరేగింపుగా మంగళవాయిద్యాలు సాయంతో నది స్నానం చేయించి స్వామి వారితో పాటు పార్వతీమాతను అలంకరించి గ్రామంలో ఊరేగింపు చేపట్టి అనంతరం ఆలయానికి చేరకుంటారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి, ప్రసాదాలు వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామభక్తులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ విద్యానికేతన్‌లో ఘనంగా సైన్స్ ఎక్స్పో

నరసన్నపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

స్థానిక విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాల యందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులచే సైన్స్ ఎక్స్‌పోను ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు సూచించిన మేరకు స్వల్ప ఖర్చులతో నిరుపయోగమైన నాన్ డిగ్రేడబుల్ వస్తువులతో పలు ఉపకరణాలను తయారుచేశారు. సమాజంలో ఉన్న అజ్ఞానాన్ని మూఢ నమ్మకాలను సైన్స్ ద్వారా పారద్రోలవచ్చు అని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో తార్కి ఆలోచనలు పెరిగి వారి మనో వికాసానికి తోడ్పతాయని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి జగన్నాధం, పంగ సత్యం, కలివరపు రామకృష్ణ, ఇప్పిలి రవికుమార్, బడాన నారాయణరావు, సైన్స్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# ఇన్ఫోసిస్ క్యాంపస్ ఇంటర్వ్యూలలో 12 మంది కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ విద్యార్థులు ఎంపిక

శ్రీకాకుళం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో గల కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో బెంగుళూరుకు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్ క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించింది. ఇటీవల జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో తమ కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు డిగ్రీతో పాటు ఉద్యోగం లక్ష్యంతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆరవ సెమిస్టర్‌లో ఉండగానే ఇన్ఫోసిస్ కంపెనీ వంటి ప్రముఖ సంస్థలో ఉద్యోగం సాధించడం అభినందనీయమని తెలిపారు. వీరికి సంవత్సరానికి 2.2 లక్షల వార్షిక వేతనం లభిస్తుందని తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డిగ్రీతో పాటు ఉద్యోగం సాధించే విధంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అనంతరం కళాశాల సెక్రటరీ డాక్టర్ సుగుణారెడ్డి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఎంపిక కాగలుతున్నారని తెలిపారు. అనంతరం అకడమిక్ డైరెక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు డిగ్రీతో పాటు సాఫ్ట్ స్కిల్స్ కోడింగ్ వంటి సబ్జెక్టులో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, కళాశాల డైరెక్టర్ బి.ఎస్‌చక్రవర్తి, వైస్ ప్రిన్సిపాల్ జిజివి సుబ్రహ్మణ్యం, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఆర్.రాజు, అధ్యాపక బృందం ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# ఘనంగా జాతీయ సైన్స్‌డే వేడుకలు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



జాతీయ సైన్స్‌డే సందర్భంగా అన్ని పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించారు. సీవీరామన్ చిత్రపటానికి శాంతినికేతన్ స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి నివాళులు అర్పించారు. అనంతనం సైన్స్ ప్రోజెక్టులు ఆకట్టుకున్నాయి. సైన్స్ ఉపాధ్యాయులు రవికుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కేసీ పూరి, సురేఖ పట్నాయక్, సునీత, శంకర్, శ్రీధర్, శాంతి, యశోద పాల్గొన్నారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్‌డే వేడుకలు నిర్వహించారు. హెచ్ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో ఉత్తమ సైన్స్ ప్రాజెక్టులకు నగదు బహుమతులు అందజేశారు. పదవ తరగతి విద్యార్థులకు హిందీ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి ఆధ్వర్యంలో సైన్స్‌డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, దుర్యోధన, సంతోష్, శివకుమార్ పాల్గొన్నారు. ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ 2 మరియు హెచ్ఎం ఎస్.విశ్వనాథం ఆధ్వర్యంలో సైన్స్‌డే వేడుకలు జరిగాయి.

# స్థానికంగానే వాహనాల ఫిట్‌నెస్‌లు నిర్వహించాలి

ఇచ్ఛాపురం,ఔ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ఆటోలు, ట్యాక్సీలు, లారీలు తదితర వాహనాలకు స్థానిక ఎంవీఐ కార్యాలయంలోనే ఫిట్‌నెస్ నిర్వహించాలని మోటార్ వాహనాల సంఘాలు కోరాయి. ఈ మేరకు ఆటోయూనియన్ ఆధ్వర్యంలో సంతపేట వద్ద 16 సంఘాల అభిప్రాయ సేకరణ చేపట్టారు. 140 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎచ్చెర్లకు వెళ్లి ఫిట్‌నెస్ చేయడం వల్ల ఆర్థికంగా భారం కలుగుతుందని అన్నారు. ఈ విషయమై నిర్ణయం వెనకకు తీసుకోకపోతే సమ్మె చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కట్టా సూర్యప్రకాశరావు, కొండ శంకర్‌రెడ్డి, బొర్ర కృష్ణ, రమేష్, ఇచ్ఛాపురం, లొద్దపుట్టి ఈదుపురం, ధర్మపురం, డొంకూరు, కవిటి, కంచిలి, జాడుపూడి, సోంపేట, ఎంఎస్‌పల్లి, బొరివంక, మందస ఆటోయూనియన్లు, లగేజీ ఆటో యూనియన్లు, మ్యాజిక్ ఆటో యూనియన్లు పాల్గొన్నాయి. బడే మోహన్‌రెడ్డి, ఉలాసి ఎర్రయ్యరెడ్డి దుర్యోధన, హరి, ఈశ్వర్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.


# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో కమిషనర్ రమేష్ పాల్గొన్నారు.

# చిన్నసానలో ఈ నెల 6 నుంచి ఎల్లమ్మతల్లి ఉత్సవాలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు మండలం చిన్నసాన గ్రామంలో శ్రీఎల్లమ్మతల్లి గ్రామదేవత ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త బోనెల ఎల్లయ్య రాములమ్మలు శుక్రవారం తెలిపారు. ఈ నెల 6 తేదీ గురువారం ఎల్లమ్మతల్లిని గ్రామంలో వీధివీధుల్లో ఘనంగా ఊరేగింపుతో పాటు తప్పెడు గుళ్లు, మేళతాళాలతో గ్రామ ప్రజలు మధ్య అంగరంగ వైభవంగా ముర్రాటలు, మొక్కుబడులు భక్తులు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి సుమారు 5వేలు మందికి మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, 7, 8 తేదీల్లో ఎల్లమ్మతల్లికి కుంకుమపూజలు, తదితర ప్రత్యేక పూజలతో పాటు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతాయని ఈ కార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు తీసుకుని ఈ కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో రైతులకు తీవ్ర అన్యాయం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రైతులు గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్నారని, అన్నదాత సుఖీభవకు కూడా కూటమి సర్కార్ భారీగా కోత పెట్టిందని, ఈ పథకం ద్వారా రైతుకు రూ.20వేలు చొప్పున ఇస్తే రూ.10వేల 400 కోట్లు అవసరం కాగా కేవలం 6,300 కోట్లు మాత్రమే కేటాయించిందని, రైతులపై అవగాహనలేని మంత్రి అచ్చెన్నాయుడు అని ఆయన తీవ్రంగా విమర్శించారు. రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గత ప్రభుత్వంలో 3వేల కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం పెడితే ఇప్పుడు సున్నా తీసేసి 300 కోట్లు పెట్టారని, మిర్చి రైతుల సమస్యలపై పోరాటం చేస్తే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై కేసు పెట్టారు తప్ప ఇప్పటి వరకు ఒక్క కిలో, క్వింటా, ఒక బస్తా అయినా కొన్నారా అని ఆయన దుయ్యబట్టారు. ఒక బడ్జెట్‌లో మహిళలు, నిరుద్యోగుల ఊసే లేదని, ఉచిత బస్సు మాటే లేదని ఆయన పేర్కొన్నారు.


APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

నందిగం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా. ఫోన్: 9490157019, 9441435104

బహిరంగ వేలం ద్వారా వాహనము వేలం/అమ్మకం

| నెం | రిజిస్ట్రేషన్ నెంబరు | కంపెనీ | మోడల్ | రిజర్వు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| 1. | AP39VD3852 | APE AUTO DX XLS OBD2A | 2023 | 2,20,000/- | 22,000/- |

ఋణగ్రహీత: కోల సత్యనారాయణ, తండ్రి: కోల భీమరావు లేటు, సింగుపురం, నందిగం మండలం-532201

1) వాహనం తనిఖీ కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు: 9490157019.
2) ధరావత్తు సొమ్మును NEFT ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, నందిగం బ్రాంచ్ అకౌంట్ నెం.95243011215, IFSC Code: APGV0001121 కు చెల్లించవలెను.
3) వేలం జరుగు ప్రదేశం: నందిగం బ్రాంచ్, వేలం తేది: 05.03.2025, మధ్యాహ్నం 12.00 గం||లకు
4) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
5) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" అను పద్ధతిలో విక్రయించబడును.
6) వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలవు.

తేది: 01.03.2025 సం/- బ్రాంచ్ మేనేజర్

1- -3pg 9 cheli.qxd:1- -3pg 9 cheli.qxd 1/1/02 6:05 AM Page 1



# ఇల్లు, ఆఫీసు సమన్వయం ఎలా?



అమ్మలకు ఇల్లు, పిల్లలుసహా ఆఫీసు పనితో ప్రతి రోజూ ఓ సవాల్. కొన్నిసార్లు ఆఫీసుపనిపై పూర్తిగా దృష్టి ఉంచలేదు. మరొకసారి పిల్లల అవసరాలను పూర్తి చేయలేదు. ఇలా బాధ్యతలన్నీ తరోవైపు లాగేటప్పుడు, సమన్వయం కొరవడ కుండా సాధించడానికి మార్గాలున్నాయి. వారంరోజుల్లో పూర్తి చేయాల్సినవి లేదా తక్కువ సమయంలో చేయగలిగే ప్రాజెక్టులంటూ క్యాలెండర్లో ప్లాన్ చేసుకోవాలి. వ్యూహాత్మకంగా ఏయే పనికి ఎంత సమయం సరిపోతుందో నిర్ణయించుకుని ఆలోపే పూర్తిచేయాలి. వర్క్ పరంగా మీటింగ్‌లు నిర్దిష్ట సమయంలో ముగించాలి. పిల్లలకు నాణ్యమైన సమయాన్ని కేటాయించాలి. కుటుంబ డిమాండు సమర్థంగా నిర్వహించడానికి పటిష్టమైన ప్రణాళికతో ఉండాలి.

**ప్రాధాన్యత:** పనులు, వాటి ఆవశ్యకత, ఆ ప్రభావం ఆధారంగా ప్రాముఖ్యతనివ్వాలి. వ్యక్తిగత, ఆఫీసు బాధ్యతల మధ్య ఘర్షణలను నివారించడానికి టైమ్‌టెబుల్ పద్ధతి అవలంబించాలి. అలాగే కొన్నింటికి 'నో'అని ముఖ్యమైనవాటికి 'ఎస్' అనడానికి సిద్ధంగా ఉండాలి. దీంతో వృత్తిపరమైన విధులను విస్మరించకుండా, కుటుంబ బాధ్యతలను వదిలేయకుండా పనిచేయగలం. కొన్నిసార్లు పనికి, మరికొన్నిసార్లు పిల్లల విషయాలకు సందర్భాన్నిబట్టి ప్రాధాన్యతనివ్వాలి.

**పంచుకొని...** .ప్రతి పనీ తామే చేయాలనుకోకుండా ఇతరులనూ భాగస్వాములను చేయాలి. దీనివల్ల సమయం, శక్తి ఆదా అవుతాయి. పిల్లల సంరక్షణలో, ఆఫీసు విధుల్లో ఇతరులకు పని అప్పగించడం జలహీనత అనుకోకూడదు. మరొక బాధ్యతపై దృష్టి పెట్టొచ్చు. వక్తిగత, వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తించదు) సాంకేతికత అనేది శక్తిమంతమైన సాధనం.

**టెక్నాలజీ..** వ్యక్తిగత, వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తించడంలో సాంకేతికత అనేది శక్తివంతమైన సాధనం. కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్‌లు, రిమోట్‌వర్క్ వంటివీ ఇంటినీ, వర్క్‌నీ బ్యాలెన్స్ చేసుకునేందుకు సాయపడతాయి. సమయాభావంతో హాజరుకాలేనప్పుడు జూమ్, లైవ్, వాట్సాప్ వంటి ప్లాట్‌ఫామ్‌లు ఉపయోగించొచ్చు. □

# నాయకత్వంతోనే సమానత్వం




**మూడు దశాబ్దాల కెరియర్‌లో పిన్‌టెక్ సంస్థ బ్రాడ్‌రిడ్జ్ ఇండియా ఎండీ స్థాయికి చేరుకున్నారు సినమ్ ఒబ్రీ సంస్థలో, వ్యవస్థలో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ మధ్య హైదరాబాద్‌లో జరిగిన 'హైసియా' సదస్సులో పాల్గొన్నారు. ఆ అంశాలను మనం తెలుసుకుందాం.**

దశాబ్దం కిందట సంస్థల్లో మహిళలకు తగినంత ప్రాతినిధ్యం ఉండాలని మాట్లాడేవాళ్లం. ఇప్పుడు ఐటి మహిళల ప్రాతినిధ్యం పెరిగింది. కావాల్సింది నిర్ణయాల్లో వారి భాగస్వాములు అనే సరైన సమానత్వం. నేను పుట్టి పెరిగింది దానే సమీపంలోని సబర్బ్‌లో బెంగళూరులో ఇంజినీరింగ్ పూర్తిచేసి, 1992లో ఉద్యోగంలో చేరి ఉన్నత స్థాయికి చేరాలనే లక్ష్యంతో పనిచేశా ఒక రోల్‌మోడల్‌గా ఉండాల నుకున్నా మొదట ఒక స్టార్టప్‌లో చేరాను అక్కడ టెక్ విధులకే పరిమితం కాలేదు. సంస్థకు ఏది అవసరమైతే అది చేశా. ఏ పని చెప్పినా కాదనలేదు. దానివల్ల మిగతావాళ్లకంటే ఎక్కువ నేర్చుకోగలిగా. బాబు పుట్టాక నేను పనిచేసే సంస్థ యాజమాన్యంతో మాట్లాడి ప్రయాణాల నుంచి కొన్నాళ్లు మినహాయింపు కోరాను తర్వాత 2004లో క్లయింట్ ఉండే ప్రాంతానికి వెళ్లి ప్రాజెక్ట్ చేపట్టమని కోరారు. నేను కాస్త సంశయపడ్డా, సంస్థ నమ్మకంతో పంపింది. రెండేళ్లలో ప్రాజెక్టుని విజయవంతంగా పూర్తి చేశాను కెరియర్‌లో ఆదో టర్నింగ్ పాయింట్, అమ్మ గృహిణి, ఇంటి పనిలో కచ్చితత్వం పాటించేది అన్నింటా వినూత్నంగా ఉండేలా చూసేది. ఇరుగుపొరుగు బాగునీ కోరుతూ సాయం చేసేది. నాన్న ఒక సమస్యని భాగాలుగా విభజించి పరిష్కరించేవారు. మావారు.. ఒక నిర్ణయం వల్ల భవిష్యత్తులో ఎలాంటి మార్పులు వస్తాయో క్షుణ్ణంగా విశ్లేషించి8 అందుకు అవసరమైన మార్పుల్ని ముందే చేస్తారు. అలా జీవితంలో ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరి నుంచీ నేర్చుకుంటూ వచ్చా. మ్యాథ్స్ నేపథ్యంవల్ల లాజికల్‌గా ఆలోచించడం అలవాటైంది. చాలామంది తమ బుర్రలోనే ఆలోచనల్నీ,అనుమానాల్నీ పెట్టుకుంటారు. కానీ సంబంధిత వ్యక్తులతో వాటిని చర్చిస్తే తేలిగ్గా పరిష్కరించవచ్చు. నేను ప్రస్తుతం 5400 మంది మంచి ఉద్యోగులకు నాయకత్వం వహిస్తున్నా వీరందరి కెరియర్ వారి జీవితాల్లో సంతోషం, కుటుంబాల్లో ఆనందం... ఇలా అన్ని రకాలుగా నేను వారికి మార్గనిర్దేశం చేస్తున్నా నాయకత్వ హోదాలో రాణించడానికి మహిళలుగా మనకు సహజమైన సామర్థ్యాలే సరిపోతాయి. కూతురిగా, భార్యగా, తల్లిగా, కోడలిగా... అనేక పాత్రలు పోషిస్తాం. అన్నింటికీ న్యాయం చేస్తాం. అలాగే దారుల కోణంలోనూ వారికి ఏం కావాలో ఖాతా సంస్థ తెలియజేసి ఎలాంటి సేవలను అందజేస్తుంది. మావారు అలోక్ ఒబ్రీ. డెల్ ఇండియా, ఎండీ. ఇద్దరం వృత్తి పరంగా ఉంటాం. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అంటే ప్రాధాన్యాల్ని గుర్తించడమే. ఇంట్లో మన అవసరం ఉంటే ఆఫీసుకి సెలవు పెట్టాలి, ఆఫీసులో ముఖ్యమైన పని ఉంటే ఇంటి పని వాయిదా వేయాలి. అవసరమైతే పనులను అలస్యం చేయండి ఎట్టి పరిస్థితుల్లో కెరియర్ని ముగించొద్దు. ఏఐతో మానవ సృజనకు ప్రాధాన్యత పెరిగి మహిళలకు మరిన్ని అవకాశాలు వస్తాయి. ప్రతి అయిదుగురిలో ఇద్దరు... మహిళా నాయకత్వాన్ని తయారుచేసే సామర్థం, అవకాశం ఉంటే తప్పక చేయాలి. అందులో భాగంగానే మా సంస్థలో 50 తక్కువ కాకుండా ఉద్యోగాల్లో మహిళలను తీసుకునేందుకు ప్రయత్నించాం. నాయకత్వ స్థానాల్లో ప్రతి అయిదుగురిలో కనీసం ఇద్దరు, ప్రతి ముగ్గురిలో ఒకరు చొప్పున ఉండాలనేది మా నియమం మహిళలకు పదోన్నతులు రాకపోతే ఎందుకు రాలేదో, ఆ లోపాన్ని అధిగమించడానికి సంస్థ ఎలా సాయపడుతుందో చూస్తాం. ఉద్యోగాలు మానేస్తున్నారని తెలిస్తే కారణాలు అడిగి తెలుసుకునేందుకు పరిష్కార మార్గాలు చూపిస్తాం. సంస్థలో మహిళలకు ఏడాది పొడుగునా శిక్షణ తరగతులు. మెంటారింగ్, స్పీడ్ మెంటారింగ్, రివర్స్ మెంటారింగ్... అన్నీ చేస్తాం. సదస్సుల్లో పాల్గొంటూ మహిళల ప్రాతినిధ్యానికి పాలసీలు తీసుకొచ్చేలా నావంతు కృషి చేస్తున్నారు. □

# బ్లౌజు ముడివేసేద్దాం..













ఫ్యాషన్ ఫ్యాషన్

ఎప్పటికప్పుడు ట్రెండింగ్ దుస్తుల్ని ఎంచుకోవడంలో మహిళలు ముందుంటారు. వారి అభిరుచులకు తగ్గట్టుగానే కొత్త కొత్త డిజైన్లు మార్కెట్లోకి వస్తున్నాయి. పైగా ఇటీవలి కాలంలో చీర ఏదైనా జాకెట్ మాత్రం ఆధునికంగా కనిపించాలి అన్నది ట్రెండ్‌గా మారింది. అందుకే రోజుకో బ్లౌజు ఫ్యాషన్ మార్కెట్లోకి వస్తోంది. అందులో భాగంగా నిన్నమొన్నటి వరకు హైనెక్,బోట్‌నెక్, డీప్‌నెక్ రకాలతో పాటు ఎంబ్రాయిడరీ, టాసెల్స్ హవా నడిచింది. ప్రస్తుతం ఈ బ్యాక్ నాట్ బ్లవుజులు తెగ నచ్చేస్తున్నాయి. వెనుకభాగం డీప్ 'వి' ఆకారంలో వచ్చి రిబ్బన్‌తో ముడి వేసిన ఈ బ్లౌజులు వేసుకుని మురిసిపోతున్నారు. పార్టీ, ఫంక్షన్, పెళ్లి వంటి సందర్భాల్లో స్టైలిష్ ట్రెండీ లుక్ కోసం ఈ నాట్ బ్లౌజ్ మంచి ఎంపిక. ఇంకంఎందుకు ఆలస్యం మీరూ ప్రయత్నిం చేయండి మరి.

# ప్రేమ అంటే నమ్మకం, అప్యాయత



వాలెంటైన్ వీక్లో దీనికి ఓ ప్రత్యేక రోజును కేటాయించారు. అవతలి వ్యక్తిపై ఉన్న ప్రేమనే కాదు.. ఇద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని సూచిస్తుంది. అవతలివాళ్ల మూడి మార్చేయగలదు. అందుకే... మీ బంధంలో దీనికి తప్పక చోటివ్వమంటారు. లవ్ గురూలు అంతులేని ప్రేమ. ఓ చిన్న సారీ, నా తోడు నీకెల్లప్పుడూ ఉంటుందన్న భరోసా... చేనికి మాటలు సరిపోదనిపించినా ఆశ్రయించండో ముద్దుని దీనికి వయసుతోనూ సంబంధం లేదం బోయ్! ఇంతకీ ఈరోజు ఏ ముద్దు ఇవ్వాలను కుంటున్నారు?

**బాగా ఇష్టం:** ప్రేమ కలిగినప్పుడు 'మ్స' అంటూ ఓ ముద్దిచ్చాం. **అసలు ముద్దు అంటే ఏంటి?** రెండు పెదాలను సున్నితంగా స్పృశించడం మాత్రమే కాదు. మాటలకు మించిన భావోద్వేగాన్ని చేతల ద్వారా చూపడం అవతలి వ్యక్తి పట్ల ఉన్న ప్రేమ, నమ్మకం, అప్యాయతలను ప్రదర్శించడం.. అందుకే ముద్దులూ బోలెను రకాలు ప్రతిదాని వెనకా ఓ సందేశమూ ఉంటుంది బుగ్గ మీద ఇస్తే అప్పాడతను చూపిస్తున్నట్లు అనే నుదుటిమీద ఇస్తే నీకు నేనున్నా అన్న భరోసా ఇస్తున్నట్లు చేతిమీద పెడితే జీవితాంతం నీ చేయి పట్టుకుంటాననో వదలననో అర్థమట. బావన, గౌరవానికి సూచిక కూడా, పెదల మీద ఇచ్చే ముద్దు లోతైన ప్రేమకి సంగీతం. కళ్లమీద కనుమూలానో పెట్టి ముద్దు... కేరింగ్, భద్రతలకి చిహ్నాలు. ఎంత చిన్న చర్య... ఎన్నెన్ని సందేశాలను మోసుకొస్తోందో! ఎన్నెన్ని భావోద్వేగాలను ఎదుటివారికి చేరవేస్తుంది అందుకే

# టి.బి. లింఫాడినైటిస్

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది శరీరంలో మెడ, చంకలు, గజ్జల్లో ఉండే లింఫ్ గ్రంథుల వాపు. ఇది ఎక్స్‌ట్రా పల్మోనరీ టి.బి. వల్ల 15-20% కేసుల్లో వస్తుంది. పిల్లల్లో 8% మందిలో వస్తుంది. ఇది మైకో బ్యాక్టీరియం బాక్టీరియాతో కలుషితమైన గాలిని పీల్చడం వల్ల వస్తుంది. ఇది ఇన్‌ఫ్లయేషన్ ట్రైస్‌ని పోలి ఉండడంవల్ల లింఫాడినైటిస్ అంటారు. ఇది లింఫాడ్ అనే గ్రీక్ పదం నుండి వచ్చింది. ఎడిమాస్ (గ్లాండ్), పెటిరియా (డిస్‌ఈజ్) అనే పదాల నుండి రావడంతో దీన్ని ఎడినోపతీ అని అంటారు. ఇది నాన్ స్పెసిపిక్‌గా 43% మందిలో వస్తుంది. లింప్ గ్రంధులతోపాటు లింపాటిక్ వెసల్స్‌లో కూడా వాపు రావడం వల్ల దీన్ని లింఫాజైటిస్ అని అంటారు. 18వ శతాబ్దంలో యూరోప్‌లో కింగ్స్ ఈవిల్, తరుచుగా వచ్చే రుగ్మతగా పిలిచేవారు. ఈ వ్యాధిని నయం చేయడానికి ఏకైక మార్గం రాజకుటుంబానికి చెందిన సభ్యునిచే తాకడం అని భావించేవారు (రాజు యొక్క చెడు) ఎందుకంటే లింఫ్ గ్రంథుల్లో చెడురక్తం గడ్డకట్టడం వల్ల సంభవిస్తుందని, వంశపారం పర్యంగాను, తల్లిదండ్రుల్లో చికిత్స చేయని వెనిరియల్ ఇన్ఫెక్షన్స్ (సుఖవ్యాధులు) వల్ల సంభవిస్తాయని నమ్మేవారు. దీన్నే స్క్రోపులా అని కూడా అంటారు. ఇది లాటిన్ పదం బ్రూడ్‌సా నుండి వచ్చింది. ఇన్ఫెక్షన్ తర్వాత ఒక సంవత్సరం తర్వాత వస్తే దీన్ని పోస్ట్ ప్రైమరీ ఇన్ఫెక్షన్ అని అంటారు. దీన్నే పెరిఫెరల్ టివి లింఫాడినైటిస్ లేదా ఎపిధిలాయిడ్ గ్రాన్యులోమా అని అంటారు. ఇది పిల్లల్లోయుక్తవయస్కుల్లో 11-30 సంవత్సరాల మధ్య వారిలో ఎక్కువ. ఇది పురుషులకన్నా స్త్రీలలోనే ఎక్కువ ఇది అభివృద్ధి చెందిన దేశాల్లో ఎక్కువ. ఇది లాటెంట్ ఇన్ఫెక్షన్ రీ ఆక్టివేషన్ వల్ల వస్తుందని చెప్పవచ్చు.

**కారణాలు :** కారణాల్ని బట్టి టి.బి. లింఫాడినైటిస్‌ని 3 రకాలుగా విభజించవచ్చు.

**అక్యూట్ రకం: ఇన్ఫెక్షన్ -** ఇబివి, సిఎమ్‌వి,స్ట్రెప్టో, స్టఫలో కాకస్, హెచ్‌ఐవి. టాక్సో ప్లాస్మోసిస్ ఇన్ఫెక్షన్స్ ముఖ్యమైనవి. నోటికుహారం నుండి వచ్చే లాడ్‌విగ్ ఎంజైనా, గాయాలవల్ల మొదలైనవి అక్యూట్ ఇన్ఫెక్షన్స్‌కి చెందినవి.

**సబ్ అక్యూట్ :** కేన్సర్స్ (హెచ్‌పివి వల్ల వచ్చే కేన్సర్స్, స్వామస్ సెల్ కార్సినోమా, లింఫోమా, పరోటిడ్ ట్యూమర్స్, న్యూరోబ్లాస్టోరూ సిస్టమిక్ డిసీజెస్ (అమైలాయిడోసిస్, సార్కయిడోసిస్, సోర్జెన్స్ సిండ్రోమ్) మొదలైనవి.



**క్రానిక్ :** థైరాయిడ్ నోడ్యుల్స్, గాయిటర్స్, గ్రౌవ్స్ డిసీజ్, అయోడిన్ లోపం, థైరాయిడ్ కేన్సర్స్, లిథియం వాడకం, హాషిమొటో థైరాయిడైటిస్, టాక్సిన్ మల్టీ నోడ్యులార్ డిసీజ్, ముఖ్యమైనవి. ఇవే గాకుండా పుట్టుకతో ఏర్పడి సిస్టులు (బ్రాంఖియల్ క్లెస్ట్ సిస్ట్, థైరోగ్లోసల్ డక్ట్ సిస్ట్) కారోటిడ్ బాడీ ట్యూమర్స్, లారింగోసీల్, లైపోమా, లైపోసార్కోమా ముఖ్యమైన వ్యాధులు ఇవేగాకుండా పాశ్చరైజ్ చేయని పాలు త్రాగిన అంటువ్యాధులు చిన్న జలుబు నుండి ఆటోఇమ్యూన్ వ్యాధులు, స్టోరేజ్ వ్యాధులు, టైఫాయిడ్, లిస్మానియాసిస్, సిస్టోసోమియాసిస్ ఫైలేరియా, కొన్ని రకాల కీటకాలు కుట్టుడం, ఇమ్యూనైజేషన్ వల్ల కూడా లింఫ్ నాడ్స్ ఆపులు వచ్చే అవకాశముంది. ఇవి రోగి, వయస్సు, లింఫ్‌నోడ్ స్థానం, సంఖ్యని బట్టి రెండు రకాలుగా ఉంటుంది.

**లోకలైజ్డ్ లింఫాడినైటిస్ :** ఉదా: రెండు కన్నా ఎక్కువ లింఫ్‌నోడ్స్ ఎఫెక్ట్ కావడం. సబ్‌మాక్జిలరీ, మిసెంట్రిక్, ఇంగ్వైనల్, మిడియాస్టయినల్ లింప్‌నోడ్స్. ఒక్కోసారి ఏ కారణం లేకుండా దానంతట అదే వచ్చే అవకాశముంది. □

# మొటిమలను తగ్గించే ఆహారం

చర్మ ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం పైన కూడా ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా ఈ ప్రభావం ముఖం పైన ఎక్కువగా ఉంటుందంటున్నారు నిపుణులు. దీనికి ఉదాహరణే మొటిమల సమస్య: ఎంత అందమైన ముఖానికైనా వన్నె తగ్గించే సమస్య ఇది. అందుకే వీటిని తగ్గించేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో చూద్దామా..

**ఇమెగా ఫ్యాటీ ఆమ్లాలు.** ముఖంపై మొటిమలు రావడానికి కారణమయ్యే సిబమ్ ఉత్పత్తిని అరికట్టే సామర్థం ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాల్లో ఉంది. చర్మాన్ని ఆరోగ్యవంతంగా ఉంచడానికే కాదు, మొటిమలను తగ్గించడంలోనూ ఈ ఆమ్లాలు సమర్థంగా పని చేస్తాయి. చేపలు, ఆకుకూరలు, వాలట్స్, , బీన్స్, గుడ్లు, అవిసె గింజల్లో ఇవి పుష్కలంగా లభిస్తాయి. అందుకే వీటిని మధ్యాహ్నం లేదా రాత్రిపూట ఆహారంగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.



**గ్రీన్ టీతో** చర్మానికి ఎంతో మేలు కలుగుతుందని చాలాసార్లు వినే ఉంటాం. చర్మ కాంతిని తగ్గించడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. అయితే కేవలం సౌందర్యానికే కాదు, చర్మ ఆరోగ్యానికి కూడా గ్రీన్ టీ చక్కటి మందు లాంటిది. మొటిమల సమస్య ఎక్కువగా బాధిస్తున్నవారు రోజూ రెండు కప్పుల గ్రీన్ టీ తీసుకోవడం వల్ల శరీరంలోని విషపదార్థాలు బయటకు పోయి, మొటిమల సమస్య నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు. దీనికి యాక్సిడెంట్ లక్షణాలే కారణం.

**టొమాటోతో..** ఉండే లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ చర్మ సమస్యలను తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. వీటిని వంటల్లో ఎక్కువగా వాడడం వల్ల మొటిమల సమస్య నుంచి సులభంగా గట్టెక్కవచ్చు. టొమాటోలను సూప్ రూపంలో తీసుకున్నా మంచి ఫలితాన్ని పొందవచ్చు. సరిపడినన్ని నీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలుసు, కానీ ఈ సులభమైన చిట్కాను పాటించే వారు మాత్రం తక్కువే అని చెబు తున్నారు నిపుణులు. అయితే చర్మ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలంటే అన్నిటికంటే కీలకమైంది నీరే అందుకే మొటిమల సమస్య దరిచేరకుండా ఉండేందుకు, వచ్చిన సమస్యను తగ్గించుకోవడానికి రోజుకు కనీసం 8 గ్లాసుల నీటిని తాగాలనేది నిపుణుల సలహా. వీటితో పాటు రోజూ ఒక గ్లాసు కొబ్బరినీళ్లు లేదా తాజా కూరగాయల రసం తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. □

# కిరీటానికి భంగపాటు

పురాణాల్లో లేకపోయినా జనబాహుళ్యం ప్రాచుర్యాన్ని పొందిన గొప్ప ఆధ్యాత్మిక బోధతో కూడిన కథ ఇది. శ్రీమహావిష్ణువు శిరస్సుపై శోభాయమానంగా ఉండే కిరీటం స్వామి పాదరక్షలను చూసి పరిహసించిందట. నేను మహావిష్ణువు నుంచి మహా రాజుల వరకు ప్రతి ఒక్కరి శిరస్సుపై ఉండి, ఎంతో గౌరవాన్ని పొందుతాను. మీకు అలాంటి గౌరవం ఎప్పటికైనా దక్కుతుందా? మిమ్మల్ని ఎప్పుడూ అధమంగానే చూస్తారు. ఇంటి బయటే విడిచి లోనికి వస్తారు. వాడి పూజలందుకొనే భాగ్యం, మీద సాధారణమైన స్థానం!" అని అవహేళన చేసిందట. పాదరక్షలు ఎలాంటి వాదానికి దిగకుండా లోనే కుమిలిపోయాయట. ఒక రోజు ఆ లక్ష్మీ మనారాయణుడు ఆభరణాలు, కిరీటం పక్కన పెట్టి చెప్పులు వేసుకొని అలా వ్యాహ్యాళికి బయలుదేరాడు. సరైన సమయమని స్వామి ముందు పాదరక్షలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. మీకూ ఆరాధనలు అందుకొనే రోజు వస్తుంది. రామావతారంలో ఆ కిరీటం కూడా. 'అసూయ పడేలా మీకు గొప్ప వాటిని కల్పిస్తాను" అని వరమిచ్చాడట. త్రేతాయుగంలో ఆ క్షీరసాగర శయనుడు తారక రాముడి అవతారాన్ని చాల్చాడు. తండ్రి ఆజ్ఞ మేరకు అరణ్యవాసం చేశాడు. అప్పుడు తమ్ముడు భరతుడు అన్న రాముణ్ణి బతిమాలి అయోధ్యకు తీసుకురావడానికి అడవులకు వెళ్లాడు. కానీ, రామచంద్రుడు సున్నితంగా తిరస్కరించడంతో ఆయన పాదుకలను తీసుకొని అయోధ్యకు తిరిగి వచ్చాడు. ఆ పాదుకలను సింహాసనంపై ఉంచి రాజ్యపాలనను ఆరంభించాడు. భరతుడు ప్రతిరోజూ సింహాసనం ముందు కూర్చొని తల వంచి పాదుకలకు నమస్కరించిన పుడల్లా, ఆయన శిరస్సుపై ఉన్న కిరీటానికి తన మాటలు గుర్తొచ్చేవి. పాదరక్ష లను అవమానించడం తలచుకొని అది పశ్చాత్తాపపడేది, ఎవరినీ చులకన చేస్తూ అవమానించకూడదని, ఓడలు బండ్లు, బండ్లు ఓడలు అవుతుందని.. ముఖ్యంగా కాలం చేసే మాయలు విచిత్రంగా ఉంటాయని ఇది తెలియ జేస్తుంది. □



ఆధ్యాత్మికం

# కాకరకాయ కారం

**కావాల్సినవి :** కాకరకాయలు పావు కిలో, నూనె, నువ్వులు 1 టేబుల్ స్పూన్ చొప్పున, పల్లీలు, ఎచుకొని ముక్కలు 2 టేబుల్ స్పూన్ల చొప్పున, చింతపండు నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు 12, ఉప్పు సరిపడా, పసుపు అర చెంచా, కారం 4 చెంచాలు, ఆవాలు, శనగపప్పు, మినపప్పు, ధనియాలు 2 చెంచాల చొప్పున

**తయారీ** సన్నగా చక్రాల్లా కోసుకోవాలి. కడాయిలో నూనె వేడయ్యాక రెండు వాయలుగా మేయిం చాలి అన్నీ ఒకే సారి అయితే సరిగ్గా వేగవు. అదే నూనెలో కరివేపాకు వేయించి తీయాలి. తర్వాత ఆవాలు, పల్లీలు, శనగపప్పు, మినపప్పు, ఎండుకొబ్బరి, జీలకర్ర, ధనియాలు, నువ్వులు, మింతపండు, పసుపు ఒకదాని తర్వాత ఒకటిగా వేస్తూ వేయించాలి. చల్లారాక కారం ఉప్పు జోడించి గ్రైండ్ చేయాలి పప్పులన్నీ నలిగాక, వెల్లుల్లి రెబ్బలు, వేయించిన కాకరకాయ ముక్కలు అతచేసి మరోసారి గ్రైండ్ చేస్తే చాలు. వేదనేది లేని చక్కటి కాకరకాయ □



## రచనలకు ఆహ్వానం

మార్చినెల అనగానే **'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'** అని మనకందరికీ తెలిసిందే. మహిళలు అన్నిరంగాల్లో శరవేగంగా ముందుకు దూసుకెళ్తున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, శాస్త్ర, సాంకేతిక, సైన్యం తదితర రంగాల్లో స్త్రీలు సాధిస్తున్న విజయాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై రచనలు రాసి మాకు పంపండి. సొంతంగా రాసిన రచనలుగా ఉండాలి, కాపీ కొట్టినవిగా ఉండకూడదు. ఆసక్తిగల వారు వెంటనే పంపగలరు.

**మా చిరునామా:** 'చెలి', వార్త, ఎడిటర్, 396, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్, తెలంగాణ.

ఈ మెయిల్ : cheli@vaartha.com

# 'కన్నప్ప' టీజర్ విడుదల

ముంబైలో జరిగిన ప్రత్యేక మీడియా ఈవెంట్‌లో 'కన్నప్ప' టీజర్‌ను ఆవిష్కరించారు. బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, నటుడు, నిర్మాత విష్ణు మంచు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ ఈ కార్యక్రమంలో సందడి చేశారు. సినిమా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీ వినయ్ మహేశ్వరి ఆధ్వర్యంలో ఈ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. ప్రత్యేకంగా ప్రదర్శించిన ఈ కన్నప్ప



టీజర్ అందరినీ ఆకట్టుకుంది. అక్కడి మీడియా ప్రతినిధులు కన్నప్ప టీజర్ మీద ప్రశంసలు కురిపించారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో డా.మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రం విజువల్ వండర్‌గా ఆడియెన్స్ ముందుకు రాబో తోంది. శివుడి పాత్రలో నటించిన అక్షయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, 'మొదటగా కన్నప్ప ఆఫర్ నా వద్దకు వచ్చినప్పుడు రెండు సార్లు తిరస్కరించాను. కానీ భారతీయ సినిమా ప్రపంచంలో శివుడిగా నేను బాగుంటాను అని విష్ణు పెట్టుకున్న నమ్మకమే నన్ను ఈ సినిమా ఒప్పుకునేలా చేసింది. కన్నప్ప కథ చాలా శక్తివంతమైంది. ఎంతో లోతైన ఎమోషన్స్ ఉంటాయి. విజువల్ వండర్‌గా ఉండబోతోంది. ఈ అద్భుతమైన ప్రయాణంలో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను' అని అన్నారు. విష్ణు మంచు మాట్లాడుతూ, 'కన్నప్ప కేవలం నాకు ఓ ప్రాజెక్ట్.. ఓ సినిమా కాదు.. ఇది నా జీవిత ప్రయాణం. నేను ప్రస్తుతం భారతదేశంలోని అన్ని జ్యోతిర్లింగాలను సందర్శిస్తున్నాను. కన్నప్ప కథతో నాకు ఆధ్యాత్మిక బంధం ఏర్పడింది. ఇది అచంచలమైన విశ్వాసం, త్యాగానికి సంబంధించిన కథ. ఈ ప్రయాణంలో అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్ వంటి దిగ్గజాలు మాతో చేరడం నాకు చాలా గర్వంగా ఉంది. ఎందుకంటే భక్తి, దైవిక శక్తితో నిండిన ఈ కథ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి వ్యక్తికి చేరుతుందని మేము నమ్ముతున్నాం. ఇది సరిహద్దులను దాటి మానవాళి హృదయంతో మాట్లాడే చిత్రం కానుంది' అని అన్నారు. దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, 'అక్షయ్, మోహన్‌లాల్, ప్రభాస్ వంటి దిగ్గజాలను డైరెక్ట్ చేయడం అద్భుతమైన అనుభవం. వారందరూ చాలా సహకరించారు. వారి పాత్రలు తెరపై అద్భుతం చేయబోతోన్నాయి. ఈ చిత్రం పట్ల విష్ణుకున్న ప్యాషన్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఈ అద్భుతమైన కథ ప్రతిఒక్కరి వద్దకు చేరేలా చూసేందుకు మేము కృషి చేస్తున్నాము' అని అన్నారు. ఉత్కంఠభరితమైన విజువల్స్, పురాణ గాథతో కన్నప్ప అందరి ముందుకు రాబోతోంది. ఇప్పటికే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో దృష్టిని ఆకర్షించిన ఈ కన్నప్ప టీజర్ మార్చి 1న అందరి ముందుకు రాబోతోంది. ఈ చిత్రం ఏప్రిల్ 25, 2025న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోవిడుదల కానుంది.

# 'మజాకా' మీట్ ది ప్రెస్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్, ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన లేటెస్ట్ నవ్వుల బ్లాక్ బస్టర్ మజాకా. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మించారు. ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషించారు. శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్‌తో బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ నవ్వుల బ్లాక్ బస్టర్ మజాకా థాంక్స్ మీట్‌ని నిర్వహించారు. థాంక్స్ మీట్‌లో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, అందరికీ థాంక్యు. ఈ సినిమా చేసినందుకు చాలా సంతోషంగా ఉన్నాను. ఈ సినిమాకి అందరూ చాలా ప్రేమతో పని చేశారు. మా డైరెక్షన్ డిపార్ట్మెంట్ కి ప్రొడక్షన్ డిపార్ట్మెంట్‌కి అందరికీ థాంక్స్. ముందుగా ప్రసన్నకి థాంక్స్ చెప్పాలి. నేను త్రినాథ్ కలిసి పని చేయాలని కోరిక ప్రసన్నకే ఎక్కువుంది. చాలా సంవత్సరాలుగా అనుకున్నాం. ఫైనల్‌గా మజాకాతో కుదిరింది. నేను చాలా ఎంజాయ్ చేసిన సినిమా ఇది. పిల్లలు, పెద్దలు థియేటర్‌కి వెళ్లి పగలబడి నవ్వుకోవాలని ఉద్దేశంతో ఈ సినిమా చేశాం. నేను ఈ సినిమాని థియేటర్స్‌లో చూశాను. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. చివర్లో ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యారు. ఆడియన్స్ రెస్పాన్స్ కి బిగ్ థ్యాంక్స్. ఆడియన్స్ సినిమా చాలా బాగుందని చెప్పడం ఆనందాన్ని ఇచ్చింది, సినిమా జనాల్లోకి వెళ్ళింది. తప్పకుండా ఈ సినిమాని థియేటర్లోకి వెళ్లి చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు. పైసా వసూల్ సినిమా ఇది. థియేటర్స్‌కి రండి. చాలా ఎంజాయ్ చేస్తారు. మా ఈవెంట్‌కి గెస్ట్‌గా అతిథులుగా వచ్చిన అందరికీ థాంక్యు. అనిల్ గారికి థాంక్యూ. రాజా నాకు బ్యాక్ టు బ్యాక్ రెండు మంచి సినిమాలు ఇచ్చాడు. తను మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్యు అన్నారు. డైరెక్టర్ త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ, ఆడియన్స్ థియేటర్స్‌లో సినిమాని చాలా ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌కి బాగా కనెక్ట్ అయింది. మేము ఏదైతే నవ్వించాలని చేశాము అది సక్సెస్ఫుల్‌గా వర్క్ అవుట్ అయింది. లాస్ట్ 15 మినిట్స్ ఎమోషన్ చాలా బాగా వర్కౌట్ అయింది. నవ్వొచ్చినప్పుడు నవ్వాలి ఏడుపు వచ్చినప్పుడు ఏడవాలి అప్పుడు హెల్త్ చాలా బాగుంటుంది. ఈ రెండు మా సినిమాలో ఉన్నాయి.అంతవరకు సక్సెస్ అయ్యానని ఫీల్ అవుతున్నాను. మజాకా చూసిన ఆడియన్స్ ఇంటికి వెళ్లి సినిమా గురించి చెప్పండి. ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసే సినిమా ఇది. మా డైరెక్షన్, ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ ఈ సినిమా కోసం చాలా సపోర్ట్ చేశారు. సందీప్ నా మీద నమ్మకంతో ఈ సినిమా చేశారు. సక్సెస్ పట్ల ఆయన చాలా ఆనందంగా ఉన్నారు. అందరూ థియేటర్స్‌కి వెళ్ళండి సినిమా చూడండి. ఇది తప్పకుండా థియేటర్స్‌లోనే చూడాల్సిన సినిమా. థియేటర్స్‌కి వచ్చి ఎంజాయ్ చేయండి అన్నారు. హీరోయిన్ రీతు వర్మ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మా సినిమాకి మంచి రెస్పాన్స్ వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. మా సినిమాకి సపోర్ట్ చేసిన అందరికీ ధన్యవాదాలు. ఇంత మంచి హిట్ ఇచ్చిన ఆడియన్స్‌కి బిగ్ థ్యాంక్స్. ఈ సినిమాలో అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. టీమ్‌లో అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈసినిమా ఎప్పటికీ గుర్తుండిపోతుంది అన్నారు. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా ఆడియన్స్ థియేటర్స్‌లో చాలా నవ్వుతున్నారు. మేము అనుకున్నట్టు ఈ సినిమా నవ్వుల కోసమే లాజిక్స్ కోసం కాదు. థియేటర్స్‌లో జనంతో కలిసి చూస్తే నవ్వులు పదింతలు అవుతాయి. దీంతో ఆరోగ్యం పదింతలు పెరుగుతుంది. మా మజాకాలో అలాంటి నవ్వులు పుష్కలంగా ఉన్నాయి. సినిమా ఇలాగే కంటిన్యూ అవ్వాలని వీకెండ్‌కి మరింత పెరగాలని కోరుకుంటున్నాను. సందీప్ ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు లాస్ట్ వన్ మంత్ అసలు నిద్రపోలేదు. తన లైనఫ్ అద్భుతంగా ఉంది. కామెడీలో తను ఎంత అద్భుతంగా చేయగలడో ఈ సినిమా నిరూపించింది. ప్రసన్న రైటింగ్ నాకు చాలా ఇష్టం. తనతో మరోసారి కలసి పని చేయాలని



వుంది. రీతు అన్షు చక్కగా చేశారు. రావు రమేష్ నటన అద్భుతం. రాజా సినిమా కోసం చాలా కష్టపడతాడు.ఈ సినిమాని అనుకున్న సమయంలో థియేటర్స్‌లో లాంచ్ చేయడానికి చాలా హార్డ్ వర్క్‌చేశాడు. మేము అనుకున్న రెస్పాన్స్ ఆడియన్స్ నుంచి రావడం చాలా ఆనందంగా వుంది.

# పాన్-ఇండియన్ మూవీ 'కుబేర'

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియన్ మూవీ కుబేర మేకర్స్ రిలీజ్ డేట్ లాక్ చేశారు. కుబేర జూన్ 20, 2025న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న, జిమ్ సర్భలతో కూడిన అద్భుతమైన తారాగణంతో కుబేర భారతీయ సినిమాలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని హామీ ఇస్తోంది. క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్‌తో అదరగొట్టే శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్‌గా తీర్చిదిద్దారు, ఇది ఈ సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. రిలీజ్ డేట్ పోస్టర్ నాగార్జున, ధనుష్‌లను ఇంటెన్స్ ఎక్స్ప్రెషన్స్‌తో అద్భుతంగా ప్రజెంట్ చేసింది, జిమ్ సర్భ్ బ్యాక్ డ్రాప్‌లో నిలబడి ఉండడం ఇంట్రెస్టింగ్‌గా ఉంది. సినిమాలోని నాలుగు ప్రధాన పాత్రలను పరిచయం చేసిన ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ అద్భుతమైన స్పందనతో అంచనాలను పెంచింది. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి సునీల్ నారంగ్,



పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో విడుదల కానుంది. ఇది ట్రూ పాన్ ఇండియన్ ఈవెంట్ కానుంది.

# సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'రెట్రో'

విభిన్న చిత్రాలు, పాత్రలలో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు ప్రముఖ నటుడు, జాతీయ అవార్డు విజేత సూర్య. ప్రస్తుతం సూర్య నటిస్తున్న రెట్రో చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ చిత్రం మే 1న విడుద లకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సొంతం చేసుకుంది. ఒక వైపు వరుస సినిమాలను నిర్మిస్తూ భారీ విజయాలను అందుకుంటున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మరోవైపు పంపిణీ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తోంది. లియో (తమిళం), దేవర (తెలుగు), భ్రమయుగం (మలయాళం) వంటి చిత్రాలను తెలుగునాట విజయవంతంగా పంపిణీ చేసింది. ఇప్పుడు తెలుగులో రెట్రో చిత్రాన్ని విడుదల చేస్తుంది. సితార పంపిణీ చేస్తుందంటే, తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదల ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సూర్య తెలుగు అభిమానులు థియేటర్లలో పండుగ జరుపుకునేలా ఘనంగా రెట్రో విడుదల ఉండనుంది. ప్రతిభగల దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రెట్రో రూపొందుతోంది. భారీ తారాగణంతో, అద్భుతమైన సాంకేతిక బృందంతో, కార్తీక్ సుబ్బరాజ్ శైలి విలక్షణమైన దర్శకత్వ ముద్రతో.. ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని కలిగించేలా రెట్రో రూపుదిద్దుకుంటోంది. ప్రచార చిత్రాలు కూడా విశేషంగా ఆకట్టుకోవడంతో, ఈ



ఏడాది ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న చిత్రాలలో ఒకటిగా రెట్రో నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన నిర్మాణాంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో పూజా హెగ్డే, జోజు జార్జ్, జయరామ్, నాజర్, ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీతదర్శకుడు సంతోష్ నారాయణన్ స్వరకర్తగా వ్యవహరిస్తున్నారు. సూర్య, జ్యోతిక నేతృత్వంలోని ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ 2డి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రెట్రో రూపొందుతోంది. ఈ చిత్రంతో కార్తీక్ సుబ్బరాజ్, తన అసాధారణ ప్రతిభతో వెండితెరపై అద్భుతం సృష్టించడానికి సిద్ధమవుతున్నారు. రెట్రో తెలుగు హక్కులను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సొంతం చేసుకోవడంతో తెలుగునాట ఈ సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే తెలుగు రాష్ట్రాల్లో రెట్రోను భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు సితార సంస్థ తెలిపింది.

# ఎస్ఎస్‌సి ప్రొడక్షన్ నంబర్ 3 అనౌన్స్‌మెంట్

కింగ్ ఆఫ్ ఎంటర్ టైన్ మెంట్ శ్రీ విష్ణు యూనిక్ అండ్ ఎక్సయిటింగ్ సబ్జెక్ట్స్ చేస్తూ ప్రతి సినిమాతో ప్రేక్షకుల అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమా అనౌన్స్ చేశారు. కొత్త దర్శకుడు యదునాథ్ మారుతీ రావు దర్శకత్వం వహించనున్న ఈ చిత్రాన్ని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నంబర్ 3గా సుమంత్ నాయుడు జి నిర్మిస్తారు. హేమ అండ్ షాలిని ఈ చిత్రాన్ని సమర్పిస్తారు, సుబ్రహ్మణ్యం నాయుడు జి, రామాచారి ఎం సహ నిర్మాతలు. అనౌన్స్ మెంట్ పోస్టర్ సినిమా స్టయిల్ అండ్ టోన్‌ని సెట్ చేసింది. హీరో హోండా దిదీ100 బైక్ ఐదు టైర్లతో ప్రజెంట్ చేయడం ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. ఖ్రేజీ రైడ్ కోసం రండి బ్రేకులు లేవు, నవ్వులు మాత్రమే!" అనే కోట్ సినిమా ఎసెన్స్ ని హెల్తీ హోల్సమ్ ఎంటర్ టైన్మెంట్ ప్రజెంట్ చేస్తోంది. ఈ చిత్రం ఒంగోలు పట్టణం నేపథ్యంలో సాగుతుందని హోర్డింగ్‌లు రివిల్ చేస్తున్నాయి. ఈ క్రేజీ ఎంటర్ టైనర్‌లో శ్రీ విష్ణు హిలేరియస్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు, తన సిగ్నేచర్ చార్మ్‌ని తెరపైకి తీసుకు వస్తారు. ఈ చిత్రంలో సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, శ్రీకాంత్ అయ్యంగార్, గోపరాజు రమణ, ప్రమోదిని కీలక పాత్రల్లో నటించారు. స్టార్ టెక్నీషియన్స్ ఈ సినిమాని పని చేస్తున్నారు. సాయి శ్రీరామ్ డీవోపీ కాగా రధన్ సంగీతం సమకూరుస్తారు. ఎ రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తారు. తారాగణం: శ్రీవిష్ణు, సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, శ్రీకాంత్ అయ్యంగార్, గోపరాజు రమణ, ప్రమోదిని, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: యదునాథ్ మారుతీ రావు



ప్రొడక్షన్ హౌస్: శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్.

# యాక్షన్ డ్రామా 'డకాయిట్-ఒక ప్రేమ కథ'

అడివి శేష్ మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా యాక్షన్ డ్రామా డకాయిట్ ఎక్సయిటింగ్ సినిమాటిక్ ఎక్సపీరియన్స్‌ని అందించబోతోంది. మృణాల్ ఠాకూర్ ఈ చిత్రంలో కథానాయికగా ప్రకటించిన మేకర్స్ ఇప్పుడు తారాగణంలో మరో స్పెషల్ ఎట్రాక్షన్‌ని రివిల్ చేశారు. ప్రముఖ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ ఈ ప్రాజెక్ట్‌లో ఒక పవర్ ఫుల్ పాత్రలో చేరారు, నిజాయితీ, ధైర్యవంతుడైన అయ్యప్ప భక్తుడైన ఫియర్‌లెస్ ఇన్‌స్పెక్టర్‌గా నటించనున్నారు. చమత్కారం, వ్యంగ్యంతో కూడిన అతని పాత్ర యాక్షన్, ఎమోషన్, డ్రామాతో అలరించే కథనానికి డెప్త్‌ని యాడ్ చేస్తుంది. క్యురియాసిటీని పెంచుతూ మేకర్స్ ఇంటెన్స్, యాక్షన్‌ప్యాక్డ్ న్యూ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. తనకు ద్రోహం చేసిన తన మాజీ ప్రియురాలిపై ప్రతీకారం తీర్చుకునే ఓ వ్యక్తి ప్రయాణాన్ని ప్రజెంట్ చేస్తూ కథ ప్రేమ, ద్రోహం, ప్రతీకారం, భావోద్వేగ కథగా వుండబోతోంది. సినిమాలో చేరడం పట్ల అనురాగ్ కశ్యప్ మాట్లాడుతూ, అయ్యప్ప భక్తుడైన పోలీసు అధికారిగా నటించడం ఫన్‌తో పాటు సవాలుతో కూడుకున్నది. విధికి వ్యతిరేకంగా ధర్మంతో పాటు తన పనిని హ్యూమర్‌తో చేయడం అద్భుతంగా ఉంది. ఈ పాత్రను రెండు భాషలలో పోషించడానికి ఎదురు చూస్తున్నాను, హిందీలో, తెలుగులో షూటింగ్ చేస్తున్నాను. రెండు భాషలలో ఒకే ప్రభావాన్ని చూపడం సవాలుతో కూడుకున్నది, దీన్ని పూర్తిగా ఆనందిస్తున్నాను అన్నారు, షనీల్ డియో దర్శకత్వం వహించిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ను సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తున్నారు, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా ఉన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈ చిత్రం హిందీ, తెలుగు భాషలలో ఏకకాలంలో చిత్రీకరించబడుతోంది, కథ, స్క్రీన్‌ప్లేను శేష్, షనీల్ డియో సంయుక్తంగా రూపొందించారు. ప్రస్తుతం, హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మహారాష్ట్రలో లాంగ్ షెడ్యూల్‌తో కొనసాగుతుంది.







# 'కాలమేగా కరిగింది' నుంచి ఫస్ట్ సింగిల్

వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను సింగార క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. సింగార మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో "కాలమేగా" కరిగింది సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి ఊహలోన ఊసులాడే.. పాటను విడుదల చేశారు. ఊహలోన ఊసులాడే.. పాటను మ్యూజిక్ డైరెక్టర్ గుడప్పన్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా.. సింగార మోహన్ క్యాచీ లిరిక్స్ రాశారు. సాయి మాధవ్, ఐశ్వర్య దరూరి ఆకట్టుకునేలా పాడారు. ఊహలోన ఊసులాడే పాట ఎలా ఉందో చూస్తే ఖిపూల వానవా వాలుతుంది మీన, రాగమేళమా కూయమంది కూన, వాయు వేగమా తరుముతుంది లోన, ఈ వేళలో.. గాలి వానలే రాలుతున్న బాట, నీలి వెన్నెలే తాకుతున్న పూట, వాలు కన్నులే లాగుతున్న చోట, ఉండాలనే నా ధ్యాస, ఊహాలోన ఊసులాడే.. అంటూ సోల్ ఫుల్ మెలోడీగా సాగుతుందీ పాట. నటీనటులు: వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార, తదితరులు.



# తెలుగులో 'సీ అడ్వెంజర్ ఫాంటసీ'

అటు హీరో గానూ, టాలెంటెడ్ మ్యూజిక్ కంపోజర్‌గానూ రాణిస్తున్న జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించిన తాజా సినిమా కింగ్స్టన్. తొలి భారతీయ సీ అడ్వెంచర్ ఫాంటసీ సినిమాగా కింగ్స్టన్ తెరకెక్కింది. ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్, జి స్టూడియోస్ సంస్థలు రూపొందించాయి. ఈ చిత్రాన్ని జీవీ ప్రకాష్ కుమార్ స్వయంగా నిర్మించడం విశేషం. ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు గంగ ఎంటర్టైన్మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి తీసుకొస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో మార్చి 7న సినిమా థియేటర్లలోకి రానుంది. తాజాగా తెలుగు ట్రైలర్ విడుదల చేశారు. అనగనగా ఓ ఊరు.. అది సముద్ర తీరంలో ఉంది. ఆ ఊరిలో ఏదో ఉందని, ఇంకేదో జరుగుతోందని ప్రచారం జరుగుతోంది. ఒకరి అత్యాశ ఈ ఊరిని నాశనం చేసింది. మళ్ళీ నువ్వు ఆ తప్పు చేయకు అని ఎందుకు ఒకరు చెప్పారు.. సముద్రంలోకి హీరో ఎందుకు వెళ్ళాడు? ఆ తర్వాత ఒడ్డున ఎవరి కోసమో చావడం కంటే ఇక్కడ ఊరి కోసం చావాలి అని హీరో ఎందుకు చెప్పాడు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. సముద్రంలోకి హీరో వెళ్ళినప్పుడు అతని దగ్గరకు వచ్చిన దెయ్యాల కథ ఏమిటి? అనేది ఆసక్తికరం. సముద్రంలో సాహసాలను, దెయ్యాలను, ఫాంటసీనీ కలగలిపి ఒక రకమైన ఉద్వేగాన్ని కలిగించే విధంగా ఈ సినిమా ఉంటుందనే భావాన్ని ఈ ట్రైలర్ కచ్చితంగా కలిగిస్తుంది.జీవీ ప్రకాష్ కుమార్ సరసన దివ్య భారతి హీరోయిన్ రోల్ చేసిన ఈ సినిమాలో చేతన్, అళగన్ పెరుమాళ్, ఎలాంగో కుమార్ వేల్, రాజేష్ బాలాచంద్రన్, అరుణాచలేశ్వరన్ ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి ఎడిటర్: సాన్ లోకేష్, ఆర్ట్: ఎస్ఎస్ మూర్తి, యాక్షన్: దిలీప్ సుబ్బరాయన్, సినిమాటోగ్రఫీ: గోకుల్ బినోయ్, మ్యూజిక్: జీవి ప్రకాష్ కుమార్, నిర్మాణ సంస్థలు: ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్, జి స్టూడియోస్, తెలుగులో విడుదల: గంగ ఎంటర్టైన్మెంట్స్, డిజిటల్ మార్కెటింగ్: టాక్ స్కూప్, పీఆర్వో: పులగం చిన్నారాయణ, నిర్మాతలు: జీవి ప్రకాష్ కుమార్, ఉమేష్ కేఆర్ భన్సాల్, దర్శకత్వం: కమల్ ప్రకాష్.



1-3pg10exH.qxd:1-3pg10exH.qxd 1/1/02 6:12 AM Page 1





## టెన్నిస్ ఛాలెంజర్స్ టోర్నీలో.. సెమీస్‌కు
# సాకేత్, రామ్ జోడీ

**న్యూఢిల్లీ:** బెంగుళూరు ఓపెన్ ఎటిపి-125 ఛాలెంజర్ టెన్నిస్ టోర్నీలో ఆద్యాంతం ఆధిపత్యం చెలాయించిన మైనేని సాకేత్-రామకుమార్ రామనాధన్ (భారత్) జోడీ సెమీ ఫైనల్లోకి అడుగు పెట్టింది. బెంగుళూరులో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాకేత్-రామ్ జంట 6-3, 6-3తో ఫైనెక్ బార్టన్ (చెక్ రిపబ్లిక్)-ఎరిక్ వాన్‌షెల్‌బోయిమ్ (ఉక్రెయిన్) జోడీపై గెలిచింది. 55 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో సాకేత్-రామ్ తమ ప్రత్యర్థి సర్వీస్‌ను మూడు సార్లు బ్రేక్ చేసింది. ఇతర క్వార్టర్ ఫైనల్స్‌లో అనిరుధ్ చంద్రశేఖర్ (భారత్)-రేహో (చైనీస్ తైపీ) 7-6 (7/5), 7-5తో ప్రజ్వల్ దేవ్-ఆర్యన్ షా (భారత్)లపైన గెలుపొందింది. అలాగే సిద్ధాంత్-సొమాని పరీక్షిత్ (భారత్) 7-5, 6-0తో బెర్నాడ్ టామిక్ (ఆస్ట్రేలియా )-నికోలస్ మెజియా (కొలంబియా)లపై, బ్లేక్ బెల్డన్-మాథ్యూ రోమియోస్ (ఆస్ట్రేలియా) 6-2, 6-4తో ఆదిల్ కల్యాణ్‌పూర్-కరణ్ సింగ్ (భారత్)లపై గెలుపొంది సెమీఫైనల్లోకి ప్రవేశించారు.



## టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో.. సెమీస్‌కు
# డబుల్స్ స్టార్ బాంబ్రీ జోడీ

**న్యూఢిల్లీ:** దుబాయ్ ఓపెన్ టెన్నిస్ చాంపియన్షిప్ ఎటిపి-500 టోర్నీలో భారత డబుల్స్ స్టార్ యూకీ బాంబ్రీ సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. దుబాయ్‌లో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో యూకీబాంబ్రీ (భారత్)-అలెక్సీ పాపిరిన్ (ఆస్ట్రేలియా) ద్వయం 5-7, 7-6 (7/5), 10-5తో సూపర్ టైబ్రేక్‌లో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 17వ, 18వ స్థానాల్లో ఉన్న లాయిడ్ గ్లాస్పూల్-జూలియన్ క్యాష్ (బ్రిటన్) జోడీపై గెలిచింది. తొలి రౌండ్‌లో ప్రపంచ నంబర్ వన్, టాప్ సీడ్ మార్సెలో అరెవాలో (ఎల్ సాల్వడోర్)-మాట్ పావిక్ (క్రొయేషియా) జంటను ఓడించిన యూకీ జోడీ క్వార్టర్ ఫైనల్లోనూ కీలకదశల్లో పైచేయి సాధించి విజయాన్ని అందుకుంది. 1 గంట 48 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండో-ఆసీస్ జోడీ నాలుగు ఏస్లు సంధించి, రెండు డబుల్ ఫాల్టులు చేసింది.







# భారత్, పాక్ మధ్య మళ్లీ హై ఓల్టేజ్ మ్యాచ్‌లు!

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ముగిసింది. ఊహించినట్లుగానే, టీం ఇండియా గెలిచింది. పాకిస్తాన్ జట్టు రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోవడంతో, టోర్నీ నుంచి తప్పుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో మరోసారి ఈ రెండు జట్లు పోటీపడతాయని ఎదురుచూసిన అభిమానులకు షాక్ తగిలింది. కానీ, ఈ సంవత్సరం రెండు దేశాల మధ్య క్రికెట్ చర్చ ఇంకా ముగియలేదు. రెండు దేశాల క్రికెట్ జట్లు రాబోయే కొన్ని నెలల్లో మళ్లీ ఢీకొనబోతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత, ఈ ఏడాది ఆసియా కప్ కూడా నిర్వహించనున్నారు. ఇందులో భారత్, పాకిస్తాన్ మధ్య కనీసం 3 మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్‌లో జరుగుతున్న ఈ సమయంలో, ఆసియా కప్ -2025 కోసం సన్నాహకాలు జరుగుతున్నాయి. ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో అంతర్జాతీయ టోర్నమెంట్ నిర్వహణ కోసం సెప్టెంబర్ విండో ఆమోదించినట్లు తెలుస్తోంది. 8 జట్ల ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ రెండవ వారం నుంచి నాల్గవ వారం మధ్య జరుగుతుందని నివేదికలో చర్చించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సమయంలో, టీం ఇండియా, పాకిస్తాన్ మధ్య ఘర్షణ కూడా ఉంటుంది. 2026లో జరగనున్న టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఆసియా కప్ కూడా అదే ఫార్మాట్‌లో జరుగుతుంది. ఈటోర్నమెంట్‌లో ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే ఇది తటస్థ వేదికలో నిర్వహించనున్నారు. నిజానికి ఈసారి ఆసియా కప్ ఆతిథ్యం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) వద్ద ఉంది. ఇటువంటి పరిస్థితిలో, ఈటోర్నమెంట్ భారతదేశంలోనే జరగాల్సి ఉంది. కానీ, భారత్, పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న వివాదం కారణంగా, తటస్థ వేదికలో ఆడటంపై ఏకాభిప్రాయం ఉంది. అయితే, హోస్టింగ్ హక్కులు భారత బోర్డుతోనే ఉంటాయి. అదేవిధంగా, తదుపరిసారి భారతదేశం లేదా పాకిస్తాన్ టోర్నమెంట్‌ను నిర్వహించే వంతు వచ్చినప్పుడు, దానిని ఏదైనా మూడవ దేశంలో నిర్వహిస్తారు. మరోసారి, దీనికి యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ లేదా శ్రీలంక ఎంపిక చేయనున్నారు. ఈ సమయంలో, అన్ని జట్లు 4 చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. ఊహించినట్లుగా, భారత్, పాకిస్తాన్ కలిసి ఉంటాయి. ఇటువంటి పరిస్థితిలో, గ్రూప్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య ఖచ్చితంగా ఘర్షణ జరుగుతుంది. రెండు జట్లు తదుపరి రౌండ్‌కు అర్హత సాధిస్తే, సూపర్4 దశలో కూడా ఢీకొనవచ్చు. ఇక్కడి నుంచి మొదటి, రెండవ స్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సూపర్4లో భారత్, పాకిస్తాన్ మొదటి రెండు స్థానాల్లో నిలిచినట్లయితే, ఫైనల్‌లో మూడోసారి ఢీకొనవచ్చు.

## మహిళల ప్రీమియర్ లీగ్‌లో..
# గుజరాత్ జెయింట్స్ కీలక విజయం
### మళ్లీ 6 వికెట్లతో ఓడిన రాయల్ చాలెంజర్స్



**న్యూఢిల్లీ:** ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్) టి20 క్రికెట్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మరో సారి ఘోర పరాజయం ఎదుర్కొంది. బెంగుళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో జెయింట్స్ 6 వికెట్ల తేడాతో రాయల్స్ చాలెంజర్స్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కుదిగిన బెంగళూరు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 125 పరుగులు చేసింది. కనిక అహుజా (28 బంతుల్లో 33; 1ఫోర్, 2 సిక్సులు) టాప్‌స్కోరర్గా నిలవగా, రాఘ్వీ బిస్త్ (19 బంతుల్లో 22; 1 ఫోర్, 1 సిక్స్), జార్జియా వేర్‌హామ్ (21 బంతుల్లో 20 నాటౌట్; 1 ఫోర్) ఫర్వాలేదనిపించారు. గుజరాత్ బౌలర్లలో తనూజ కన్వర్, డాటిన్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం గుజరాత్ 16.3 ఓవర్లలో 4 వికెట్లకు 126 పరుగులు సాధించింది. కెప్టెన్ ఆష్లీ గార్డనర్ (31 బంతుల్లో 58; 6 ఫోర్లు, 3 సిక్సులు) అర్ధ సెంచరీతో కదం తొక్కగా, ఫోబ్ లిచ్ఫీల్డ్ (21 బంతుల్లో 30 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్ఆడింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ ఇన్నింగ్స్‌లో ఏ స్థాయిలోనూ ధాటి కనిపించలేదు. టాప్-3 బ్యాటర్లలో స్మృతి మంధాన (10), డానీ వ్యాట్ (4) విఫలం కాగా, ఎలైస్ పెరీ (4 బంతుల్లో 0) మహిళ ప్రీమియర్ లీగ్‌లో తొలిసారి డకౌటైంది.ఆ తర్వాత స్వల్ప లక్ష్య ఛేదనలో గుజరాత్ కూడా కాస్త తడబడింది. హేమలత (15 బంతుల్లో 11; 2 ఫోర్లు), బెత్ మూనీ (20 బంతుల్లో 17; 2 ఫోర్లు), హర్లీన్ డియోల్ (10 బంతుల్లో 5) తక్కువ వ్యవధిలో వెనుదిరిగారు. అయితే ఆస్ట్రేలియా క్రికెటర్లయిన గార్డనర్, లిచ్‌ఫీల్డ్ భాగస్వామ్యంలో జట్టు గెలుపు దిశగా సాగింది. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 36 బంతుల్లో 51 పరుగులు జత చేశారు. ప్రేమ రావత్ ఓవర్లో గార్డనర్ వరుస బంతుల్లో 4,4,4,6 బాదడం ఇన్నింగ్స్‌లో హైలైట్‌గానిలిచింది. కాగా వడోదర వేదికగా తొలి రెండు మ్యాచ్‌లు ఆడి విజయాలు అందుకున్న రాయల్ చాలెంజర్స్, ఆపై సొంత మైదానానికి వచ్చిన తర్వాత ఒక్క గెలుపూ సాధించకుండానే పరాజయాల పరంపర కొనసాగుతోంది. బెంగుళూరులో జరిగిన తాజా మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టు ఖాతాలో వరుసగా మూడో పరాజయం చేరింది. మరోవైపు ఈ పోరుకు ముందు ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒకటే గెలిచి పట్టికలో చివరి స్థానంలో ఉన్న గుజరాత్ జెయింట్స్ ఖాతాలో రెండో విజయం చేరింది.




# మహిళల గ్రాండ్ ప్రి సిరీస్‌లో రన్నరప్‌గా హంపి

**న్యూఢిల్లీ:** మహిళల గ్రాండ్ ప్రి సిరీస్ మూడో టోర్నమెంట్లో భారత గ్రాండ్మాస్టర్ కోనేరు హంపి రన్నరప్‌గా నిలిచింది. మొనాకాలోని మోంటెకార్లో ముగిసిన ఈ టోర్నీలో నిర్ణీత తొమ్మిది రౌండ్ల తర్వాత హంపి, రష్యాకు చెందిన అలెగ్జాండ్రా గొర్యాక్‌చినా, మంగోలియాకు చెందిన బత్కుయాగ్ మున్‌గున్‌తుల్ 5.5 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు. మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్‌ను నిర్ధారించగా, గొర్యాక్‌చినాకు టైటిల్ ఖరారైంది. దీంతో హంపి రన్నరప్‌గా నిలిచింది. మునుగున్‌తుల్‌కు మూడోస్థానం లభించింది. చివరిదైన తొమ్మిదో రౌండ్‌లో హంపి 55 ఎత్తుల్లో కజకిస్తాన్‌కు చెందిన బీబీసారా అసాబయెవాపై గెలిచింది. ఇదే టోర్నీలో ఆడిన హైదరాబాద్ గ్రాండ్మాస్టర్ ద్రోణవల్లి హారిక నాలుగు పాయింట్లతో ఎనిమిదో స్థానానికి పరిమితమైంది.

**వాణిజ్యం**

# సెన్సెక్స్, నిఫ్టీలకు బ్లాక్ ఫ్రైడే

**ముంబై, ఫిబ్రవరి 28:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, బ్యాంకింగ్, ఐటి స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి కారణంగా సూచీలు భారీగా పతనమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 1414.33 పాయింట్ల నష్టంతో 73,141.27 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 420 పాయింట్లు నష్టపోయి 22,124.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 33 పైసలు కోల్పోయి రూ.87.51 వద్ద ముగిసింది. ఇన్వెస్టర్ల సంపద 10 లక్షల కోట్లు ఆవిరైంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు భారీగా నష్టపోయాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచి స్టాక్ మార్కెట్లో అనిశ్చితి కొనసాగుతోంది. ఎప్పటి కప్పుడు ట్రంప్ చేస్తున్న టారిఫ్ ప్రకటనలు వాణిజ్య యుద్ధ భయాలు రేపుతున్నాయి. మెక్సికో, కెనడాపై విధించిన సుంకాలు మార్చి 4 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తాజాగా చైనాపై అదనంగా మరో 10శాతం సుంకం విధిస్తానని ట్రంప్ ప్రకటించడం విశేషం. చైనాపై సుంకాలూ అదేరోజు నుంచి అమలవుతాయని పేర్కొన్నారు. ఈయూపైనా 25 శాతం సుంకాలు వేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనలు ఇన్వెస్టర్లలో ఆందోళనకు కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దేశీయబ్యాంకుల నాలుగో త్రైమాసిక ఫలితాలు బలహీనంగా నమోదు కావొచ్చన్న అంచనాలు కూడా మార్కెట్ పతనానికి మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. ఇప్పటికే మూడవ త్రైమాసికఫలితాలు నిరాశపరిచిన నేపథ్యంలో నాలుగవ త్రైమాసికంకు సంబంధించిన తాజా అంచనాలు మరింత ఆందోళనలోకి నెట్టేశాయి. ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇన్నాళ్లూ ఎఫ్ఐఐలు అమ్మకాలకు దిగినా, డిఐఐలు మన మార్కెట్లను నిలబెట్టాయి. అయితే ఎఫ్ఐఐల విక్రయాలు కొనసాగుతుండడంతో డిఐఐలు కూడా కొనుగోళ్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.



# రూ.23.48 లక్షల కోట్ల యుపిఐ లావాదేవీలు

**ముంబై, ఫిబ్రవరి 28:** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యుపిఐ) లావాదేవీలు జనవరి 2025లో రికార్డు స్థాయిలో 16.99 బిలియన్‌లకు చేరు కున్నాయి. వీటి మొత్తం విలువ రూ.23.48 లక్షల కోట్లు దాటింది. దేశ వ్యాప్తంగా జరిగే మొత్తం రిటైల్ చెల్లింపుల్లో యుపిఐ ద్వారా జరిగే లావా దేవీలే 80 శాతానికిపైగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 641 బ్యాంకులు, 80 యుపిఐ యాప్‌లు ఈ వ్యవస్థలో భాగస్వామ్యం అయ్యాయి. నగదు రహిత ఆర్థిక వ్యవస్థ, డిజిటల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ కోసం భారత ప్రభుత్వం యుపిఐను అందుబాటులోకి తీసుకొచ్చింది. సాంకేతికతలో నిరంతర మెరుగుదల, యుపిఐను వివిధ ప్లాట్‌ఫామ్‌లతో అనుసంధానించడం వినియోగదారుల లావా దేవీలకు భద్రత కల్పించడంతో దీని వాడకం పెరుగుతోంది. తక్షణ చెల్లింపు సౌలభ్యం, యుపిఐ ఆధారిత యాప్‌లు విస్తృతంగా అందుబాటులో ఉండడంతో ఇటు వినియోగదారులు, అటు వ్యాపారులు దీన్ని అవకాశంగా మలుచుకున్నారు. యుపిఐ లావాదేవీలు పెరగడం భారత ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతోంది. ఇది అంతరాయం లేని ఆర్థిక లావాదేవీలను సులభతరం చేసింది. నగదుపై ఆధారపడటాన్ని తగ్గించింది. ఆర్థికలావాదేవీల్లో పారదర్శకతను ప్రోత్సహించింది. అదనంగా డిజిటల్ చెల్లింపుల వినియోగం ఆర్థికవ్యవస్థ క్రమబద్ధీకరణకు దోహదంచేసింది. ఇది ఆర్థిక కార్యకలాపాలను ట్రాక్ చేయడానికి, వాటిని నియంత్రించేందుకు మెరుగైన సాధనంగా ఉంది. యుపిఐ అభివృద్ధి చెందుతున్నందున దాని భవిష్యత్తు అవకాశాలు ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. దీని పరిధిని విస్తరించడానికి బ్లాక్ చెయిన్, కృత్రిమ మేధ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో అనుసంధానించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రభుత్వం, ఆర్థిక సంస్థలు, టెక్నాలజీ ప్రొవైడర్ల నిరంతర మద్దతుతో భారత డిజిటల్ చెల్లింపు వ్యవస్థకు యుపిఐ దన్నుగా నిలుస్తోంది.



# సెబి కొత్త చైర్మన్ తుహిన్ కాంత్ పాండే

**ముంబై, ఫిబ్రవరి 28:** భారత ఆర్థిక మార్కెట్ రేగులేటరీ వ్యవస్థలో ఒక పెద్ద మార్పులో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత కేంద్ర ఆర్థిక అండ్ రెవెన్యూ కార్యదర్శి తుహిన్ కాంత్ పాండేను భారత స్టాక్ మార్కెట్ రెగ్యూలేటరీ సంస్థ సెబి కొత్త చైర్మన్‌గా నియమించింది. తుహిన్ కాంత్ పాండే రానున్న మూడేళ్ల పాటు ఈ బాధ్యతలు నిర్వహిస్తారు. ఆయన ప్రస్తుత చీఫ్ మాధబీ పూరి బుచ్ స్థానంలో నియమితులయ్యారు. మాధబీ పదవీకాలం ఫిబ్రవరి 28తో ముగుస్తుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖలో సీనియర్ అధికారిగా పాండేకు ఎంతో అనుభవం ఉంది. అయితే షేర్ మార్కెట్లో అనేక మార్పులు, సవాళ్లఉన్న సమయంలో పాండే నియామకం జరిగింది. ఈ మేరకు క్యాబినెట్ నియామక కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. "సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా ఆర్థిక కార్యదర్శి అలాగే రెవెన్యూ శాఖ కార్యదర్శి అయిన తుహిన్ కాంత్ పాండే, ఐఎఎస్ (ఒఆర్:1987) నియామకాన్ని కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది, ఆయన ఈ పదవికి బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి మూడు సంవత్సరాల పాటు లేదా వచ్చే ఉత్తర్వులు జారీ చేసే వరకు, ఏది ముందు అయితే అది" అని అది పేర్కొంది. సెబి చీఫ్ పదవి చాలా ముఖ్యమైనది. కారణం అతను స్టాక్ మార్కెట్‌ను పర్యవేక్షిస్తాడు.



17th DEATH ANNIVERSARY

"He Whose Mind is Not Shaken By Adversity, Who Does Not Hanker After Pleasures, Who is free from Attachment, fear and Anger, He is The Saga of Steady Wisdom".

Bhagvad Gita



D.O.B: 03-07-1921

D.O.D: 01-03-2008

SHRI RAM SHARANJI SANGHI

Founder Chairman Sanghi Group of Industries

IN LOVING MEMORY

ANJANA ANAND SANGHI
SUDHIR - USHA SANGHI
RAVI - ANITA SANGHI
GIREESH - ALKA SANGHI
SHOBHA - RAMESH JAIN
JAISHREE - SHASHI MITTAL
ALL GRAND CHILDREN & GREAT GRAND CHILDREN
AND ENTIRE FAMILY

His Guiding Spirit has been and will always be the Source of Inspiration for all of us.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.